కవిరాజ్ ఎన్ ఎస్. సేన్ వారి
"సిద్ధ మకరధ్వజ"
ఎల్లప్పుడూ వాడండి.
అమోఘమైనదియు గ్రేదిమందు. సర్వరోగములను నివారించుటకు, స్వస్థత చేకూర్చుటకు దక్కని బానికి. వరములు, బలహీనత, నిస్సత్తువ, బుద్ధి మాంద్యం, వగైరా రోగములకు బాగా పనిచేస్తున్నది
కవిరాజ్
ఎన్.ఎన్.సేన్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
18/1,19, లోయర్ చిత్ పూర్ రోడ్, కలకత్తా-1

ఆంధ్రపత్రిక

300778

RESEARCH CHEMICAL LABORATORIES · MADRAS-4 · BANGALORE-3
ఐరిస్ సిరాలు ఫౌన్ టెన్ కలములకు చాల సుంచివి.
రిసర్చ్ కెమికల్ లేబరేటరీస్, మద్రాసు-4, బెంగుళూరు-3.

The Andhra Patrika · Madras సంపుటం 44. సంచిక 328 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO బుధవారం 5-3-1958 Reg. No. M. 1118 6 పుటలు 7 నయాపైసలు

'ఉపాధ్యాయుల జీతాలు పెరిగితేనే విద్యాప్రమాణాల పెరుగుదల'

రైల్వే ప్రమాదాలకు సభ్యులు పేర్కొన్న కారణాలు

సరికావని లోక్‌సభలో శ్రీ జగ్జీవన్ రామ్ వివరణ: రైల్వే వ్యవస్థ బాగుందని వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 3: "రైలు ప్రమాదాలు ఎక్కువగా, డ్రైవర్లకు సరిఅయిన శిక్షణ లేకపోవటం, ఇంజన్లలో లోపాలు ఉండటం మూలంగా సంభవిస్తున్నాయన్న వాదాన్ని రైల్వేమంత్రి శ్రీ జగ్‌జీవన్ రామ్ ఖండించారు.

ఈ ప్రమాదాలను తగ్గించటంకోసం అన్ని రైల్వేలకు సులభంగా ఉండేటట్లు ఒకేవిధమైన నిబంధనలను రూపొందించటానికి కృషి చేయవలసిందిగా రైల్వే మండలిని కోరానన్నారు.

మొత్తంమీద రైల్వే వ్యవస్థ బాగానే పని చేస్తున్నదని మంత్రి వ్యక్తం చేశారు.

ఇప్పుడు అందినా వేసుకున్న విధముగా అదనంగా సరుకులను రవాణా చేయటానికి, రెండవ ప్రణాళికలో కేటాయించిన దానికంటె యెక్కువ మొత్తం కావలసి ఉంటుందని రైల్వే బడ్జెట్ పై లోక్ సభలో జరిగిన చర్చకు మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ సమాధానము చెప్పారు.

"మొదట్లో నిర్ణయించిన 16 కోట్ల 30 లక్షల టన్నుల కాలదని అందరూ అంగీకరించారు. దీనిని 18 కోట్ల 10 లక్షల టన్నులకు పెంచటానికి రైల్వే శాఖ కృషి జరిగిస్తున్నది.

అనేక సంఘాలు ఉండటం మంచిదికాదు

రైల్వేలలో కార్మికుల సమైక్యతను దెబ్బతీయడమే కాకుండా ఉద్యోగుల ప్రయోజనాలకోసం సంఘాన్ని స్థాపించుటకు స్వాతంత్ర్యం వుంది. అందులో తప్పేమీ లేదు. అయితే యీ స్వాతంత్ర్యాన్ని, పరిధులలో నుడిపెట్టి, విషయాన్ని గందరగోళం చేయడం తగదు. ఈరోజు అనేక సంఘాలు పెటటవల్ల, అటు పరిపాలనకు గాని, యిటు కార్మికులకుగాని ఎలాంటి ప్రయోజనముండదు' అని శ్రీ జగజీవన్ రాం తెలిపారు.

పెన్షన్ కోరుకోవటంలో గడువు పొడిగింపు

తరువాత రైల్వే పథకాన్నిగురించి మాట్లాడుతూ, రైల్వే ఉద్యోగులు యీ పథకం విషయమై తమ అభిప్రాయాన్ని తెలుపటానికి గడువును జూన్ ఆఖరువరకు పొడిగించ వలసిందిగా రైల్వేమండలిని కోరానన్నారు.

వీరంతా యిలా చెప్పారు. "ఈ పెన్షన్ పథకం ముఖ్యముగా జాలునగ్రేణి ఉద్యోగులకు సౌకర్యంగా ఉంటుంది వ్యక్తిగతంగా నేను అభిప్రాయపడుతున్నాను.

నిమ్నజాతులకు సదుపాయాలు

నిమ్నజాతులకు ఉద్యోగంలో ప్రవేశించేటప్పుడు మాత్రమే కాకుండా, తరువాత పై ఉద్యోగాల్లో పనిచేటప్పుడుగూడా ప్రత్యేక సౌకర్యాలు ఏర్పాటుచేసే అంశాన్ని రైల్వేశాఖ పరిశీలిస్తున్నది. ఈ విషయమై త్వరలోనే ఒక నిర్ణయం జరుగుతుంది.

ఈ విషయాన్ని పరిశీలించటం కోసం, రైల్వే మండలిలో ఒక ప్రత్యేక ఉద్యోగిని వేసున్నాము. అన్ని రైల్వేలలో గూడా యిలాంటి ఉద్యోగులను నియమించటం జరుగుతుంది.

రైలు ప్రమాదాలను తగ్గించే ఉద్దేశంతో నిబంధనలను సులభతరం చేసి, అన్ని రైల్వేలలోను ఒకే విధమైన పాటిని అమలు జరుపటానికి కృషి చేయవలసిందిగా రైల్వే మండలిని కోరాను. సిబ్బంది పోటిని అర్థం చేసుకునేటట్లు వివిధ ప్రాంతీయ భాషలలో తర్జుమా చేయించవలసిందిగా కూడా చెప్పాను.

రైళ్లవేగం హెచ్చింపు

మొత్తంమీద రైల్వే వ్యవస్థ బాగానే పని చేస్తున్నదనీ, అయినా, దీనిని అభివృద్ధిపరచటానికి యింకా అవకాశం ఉందనీ మంత్రి తెలిపారు. ఉద్యోగులు ఎక్కువ సమర్థతతో పని చేసేటట్లు పూర్తి సన్నాహాలు చేసుకుంటున్నామన్నారు. రైళ్లవేగం హెచ్చించటానికి కృషి జరుగుతున్నదని పిట్టబిల్లలు తెలిపారు.

ప్రస్తుత రైల్వే వ్యవస్థ నిర్మాణాన్ని మార్చాలంటూ సభ్యులు చేసిన సూచనలను నిరాకరిస్తూ, యిది బహుకాలంగా దేశంలో నిలద్రొక్కుకొని, క్లిష్ట సమయాల్లోగూడా నెగ్గుకొని వచ్చిందనీ, విస్తరణ కార్యక్రమంయొక్క బరువు భారాన్ని యీ వ్యవస్థ భరించిందనీ తెలిపారు. రైల్వేలలో ఖర్చు తగ్గించి పొదుపు చేయటానికి మొదటినుంచీ కృషి జరుగుతుంది ఉన్నదన్నారు.

రైల్వే ఉద్యోగుల పరిస్థితులు

నిమ్నుట, రైల్వే ఉద్యోగుల పరిస్థితిని అభివృద్ధి పరచాలన్న కోరికను ప్రకటించి రైల్వే మంత్రి యిలా అన్నారు: రైల్వే పనివారి జీతాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ నే ఉన్నాము. వారి సంక్షేమానికి గూడా దర్యాప్తు తీసుకుంటున్నాము.

"కాంట్రాక్టు అనేక యిస్తు తయారౌతున్నాయి. కార్మికులు స్వంతంగా యిస్తే కట్టుకోటానికిగాను, తమ ప్రావిడెంటు ఫండులోనుంచి ఋణం తీసుకోటానికి అనుమతించాలని కొందరు సూచించారు. ఇది బాగా పేజీంది. ఈ విషయమై తగు నిబంధనలను తయారు చేయవలసిందిగా రైల్వేమండలిని కోరుతాను.

కార్మికుల విశ్వాసాన్ని చూరగొనటానికి అన్ని స్థాయిలలోను సమష్టి సంఘాలను ఏర్పాటు చేయటానికి రైల్వేమండలి ఆలోచిస్తున్నది.

చిన్నరైలు మార్గాన్ని జాతీయం చేయటం మంచిదికాదు. మనకు లభించే సాధన సామగ్రిని యావత్తూ రైల్వేల విస్తరణకు వినియోగించాలి. అంతేగాని అలాంటి వాటికింద ఖర్చు చేయటం తగదు.

1957-58 కి రు. 45 కోట్ల అదనపు ఖర్చులు

1957-58 కి రైల్వేశాఖ అదనపు ఖర్చులకింద రు. 45 కోట్లు మంజూరు చేసే అంశాన్ని లోక్‌సభ యివాళ చర్చించింది.

శ్రీ తింగమణి (కమ్యూనిస్టు, మద్రాసు): రైల్వే ఉద్యోగులకు తక్కువ జీతాలు యిచ్చినందుకు రూపాయలు చాలవని ఆసంతృప్తి బయలుదేరింది. కాబట్టి వేతనవిరాయితీ సంఘాన్ని త్వరలో నియమించి సమర్పించవలసిందిగా కోరాం.

దక్షిణ రైల్వేలోని సిగ్నల్, టెలికమ్యూనికేషన్ శాఖకు ఎంతపనిచేసినా అంతే జీతం యివ్వాలన్న మార్గాన్ని పరిశీలించేయాలి. పెరంబూర్ రైల్వే కార్యాలాలో పని హెచ్చుటంబట్టి, నిపుణులు, తదితర పనివారిని ఎక్కువగా వేయాలి.

తరువాత రామ్ (ప్రభుత్వపు సిఫార్సులపై రైల్వేశాఖ ఆధారపడుతుందంటూ, పండిత ఠాకూర్‌దాస్ భార్గవ (కాంగ్-పంజాబ్), ఆచార్య డి. సి. శర్మ (కాంగ్-పంజాబ్) ప్రసంగించారు.

శ్రీ బాషిర్ భిరూచా (స్వతంత్ర-బొంబాయి). మాట్లాడుతూ ఉండగా సభ రేపటికి వాయిదా పడింది.

కొకినాడ, మార్చి 4: పిఠాపురం జిల్లా పురపాలక సిబ్బంది సమ్మెకారణముగా గతనెల 27 వ తేదీనుంచి పారిశుద్ధ్య జరిగినది. దీనికి ఈస్టర్ సెలవు అని పేరు పెట్టారు.

విశాఖరేవు, సింగరేణి బొగ్గుగనుల అభివృద్ధి

ప్రణాళిక ప్రధాన కార్యక్రమాల్లో చేర్చినట్లు శ్రీ భగత్ వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 3: రెండో పంచవర్ష ప్రణాళిక ప్రధాన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన కార్యక్రమాలు రెండంటే రెండే వున్నాయి. అవి (1) విశాఖపట్నం రేవు అభివృద్ధి; (2) సింగరేణి బొగ్గుగనులు. ఇంతకు మించి వేరే ప్రధాన కార్యక్రమం ఇంకొకటి ఆర్థికశాఖ ఉపమంత్రి జాబితాలో లేదు.

ఆర్థిక ఉపమంత్రి శ్రీ బలిరాంభగత్ నేడు లోక్‌సభలో రెండో ప్రణాళికలో ప్రధాన కార్యక్రమం అని చెప్పదగిన విభాగ స్వరూపాన్ని బట్టడి చేశారు. శ్రీ హేడా, శ్రీ దామోదరం వేసిన ప్రశ్నలకు సమాధానంగా, ఈ ప్రధాన కార్యక్రమం జాబితాను లోక్‌సభముందు వుంచారు.

శ్రీ భగత్ లోక్‌సభలో వుంచిన ప్రధాన కార్యక్రమం జాబితాలో ప్రభుత్వరంగంలోని కార్యక్రమాలు కొన్ని, వ్యక్తిస్వామిక రంగంలోని కార్యక్రమాలు కొన్ని వున్నాయి. ఈ కార్యక్రమాలన్నీ నిర్విఘ్నంగా కొనసాగడానికి కావలసిన విదేశీద్రవ్యాన్ని సమకూర్చుకోగలమని, ఆ ద్రవ్యం సమకూరుతుందన్న దూరాశతో ఈ ప్రధాన కార్యక్రమం నిర్ణయంఅయిందని ఆయన సూచించారు.

ప్రణాళిక ఉపమంత్రి ఈ ప్రధాన కార్యక్రమాన్నిగురించి మాట్లాడుతూ, 700 కోట్ల రూపాయల విదేశీ ద్రవ్యంలభిస్తే, ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా అమలు జరిగిపోతుందని చెప్పారు. అయితే, ఇప్పుడు శ్రీ భగత్ ఆ కార్యక్రమం అమలుజరగడానికి 967 కోట్ల రూపాయల విదేశీద్రవ్యం కావాలని తెలియజేశారు.

"ఈ రేడా ఎందుకు వచ్చింది" అని సభ్యులు ప్రశ్నించగా శ్రీ భగత్ ఈలా సమాధానం చెప్పారు: ప్రణాళిక ఉపమంత్రిచెప్పిన 700 కోట్లు ఇప్పుడు ఇంకా మిగిలివున్న మూడేళ్ళ కార్యక్రమాన్ని అమలుపరచడానికి కావలసివున్న మొత్తం; నేను చెప్పిన 967 కోటి ఈ ప్రణాళిక మొత్తంమీద కావలసివున్న విదేశీద్రవ్యం మొత్తం; ఈ జరిగిన రెండేళ్ళలోను 875 రూపాయల విదేశీ ద్రవ్యాన్ని ఇతర దేశాలకు చెల్లించివున్నాము."

ఇక అమలుజరగవలసివున్న ప్రధాన కార్యక్రమంలో ఏయే పదులకు, కొంతిగానాని, పూర్తిగానాని, విదేశీ ద్రవ్యం లభ్యంఅయిందో, లేక లభ్యం అయ్యే అవకాశాలువున్నాయో, వివరిస్తూ, శ్రీ భగత్ లోక్‌సభ ముందు వుంచిన జాబితా వివరాలు ఇల్లా వున్నాయి:

ప్రభుత్వరంగం

ఉక్కు: రూర్కెలా, భిలాయ్, దుర్గాపూర్ ఉక్కు కర్మాగారాలు; మైసూరు ఉక్కు ఇనుము కర్మాగారం అభివృద్ధి కార్యక్రమం.

బొగ్గు: (1) జాతీయ బొగ్గుఅభివృద్ధి సంస్థ కార్యక్రమాలు-కథర; కోరబా; గిరిడి; సీంది; కోరియా; (2) సింగరేణి బొగ్గుగనులు.

రైలుపట్టాలు: ప్రాకేశులో, ఖనిజోత్పత్తి మేరకు విదేశీసహాయం లభిస్తుంది.

రైల్వే: రైల్వే అభివృద్ధి కార్యక్రమాలకు, తంతిపాలాశాఖ అవసరాలనుగూడా దృష్టిలో వుంచుకొని, సహాయం లభిస్తుంది.

రేవులు: బొంబాయి, కలకత్తా, మద్రాసు, విశాఖపట్నం రేవుల అభివృద్ధి కార్యక్రమాలు.

విద్యుదుత్పత్తి

కార్యక్రమాలు: కోయ్‌నాధర్మల్ కేంద్రము; (మధ్యప్రదేశ్); ఖాపేర్‌ఖేడా, ఆర్కోధర్మల్ కేంద్రాల విస్తరణ కార్యక్రమాలు (బొంబాయి); హీరాకుడ్ ప్రాజెక్టు కాండవదిశి (పరిస్సా); లక్కీబిల్లి, భిద్ర; కార్యక్రమాలు (మైసూరు); భిక్రనాంగల్. పోచంపాడు ప్రాజెక్టు (పంజాబు; రాజస్థాన్); బాంబల్ ప్రాజెక్టు, మొదటిదశి (మధ్యప్రదేశ్; రాజస్థాన్); రిహాండ్ ప్రాజెక్టు (యు. పి.); తుంగభద్ర హెచ్. ఇ. ప్రాజెక్టు (మైసూరు); సరియమంగళం హెచ్. ఇ. ప్రాజెక్టు (కేరళ); సౌరాష్ట్ర ప్రాంతంలో ధర్మలు కేంద్రాలు (బొంబాయి); గంగేర్‌బర్, మోహనిర్యుత్ కేంద్రాలు (జమ్మూ; కాశ్మీర్).

వ్యక్తిస్వామిక రంగం

ఉక్కు: తాతా కంపెనీ అభివృద్ధికి, ఇండియన్ ఐరన్ అండ్ స్టీలు కంపెనీ అభివృద్ధికి.

బొగ్గు: అన్ని బొగ్గుగనులకు.

ప్రభుత్వ రంగంలో ఇంకా ఏయే కార్యక్రమాలకు విదేశీద్రవ్యం సహాయంలభిస్తుందో, ఇప్పుడప్పుడే సరిగా చెప్పలేము. ఇంకా కొన్ని కొన్ని కార్యక్రమాలకు సహాయం విషయమై మంతనాలు నడుస్తున్నాయి. అయితే ప్రధాన కార్యక్రమంలో చేసిన అన్ని పనులకు, విదేశీద్రవ్యం చేకూరుతుందని అన్న ధైర్యంతో నే, పటాయింపులు జరుగుతున్నాయి.

ఏ ప్రాజెక్టుల పని బాగా జరిగి, ఈ ప్రణాళిక కాలంలో, అవి పూర్తిఅయ్యే అవకాశం వుందో, ఆ ప్రాజెక్టులన్నింటిని ప్రధాన కార్యక్రమంలో చేర్చుతాం. ప్రభుత్వం రంగంలో కార్యక్రమాలు యినా, వ్యక్తిస్వామిక రంగంలో కార్యక్రమాలయినా, ఈ సూత్రాన్ని అనుసరించే, ప్రధాన కార్యక్రమంలో చేర్చబడినాయి.

1957 చివరి పాదంలో ఎంత విదేశీ ద్రవ్యం లభించింది అన్న ప్రశ్నకు రాగా శ్రీ భగత్ దానికి ఇల్లా సమాధానం చెప్పారు. ఒక ప్రత్యేక సమయంలో విదేశీ ద్రవ్యం ఎంతలభించిందిఅన్నవిషయాన్ని ఆ సమయంలో జరిగిన ఎగుమతి దిగుమతి వ్యాపారం లావాదేవీలను తేలుస్తారు. రిజర్వు బ్యాంకువారు లావాదేవీల పద్దులింటిని ప్రకటిస్తారు 1957 అక్టోబరు డిశంబరు పాదం కాలాలూకు లెక్కలు ఇంకా బయటికి రాలేదు. అయితే మధ్యమధ్యగా, ఈపాదంలో, విదేశీద్రవ్యం నికరం ఎంత లభించిందో, మన స్టెర్లింగు నిల్వల తీరుతుపబట్టి తెలుసుకోవచ్చు. ఆ నిల్వలు 1957 చివరిపాదములో 55 కోట్లదాకా పడిపోయినాయి.

అయితే ప్రణాళిక మొత్తానికి లభించే 967 కోట్ల రూపాయల విదేశీద్రవ్యంలో ఎంత భాగం వ్యక్తిస్వామికరంగానికి పోతుంది అని శ్రీ ఎస్. ఆర్. దామోదరం ప్రశ్నించారు. అట్టే పోదని శ్రీ భగత్ సమాధానం చెప్పారు.

పక్షివల్ల రైలు ప్రమాదం

న్యూఢిల్లీ, మార్చి 18: రైళ్ళలో ప్రమాదాలు ఎలా కలుగుతున్నది నేడు లోక్‌సభలో కొంతమంది సభ్యులు సూచించారు. ప్రయాణీకుల్లో ఒకరు పూరీలు చేసికొంటూండగా, కదిలిన రైలుకుదుపువల్ల నూనెలక్కింగులై, పిట్టే నిస్సహాయంగుండిని శ్రీ భగత్ జీ గాంధీ తెలిపారు.

బొంబాయిలో ఒక పక్షి ముక్కుతో తెచ్చిన కర్రముక్కను విద్యుత్ రైలుపై పిట్టేండనీ, ఇందువల్ల విద్యుత్ సరఫరా దెబ్బతిని ప్రమాదం కలగడం, కొంతమంది చనిపోవడం జరిగిందనీ కూడా ఆయన తెలిపారు.

ఇటువంటి డ్రైవర్లు కొంత అధికంగా మద్యం తీసికొంటున్నారు నే ఇన్ని ప్రమాదాలు కలుగుతున్నాయనీ, ఈ మద్యపానం పై రైల్వేలకు కొంత అధికారం ఉండాలనీ రాజాబాబు హేంద్ర ప్రతాప్ అన్నారు.

విశ్వవిద్యాలయ ఆర్థిక సహాయ సంఘం సూచన

"కళాశాలల్లో విద్యార్థుల సంఖ్యను కూడా పరిమితం చేయాలి"

న్యూఢిల్లీ, మార్చి 3: విద్యాప్రమాణాల పెరుగుదలకు అన్నితరగతుల ఉపాధ్యాయుల జీతాలను హెచ్చించడం ప్రధానమనీ, ప్రస్తుత పరిస్థితులలో కళాశాలలోని విద్యార్థుల సంఖ్యను కొంతవరకు పరిమితం చేయాలనీ విశ్వవిద్యాలయ ఆర్థికసహాయ సంఘం సూచించింది.

1953 డిశంబరునుండి 1957 మార్చి వరకూ ఈ సంఘం నిర్వర్తించిన ప్రధాన కార్యకలాపాలను, ఆకాలంలో దేశంలో ఉన్నత విద్యాభ్యాసంలో ఎదురైన సమస్యలను వివరిస్తూ ఈ సంఘం సమర్పించిన నివేదికను విద్యాశాఖ ఉపమంత్రి డాక్టర్ శ్రీ మాలి నేడు లోక్‌సభకు అందజేశారు.

విద్యాప్రమాణాలను, విద్యావకాశాలను పెంచడమే ప్రస్తుతం తాము ముఖ్యంగా పరిశీలించే విషయమని ఈ సంఘం తెలిపింది. విద్యను ఇంకా విస్తృతం చేయడంకన్నా సంగ్రహించుకొనడం ప్రస్తుతం అవసరమనీ, అందువల్ల క్రమవిభావం లేకుండా, అతివ్యాప్తి గలిగిన విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేయడాన్ని అరికట్టడం అవసరమనీ కూడా ఈ నివేదికలో పేర్కొన్నారు.

విశ్వవిద్యాలయ విద్యాభివృద్ధికి లభిస్తుందనుకొంటున్న పరిమిత ద్రవ్యంతో విద్యాప్రమాణాలను పెంచాలంటే కళాశాలల్లో అర్ట్స్, సైన్స్, కామర్స్ తరగతులలోని విద్యార్థుల సంఖ్యను కొంతవరకూ పరిమితం చేయవలసిన అవసరం ఉన్నదని ఈ సంఘం స్పష్టం చేసింది.

"బోధనా ప్రమాణాలను, విశ్వవిద్యాలయాలలోను, కళాశాలలలోను పరిశోధనా ప్రమాణాలను అభివృద్ధి చేయడానికి ప్రధానంగా అధ్యాపకుల జీతాలు పెంచాలి. ప్రస్తుత అధ్యాపక వృత్తి ఉత్తమ స్త్రీ పురుషులను ఆకర్షించ లేకపోతోంది ఇప్పుడు ఈ వృత్తిలో ఉన్నవారు. చాలా అసంతృప్తి పొందుతున్నారు. ఇందువల్ల అన్నితరగతుల ఉపాధ్యాయుల జీతాలను పెంచాలి." అని ఈ సంఘం తెలిపింది.

కళాశాల విద్యార్థి ఖర్చు సాలుకు రు 500

ఈనివేదికలో ఇంకా ఇలా పేర్కొన్నారు. "భారతదేశంలో విశ్వవిద్యాలయ విద్యార్థి ఒకనికి ప్రత్యేక ఖర్చు సగటున సాలుకు పదునైదు రూపాయలు బోతోంది. అమెరికా, బ్రిటన్‌లో ఈ ఖర్చు రు 5 వేలు దాటి ఉంది. ఆ దేశాలకు మన దేశానికిగల జీవన ప్రమాణాల నేడాను తీసివేసినా మన దేశంలో జరిగే ఖర్చు విద్యార్థికి ఎంత మాత్రం సరిపోదు. మన పుస్తకాలు శాస్త్రీయ పరిశోధనలు చాలా భారం దిగుమతి చేసుకొంటున్నందున, నీటిపై యూరప్, అమెరికాలలో కన్నా మనం అధికంగా ఖర్చు చేయవలసి వస్తోంది. ప్రస్తుత అవకాశాలను బట్టి చూస్తే, విద్యార్థుల సంఖ్యను అధికం చేయడం ద్వారా చెప్పుకోతగ్గ అభివృద్ధిని సాధించే అవకాశం ఏమీ కనపించడం లేదు. ఈ విషయంలో ఉన్న సామ్యం పైకి ఈ సంఘం ఆధారపడి ఉండవలసింది బలే దిని వినియోగంలో మాత్రం స్వేచ్ఛగా ఉంది. వృత్తి, సాంకేతిక విద్యల సభ్యసించే వారిలో సహా మన దేశంలో విశ్వవిద్యాలయ విద్య నభ్యసించే వయస్కులలో (జనాభాలో పదోవంతు ఉన్నట్లు అందినా) 2.2% మాత్రమే కళాశాలలో చదువుతున్నారు. ఈ సంఖ్య బ్రిటన్‌లో 2.5%, జపాన్‌లో 7%, అమెరికాలో 16% పైగానుంది. ఇందువల్ల విశ్వవిద్యాలయాలలో ఇంతమంది ఉండాలని ఒక నిర్ణయం చేయడం కష్టం. బోధనాప్రమాణాలను సమన్వయ పరచడంలో ఈ సంఘం అనేక సర్దుబాట్లను తీసికొంది. దేశంలోని వివిధ విశ్వవిద్యాలయాలలో బోధన, పరిశోధన ప్రమాణాలను నిర్ణయించేందుకు తగుచర్యలు సూచించడానికిగాను శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ అధ్యక్షతనున డాక్టర్ ఎ. యల్. ముదలియార్, శ్రీ యం. యస్. కాకర్, శ్రీ యన్. కె. సిద్ధాంతి సభ్యులుగా ఒక సంఘాన్ని నియమించారు.."

(4 వ పేజీ చూడుడు)

భారతదేశంలో ప్రజాస్వామిక సౌభాగ్యం

ఆసియా దేశాల పర్యటనానంతరం శ్రీ లాడ్జ్ ప్రకటన: నెహ్రూ కృషికి ప్రశంస

న్యూయార్కు, మార్చి 3: "భారతదేశం కమ్యూనిజం వైపుకు మొగ్గడం లేదు సరిగదా, ప్రజాస్వామిక సౌభాగ్యం వైపుకు, ఎన్ని కష్టాలు వచ్చి వాటిటుకుంటూ, పురోగమిస్తున్నది" అని సమితిలో అమెరికా ప్రతినిధి శ్రీ హెన్రీ కాబట్ లాడ్జ్ నేడు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ వివరించడం జరిగింది.

శ్రీ లాడ్జి, భారతదేశం, పాకిస్తాన్, ఇరాక్, అఫ్ఘనిస్తాన్‌లలో పర్యటించి ఇప్పుడు న్యూయార్కు చేరుకున్నారు. ఈ సందర్భంలో విలేఖరులతో మాట్లాడుతూ, ఆయన భారతదేశాన్ని ప్రజాస్వామ్య ధర్మ ప్రదర్శకంగా అభివర్ణించారు. శ్రీ నెహ్రూను, తక్కుంగల భారతీయ నాయకులను మెచ్చుకున్నారు. "వీరంతా దేశభక్తులు, ప్రజలకు ప్రభుత్వానికి భారతదేశంలో ఎంతో సాన్నిహిత్యం వుంది" అని చెప్పారు.

పాకిస్తాన్‌లో అంతా అమెరికా చెనుక వున్నారని, ఇరాక్‌లో మూడో అధ్యాయంలో అభివృద్ధి కార్యాలు పూనుకున్నాయని, అఫ్ఘనిస్తాన్ అమెరికా అంటే ప్రేమ కల్పించిందని శ్రీ లాడ్జి తెలియజేశారు.

పశ్చిమ పాక్‌లో మిశ్రమ ప్రభుత్వం

అధికారంలోకి రావటానికి లీగ్ కృషివైఫల్యం

లాహోర్, మార్చి 1: పాకిస్తాన్ అధ్యక్షుడు జనరల్ ఇస్కందర్ మీర్జా యిక్కడ మాట్లాడుతూ, పశ్చిమ పాకిస్తాన్‌లో రిపబ్లికన్ పక్షంతో కలిసి మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయటానికిగాను, ముస్లింలీగు నాయకులు జరిపిన కృషి విఫలమైందని పరిశీలకులు తెలియజేశారు.

శ్రీ మీర్జా యివాళ కరాచీకి వెళ్ళిపోయారు.

ఈ సమయంలో యిక్కడ ఉన్న తూర్పు పాకిస్తాన్ ముఖ్యమంత్రి శ్రీ అతావుర్ రహ్మన్ అవామీలీగ్ నాయకుడు శ్రీ సుజ్ బూర్ రహ్మాన్ పట్టుపట్టి ముస్లింలీగు ఆశయాన్ని విఫలం చేశారని యీవర్గాలు తెలిపారు.

రిపబ్లికన్ పక్షం అధ్యక్షుడు డాక్టర్ ఖాన్ సాహెబ్‌ను గూడా యిక్కడికి రావలసిందిగా కబురుచేశారు గాని ఆయన మాత్రం రాలేదు.

"రాజ్యాధిపతుల సభ జూన్‌లో జరగాలి"

పశ్చిమరాజ్యాలకు రష్యా సూచన: వాషింగ్‌టన్‌లో సమాలోచనలు

మాస్కో, మార్చి 4: పాశ్చాత్య రాజ్యాలు సూచించినట్లు, అధినాయక సమావేశం జరగడానికి ముందు, విదేశాంగ మంత్రుల సమావేశాన్ని జరిపించడానికి రష్యా ఆమోదించింది కాని, ఈ సమావేశం జరిగేలోగా, ఆ అధినాయక సమావేశాన్ని సరిచేసి ఒప్పందం కుదరాలని మరకు పెట్టింది.

"అధినాయక సమావేశం జరగడాన్ని గురించి ముందుగా గట్టి ఒప్పందం కుదరాలి. విదేశాంగ మంత్రుల సమావేశానికి ముందే ఈ ఒప్పందం కుదరాలి" అని రష్యా, ఫ్రెంచి విదేశాంగమంత్రి శ్రీ క్రిషియన్ పినూకు వ్రాసిన ఉత్తరంలో స్పష్టం చేసింది.

మొన్న శనివారంనాడు ఈ ఉత్తరం శ్రీ పినూకు అందింది. ఇందులో రష్యా ఈ ముఖ్యాంశాలను పేర్కొన్నది: (1) విదేశాంగ మంత్రుల సమావేశం జెనీవాలో 1958 ఏప్రిల్ లో జరగాలి. ఆ తర్వాతి రెండు నెలల్లోగా అధినాయక సమావేశం జరగాలి. (2) ఈ విదేశాంగమంత్రులు, అధినాయక సమావేశం చర్చనీయాంశాలనుగురించి, ఆ సమావేశంలో ఏయే దేశాలు పాల్గొనాలో దాన్ని గురించి, మాత్రమే చర్చించాలి. (3) ఈ జరిగే విదేశాంగ మంత్రుల సభలో ఐరోపా ప్రాక్పశ్చిమ రాజ్యాలకు సమాన ప్రాతినిధ్యం వుండాలి. ఉదాహరణకు, పాశ్చాత్య రాజ్యాల తరఫున బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సు, ఇటలీల విదేశాంగమంత్రులు, ప్రాచ్యరాజ్యాల తరఫున రష్యా పోలండు, చెకోస్లావేకియా, రుమేనియా విదేశాంగమంత్రులు పాల్గొనవచ్చు. (4) అధినాయక సమావేశం చర్చనీయాంశాలలో అంతా అమోదించడానికి వీలైనటువంటి అంశాలను చేర్చడానికి ప్రయత్నించాలి. ఉదాహరణకు: అణ్వస్త్రరహితమండల నిర్మాణము, అణ్వస్త్ర పాటవ పరీక్షలు నిల్వదల-ఇటువంటివి.

రష్యావిదేశాంగమంత్రి శ్రీ గ్రోమికో ఈ ఉత్తరాన్ని ఫ్రెంచి విదేశాంగమంత్రి శ్రీ పినూకు వ్రాశారు. అమెరికాకుగూడా ఇటువంటి ఉత్తరాన్నే ఒకదాన్ని అందజేశారు. దీనిని గూర్చి నేడు వాషింగ్టన్‌లో రష్యా రాయబారి శ్రీ మెన్షికోవ్, అమెరికా అధ్యక్షుడు విదేశాంగమంత్రులు శ్రీ ఐసెన్‌హోవర్, శ్రీ డెల్లెస్‌లు ఒక అరగంట పాటు చర్చించారు. ఈ సమావేశాలు ఏమన్నా ఫలించాయా అని విలేఖరులు ప్రశ్నించగా శ్రీ మెన్షికోవ్, ఇంకా వ్యవహారం అంతా పక్వం కాలేదని సమాధానం చెప్పారు.

లండన్‌లో బ్రిటిషు విదేశాంగ శాఖవారు గూడా, అమెరికా రష్యా పంపిన నివేదికను, బ్రిటిషు ప్రభుత్వం గూడా జాగ్రత్తగా పరిశీలిస్తుందని చెప్పారు. అమెరికా ప్రభుత్వం తమ నివేదికను బ్రిటనుకు పంపించింది. అంగీకారాని బ్రిటన్‌కు ఇంకా రష్యా దగరనుంచి ఎటువంటి ఉత్తరం రాలేదు.

ఫ్రాన్సు విదేశాంగమంత్రికి అందజేసిన ఉత్తరాన్ని రష్యా నేడు ప్రకటించింది. అందులో ఇల్లావుంది: "మామూలు రాజకీయ మార్గాలద్వారా, ఈ అధినాయక సమావేశాన్ని సూర్చి మంతనాలు సాగుతున్నట్లే, ఈ విదేశాంగ మంత్రుల సభ గూడా జరగవచ్చు. అయితే, చర్చనీయాంశాలను స్పష్టంగా తేల్చాలిగాని, ఒకదానితో, ఇంకోదాన్ని ముడిపెట్టకూడదు. అణ్వస్త్రరహిత మండల నిర్మాణానికి, జర్మనీ ఏకీకరణకు శ్రీ పినూ ముడిపెటాలని మాడటం సమ్యంకాదు. ఆ సమస్య వేరు; ఈ సమస్య వేరు. జర్మనీ ఏకీకరణం వ్యవహారం జర్మనీ ప్రజలు చూచుకోవలసిన విషయం. అందులో ఒకరి ప్రమేయం అవసరం. దానికి, అణ్వస్త్రరహిత మండల నిర్మాణానికి ఏమీ సంబంధంలేదు.

"అటూగా అణ్వస్త్ర పాటవ పరీక్షల నిల్వదలగూడా స్వతంత్రమైన విషయం. దానికి అణు ద్రవ్యోత్పత్తి వ్యవహారానికి సంబంధంలేదు. అణు ద్రవ్యోత్పత్తి వ్యవహారం, అణ్వస్త్ర సృష్టికి, నిషేధానికి, వాటిని నాశనం చెయ్యడానికి సంబంధించింది.

"అట్లాగే వలసరాజ్యాల వ్యవహారాలను ఈ అధినాయక సమావేశం వ్యవహారాలలో చేర్చకూడదు. రష్యా ఆ విధానాలను విమర్శిస్తున్నదంటే, బూజుపట్టిపోయిన వలసపత్రాన్ని విమర్శిస్తున్నది.

(4) అధినాయక సమావేశం చర్చనీయాంశాలలో అంతా అమోదించడానికి వీలైనటువంటి అంశాలను చేర్చడానికి ప్రయత్నించాలి. ఉదాహరణకు: అణ్వస్త్రరహితమండల నిర్మాణము, అణ్వస్త్ర పాటవ పరీక్షలు నిల్వదల-ఇటువంటివి.

రష్యావిదేశాంగమంత్రి శ్రీ గ్రోమికో ఈ ఉత్తరాన్ని ఫ్రెంచి విదేశాంగమంత్రి శ్రీ పినూకు వ్రాశారు. అమెరికాకుగూడా ఇటువంటి ఉత్తరాన్నే ఒకదాన్ని అందజేశారు. దీనిని గూర్చి నేడు వాషింగ్టన్‌లో రష్యా రాయబారి శ్రీ మెన్షికోవ్, అమెరికా అధ్యక్షుడు విదేశాంగమంత్రులు శ్రీ ఐసెన్‌హోవర్, శ్రీ డెల్లెస్‌లు ఒక అరగంట పాటు చర్చించారు. ఈ సమావేశాలు ఏమన్నా ఫలించాయా అని విలేఖరులు ప్రశ్నించగా శ్రీ మెన్షికోవ్, ఇంకా వ్యవహారం అంతా పక్వం కాలేదని సమాధానం చెప్పారు.

ద్

కావలెను

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పబ్లిసిటీ అసిస్టెంట్లు కావలెను

తెలంగాణా ప్రాంతంలోని జిల్లాలలో రు. 150-5-200 ల జీతము స్కేలు మీద పబ్లిసిటీ అసిస్టెంట్లుగా పనిచేయుటకు శాస్త్రీయమైన యొనిమిది ఖాళీలకు తగిన అర్హతలుగల వారి నుండి దరఖాస్తులు 15-3-1958 వరకు కోరబడుచున్నవి. ఇందులో ఒక ఖాళీ షెడ్యూల్డు కులములు షెడ్యూల్డు తెగలవారికిన్నీ, రెండు ఖాళీలు వెనుకబడిన తరగతుల వారికిన్నీ కేటాయింపబడియున్నవి.

ఆంధ్ర ప్రాంతములకు కావలసిన పబ్లిసిటీ అసిస్టెంట్ల యెయిటెంగు లిస్టులో చేర్చుటకు ఆంధ్రప్రాంతము వారి నుండి కూడా దరఖాస్తులు కోరబడుచున్నవి.

యోగ్యతలు: బి. ఎ. లేక బి.ఎస్.సి. డిగ్రీ యేరికగ్నైజ్డ్ యూనివర్సిటీ నుండి గాని పొందియుండవలెను. కానీ పబ్లిసిటీలో ప్రత్యేకముగా కాలాశాలము అనుభవముగల వారికి విద్యాయోగ్యతలలో కొంత సడలింపు చూపబడును. తెలుగులో మంచి ప్రవేశము వుండవలెను.

అనుభవము: పబ్లిసిటీలో మంచి అనుభవము వుండవలెను.

వయస్సు: 1-7-1958 నాటికి 21 సం॥ల పూర్తి చేసియుండవలెను. కానీ 40 సం॥ల పూర్తిచేసి యుండరాదు.

ఇతర సాధారణ యోగ్యతలు: తెలంగాణా జిల్లాలలో జేనియందైనను కనీసము 15 సం॥లుగా నివసించియుండవలెను. తెలంగాణా ప్రాంతము ఉద్యోగము కోరువారు తాము నివసిస్తున్న జిల్లా కలెక్టరునుండి ఆ ప్రకారం ఒక సర్టిఫికేటు దాఖలు చేయవలెను. (లోగడ పుట్టుకమీద ఆధారపడి పంపు చుండిన ముల్కీ సర్టిఫికేట్లు యిందుకు పనికిరావు).

తరువాత తెలుపబడు ప్రదేశమున పెలెక్షన్ కమిటీ ముందు తమ స్వంత ఖర్చులతో అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరుకావలసి యుండును. ప్రభుత్వము తనకు అవసరమని తోచిన వ్రాతిమూలకమైన పరీక్షకూడా పెట్టించి ఆ పద్ధతి మీద అభ్యర్థులను ఎన్నుకొనవచ్చును.

దరఖాస్తులు అభ్యర్థుల స్వదస్తూరీలో యీ క్రింది వివరములతో పంపవలెను.

పుట్టిన తేదీ, విద్యా మరియు ఇతర యోగ్యతలు, పూర్తి అడ్రసు, పబ్లిసిటీలోగల అనుభవము వగైరాలు.

ప్రభుత్వపు ఖజానాలలో జేనిలోగాని లేక స్టేట్ బ్యాంకులోగాని యీ క్రింది ఖాతాకు రు 5/- జమకట్టవలెను.

"L. I. A. Receipts on account of Community Development Projects, National Extension Service and Local Development works (a) Community Development Projects (b) Other receipts."

దరఖాస్తువంట పైమొత్తము చెల్లించి పొందిన చలానా జతపర్చి పంపవలెను. షెడ్యూల్డు కులములు, తెగలు మరియు వెనుకబడిన జాతులకు చెందిన అభ్యర్థులు ఈ సొమ్ము చెల్లించ నవసరంలేదు. షెడ్యూల్డు కులము లేక తెగ లేక వెనుకబడిన జాతులకు చెందినవారిమని తెలుపుకొనువారు తహశీలుదారు లేక డిప్యూటీ తహసీలుదారు హోదాకు తగిన స్వతంత్రంగా అధికారము నొందుచున్న రెవిన్యూఆఫీసరునుండి ఒక సర్టిఫికేటు తీసి పంపవలెను. ఆ అధికారి వారి పూర్తి పేరు, హోదా, అధికారముద్రతో దరఖాస్తువారు షెడ్యూల్డు కులము, తెగలు మరియు వెనుకబడిన జాతుల జాబితాలో ఎందులో చేరినదియు వివరిస్తూ సర్టిఫికేటు ఇవ్వవలెను.

దరఖాస్తులు డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఇన్‌ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్స్, ప్లానింగ్ & డెవలప్‌మెంటు డిపార్‌మెంటు, ఆంధ్రప్రదేశ్, హైద్రాబాద్ వారికి చేరునట్లు పంపవలెను.

సూచన: సర్టిఫికేట్లకు సర్టిఫైడ్ నకళ్ళు మాత్రమే పంపవలెను.

సి. నరసింహం,
సెక్రటరీ, ప్లానింగ్ & డెవలప్‌మెంటు డిపార్టుమెంటు, ఆంధ్రప్రభుత్వము.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పి. డబ్ల్యు. డి. వారంగల్లు సర్కిల్.

చిట్ టెండరు నోటీసు

టెండరు దాఖలు చేసికొను ఆఖరు తేదీ పొడిగింపు:

మధిరనుండి రెడ్లుపాలెం వరకు రోడ్డునిర్మించుటకై పిలువబడిన టెండర్లు దాఖలు చేసికొన 26-2-58 ఆఖరు తేదీగా నిర్ణయింపబడినది. యిప్పుడు 14-3-58 మధ్యాహ్నం. 3 గంటలవరకు వాయిదా వేయబడినది.

ఆంధ్రపత్రిక 2-2-58, 3-2-58 తేదీలలో ప్రకటింపబడిన ప్రకారం మిగతా షరతులన్నియు అమలులో వుండగలవు.

పి. చందర్ రావు,
సూపరింటెండింగు ఇంజనీరు,
పి. డబ్ల్యు. డి. వారంగల్లు సర్కిల్.

టెండరు నోటీసు

ఏలూరు మునిసిపాలిటీ

ఏలూరు మునిసిపల్ కమిషనరువారిచే 17-3-58 తేదీ సాయంత్రం 4 గంటల వరకు యీ క్రింద తెలిపిన వానిని సప్లయిచేయుటకు సీలువేసిన టెండర్లు దాఖలు చేసికొన బడును.

(1) మునిసిపల్ యెడ్లకు ఎండు గడ్డి, (2) కన్‌సర్వెన్సీ సామగ్రి, (3) సున్నం (4) 1958-59 కి అవసరమైన పాయిఖానా తొట్లు.

టెండరు ఫారములు కావలసినవారు, ఏలూరు మునిసిపల్ ఖజానాలో రు 1/- వంతున చెల్లించి, పొందవచ్చును.

టి. కమల విష్ణు,
కమిషనరు.

ఆజాద్ మృతికి ఆంధ్రుల సంతాపం

గుంటూరుజిల్లా కాంగ్రెసు పంపు కార్యదర్శి శ్రీ రావిపాటి ఆంజనేయులు, పత్తెపల్లి తాలూకా కాంగ్రెసు కార్యవర్గ మాజీసభ్యుడు శ్రీ కోపూరు మస్తాన్ ప్రభృతులు ఆజాద్ మృతికి సంతాపం వెలిబుచ్చుతూ ప్రకటనలు చేశారు.

మంగళగిరి

ఆజాద్ మరణవార్త తెలియగానే మసీదులో ప్రార్థనలు జరిగినవి. జనాబ్ యం. ఎ. అజీజ్ సాహెబ్ అధ్యక్షతను జరిగిన సభలో పలువురు ప్రసంగిస్తూ మౌలానాకు జోహారు లర్పించారు. అంజుమన్ భవనంపై పతాకం సగానికి దించారు.

భీమవరం

కిరాణావర్తక సంఘం 27 తేదీన హర్తాళు చేసింది. ఆజాద్ కుటుంబానికి సంతాపం ప్రకటించారు.

గుంటూరు

పురపాలకసంఘం శ్రీ యస్. వి. యల్. నరసింహారావు అధ్యక్షతన సమావేశమై మౌలానా ఆజాద్ మృతికి గాఢ సంతాపం వెలిబుచ్చింది. శ్రీ జాలయ్య పండ్లమార్కెట్ ముందుభాగంలో నిర్మించిన వరుసకు 'ఆజాద్ మంజిల్' అని పేరుపెట్టాలని నిశ్చయించారు. చాందినీమస్జిద్ ప్రభృతులు పన్యసించారు.

తిరుపతి

పట్టణ కాంగ్రెసు సంఘం శ్రీ పి. మునిరెడ్డి అధ్యక్షతన సమావేశమై ఆజాద్ మృతికి విచారం వెల్లడించింది.

విశాఖపట్టణం

పట్టణకాంగ్రెస్ సంఘం అధ్వర్యమున కార్యదర్శి శ్రీ డి. ఎ. నాయుడు పౌరుల తరఫున హిందూ పత్రనమందిరంలో మౌలానాఅబుల్‌కలామ్‌ఆజాద్ మరణంపట్ల సంతాపం వెలిబుచ్చుటకు సభ ఏర్పాటు చేశారు. శ్రీ వి. జె. గుప్తా అధ్యక్షతన వహించారు. శ్రీ బి. వి. యస్. రవీంద్ర, శ్రీ టి. రాఘవాచారి, మాట్లాడారు. తిరువాతి సంతాప తీర్మానం శ్రీ నాయుడు చదివారు. 2 నిమిషములు భగవంతుని ప్రార్థించిన పిదప తీర్మానం ఆమోదించారు.

గన్నవరం

మౌలానా ఆజాద్ అస్తమయ వార్తన్న వెంటనే సంపూర్ణమైన హర్తాళ్ జరిగింది. సాయంకాలము గాంధీ చౌక్‌లో శ్రీ మహమ్మద్ గౌలజ్ సాహెబ్ అధ్యక్షతను బహిరంగ సభ జరిగినది. సభకు ముందు ముస్లిం మతగురువులు కొరాన్ పఠించారు. శ్రీయుతులు మహమ్మద్ ముస్లీ, కాట్రాంపల్లి సుబ్బారావు, సంపురాత్రి సుబ్బారావు, నిడదవోలు మృత్యుంజయరావు, పంచెర్ల సుబ్బారావు ప్రభృతులు ఆజాద్ జీవిత విశేషాలను గురించి ప్రసంగించారు.

తణుకు

మౌలానా అబుల్ కలాం ఆజాద్ మరణమునకు సంతాప సూచనగా హర్తాళ్ జరిగింది. సాయంకాలము గాంధీ చౌక్‌లో శ్రీ మహమ్మద్ గౌలజ్ సాహెబ్ అధ్యక్షతను బహిరంగ సభ జరిగినది. సభకు ముందు ముస్లిం మతగురువులు కొరాన్ పఠించారు. శ్రీయుతులు మహమ్మద్ ముస్లీ, కాట్రాంపల్లి సుబ్బారావు, సంపురాత్రి సుబ్బారావు, నిడదవోలు మృత్యుంజయరావు, పంచెర్ల సుబ్బారావు ప్రభృతులు ఆజాద్ జీవిత విశేషాలను గురించి ప్రసంగించారు.

నెల్లూరు

జామామసీదులో స్వరీయ మౌలానా అబుల్‌కలాంఆజాద్ మనశ్శాంతికై ప్రార్థనలు జరిపారు. శ్రీ అన్సారీసాహెబ్ (భాతీసాహెబ్) గులాం దస్తగిరిసాహెబ్ అప్పల అంజనేయులుగుప్త, గులాం మోదీన్‌ఖాసాహెబ్, పీస్మాన్ సయ్యద్ హుసేన్, (మసీదు అధ్యక్షులు) శ్రీ అన్నారెడ్డి, బలరామిరెడ్డి, శ్రీ జల్లా వెంకటేశ్వర్లు, ఎ. రఘురామయ్య, అబ్దుల్ సలాంసాహెబ్, గులాబ్ షా, గార్లు పాల్గొన్నారు. శ్రీ ఆంజనేయులుగుప్త శ్రీ ఆజాద్ గుణగణములగురించి వారు విద్యాభివృద్ధికి చేసిన కృషిని గురించి తెల్పుతూ భారతీయులు వారికి ఎంతో ఋణపడి వున్నారన్నారు.

పినపాక

ప్రాథమిక పాఠశాలలో సభ జరిపి ఆజాద్ మరణానికి సంతాపం వెల్లడించారు. ప్రాథమిక పాఠశాల, మాధ్యమిక పాఠశాల, గ్రామ విద్యావిషయిక సంఘం, పంతాప సభలో పాల్గొన్నవి. శ్రీవల్లమాతు పిచ్చయ్య అధ్యక్షతవహించారు. ఉపాధ్యాయులు ఆజాదు జీవిత విశేషములను గురించి ఉపన్యసించారు. సంతాప సూచకంగా రెండు పాఠశాలలు మూసివేశారు.

తేలప్రోలు

పంచాయతీబోర్డు అత్యవసర సమావేశం 25 సాయంత్రం శ్రీ గుంటక పుల్లారెడ్డి అధ్యక్షతను జరిగినది. కేంద్ర విద్యామంత్రులు, స్వాతంత్ర్యయోధులు మౌలానా అబుల్ కలాంఆజాద్, ఆంధ్ర జాతీయోద్యమవాయకులు శ్రీ మచర్ల బులుసు సాంబమూర్తి, గారల మరణములకు సంతాపం తెలుపుతూ తీర్మానం ఆమోదించారు. సభ్యులు రెండు నిమిషాలు మౌనంగా నిల్చుని తమ సానుభూతిని వెల్లడించారు.

ఆలూరు

తాలూకా కాంగ్రెసు సంఘం అధ్వర్యాన 23 న తేదీ సాయంత్రం సంతాప సభ జరిగింది. సభలో వాల్మీకి పదకి గృహ బాలురు ప్రార్థనచేశారు. సభకు ఆలూరు తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు ఎ. సి. పాపయ్యచౌదరి గారు అధ్యక్షతవహించారు. దివంగతులైన జాతీయవాయకుని ప్రార్థించి పతిర్వాత శ్రీ పాపయ్యచౌదరి శ్రీ ఆజాద్ గారి జీవిత విశేషాలనుగూర్చి ముఖ్యముగా దేశ విశ్వతకు మతి పామరస్యానికి వారు చేసిన కృషినిగూర్చి వివేదపరచారు. వి. చంద్రయ్యగారు వందనసమర్పించారు.

పెద్దవడగూరు

శ్రీరామకృష్ణా బోర్డు మాధ్యమిక పాఠశాల విద్యార్థులు ఆజాద్ మృతికి సంతాపం తెలుపుతూ సమావేశం జరిపారు. మౌలానా ఆజాద్ గుణగణములను వారి సేవలను గురించి పలువురు మాట్లాడారు. తిరువాతి వారి ఆత్మశాంతికై ఉపాధ్యాయులు, విద్యార్థులు 2 నిమిషములు మౌనము వహించారు.

ఏలూరు

మౌలానా ఆజాద్ మృతికి సంతాప సూచకంగా పట్టణంలోని బజార్లన్నీ 22 న తేదీని పూర్తిగా హర్తాలు జరిపినవి. సాయంకాలం కాంగ్రెసు భవనం వద్ద శ్రీ కొత్తిమసుకృష్ణారావు అధ్యక్షతను సంతాప సభ జరిగింది. సభలో మూలేకృష్ణారావు, గో. ఏలియా, షేక్ హైదర్ హిందూ క్రైస్తవ, ఇస్లాం దైవ ప్రార్థనలు చేసిన పిమ్మట జనాబ్ షేక్ అహమ్మద్, శ్రీ మూలే వెంకటనారాయణ, మౌలానా ఆజాద్ జీవిత విశేషముల గురించి ఉపన్యసించారు. అనంతరం వారిమృతికి సంతాపం తెలుపుతూ తీర్మానించారు.

మరునాడు జిల్లా జాతీయ ముస్లిముల సమావేశం జిల్లా కాంగ్రెసు భవనంలో శ్రీ మహమ్మద్ అనీఫ్ అధ్యక్షతను జరిగింది. మౌలానా ఆజాద్ మృతికి సంతాప తీర్మానం ఆమోదించారు. సభ వారు మౌలానా ఆజాద్‌కు ఏలూరులో స్మారకచిహ్నం నెలకొల్పాలనీ, ఏలూరులోని గన్ బజారుకు ఆజాద్ నగర్ అని పేరు పెట్టాలనీ తీర్మానించారు.

రాజంపేటలో కలరా: ఒకరి మరణం

రాజంపేట, మార్చి 2: పట్టణంలో గత నెల 26 నుంచి 28 వరకు 8 మందికి కలరా సోకగా ఒకరు మరణించారు. ఆరోగ్య సిబ్బంది, యువజన కాంగ్రెసు వ్యాధి నిరోధక చర్యలు తీసుకుంటున్నారు. (స్వ. వి.)

అధ్వర్యాన కోటగుమ్మంవద్ద శ్రీ వాళ అప్పలస్వామి అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో అబుల్ కలాంకు జోహారు లర్పించారు.

జనసంఘశాఖ శ్రీ అవసరాల రామారావు అధ్యక్షతన సమావేశమై తమ గాఢ విచారం వెలిబుచ్చారు.

పురపాలక సంఘం వారు 25 తేదీ సాయంత్రం శ్రీ పోతుల వీరభద్రరావు అధ్యక్షతను ప్రత్యేకంగా సమావేశమై భారతజాతి అగ్రనాయకులలో నొకరూ, విజ్ఞానవిధీ, అయిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ మృతికి తమ సంతాపమును వెలిబుచ్చుతూ, వారి కుటుంబమునకు తమసానుభూతిని తెల్పుతూ తీర్మానించారు.

అనపర్తి

గ్రామపంచాయతీవారు శ్రీ గొలుగూరి భూపిరాజు అధ్యక్షతను సమావేశమై మౌలానా ఆజాద్ మరణమునకు విచారం వెలిబుచ్చుతూ తీర్మానించారు. శ్రీ యు తులు సత్యనారాయణశర్మ, ప్రసాదరావు, బాపయ్య, సుబ్బారావు, పాండురంగరావు, ఆజాద్ పండితుని ప్రతిభను ప్రశంసిస్తూ ప్రసంగించారు.

నెల్లూరు

జామామసీదులో స్వరీయ మౌలానా అబుల్‌కలాంఆజాద్ మనశ్శాంతికై ప్రార్థనలు జరిపారు. శ్రీ అన్సారీసాహెబ్ (భాతీసాహెబ్) గులాం దస్తగిరిసాహెబ్ అప్పల అంజనేయులుగుప్త, గులాం మోదీన్‌ఖాసాహెబ్, పీస్మాన్ సయ్యద్ హుసేన్, (మసీదు అధ్యక్షులు) శ్రీ అన్నారెడ్డి, బలరామిరెడ్డి, శ్రీ జల్లా వెంకటేశ్వర్లు, ఎ. రఘురామయ్య, అబ్దుల్ సలాంసాహెబ్, గులాబ్ షా, గార్లు పాల్గొన్నారు. శ్రీ ఆంజనేయులుగుప్త శ్రీ ఆజాద్ గుణగణములగురించి వారు విద్యాభివృద్ధికి చేసిన కృషిని గురించి తెల్పుతూ భారతీయులు వారికి ఎంతో ఋణపడి వున్నారన్నారు.

పినపాక

ప్రాథమిక పాఠశాలలో సభ జరిపి ఆజాద్ మరణానికి సంతాపం వెల్లడించారు. ప్రాథమిక పాఠశాల, మాధ్యమిక పాఠశాల, గ్రామ విద్యావిషయిక సంఘం, పంతాప సభలో పాల్గొన్నవి. శ్రీవల్లమాతు పిచ్చయ్య అధ్యక్షతవహించారు. ఉపాధ్యాయులు ఆజాదు జీవిత విశేషములను గురించి ఉపన్యసించారు. సంతాప సూచకంగా రెండు పాఠశాలలు మూసివేశారు.

తేలప్రోలు

పంచాయతీబోర్డు అత్యవసర సమావేశం 25 సాయంత్రం శ్రీ గుంటక పుల్లారెడ్డి అధ్యక్షతను జరిగినది. కేంద్ర విద్యామంత్రులు, స్వాతంత్ర్యయోధులు మౌలానా అబుల్ కలాంఆజాద్, ఆంధ్ర జాతీయోద్యమవాయకులు శ్రీ మచర్ల బులుసు సాంబమూర్తి, గారల మరణములకు సంతాపం తెలుపుతూ తీర్మానం ఆమోదించారు. సభ్యులు రెండు నిమిషాలు మౌనంగా నిల్చుని తమ సానుభూతిని వెల్లడించారు.

ఆలూరు

తాలూకా కాంగ్రెసు సంఘం అధ్వర్యాన 23 న తేదీ సాయంత్రం సంతాప సభ జరిగింది. సభలో వాల్మీకి పదకి గృహ బాలురు ప్రార్థనచేశారు. సభకు ఆలూరు తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు ఎ. సి. పాపయ్యచౌదరి గారు అధ్యక్షతవహించారు. దివంగతులైన జాతీయవాయకుని ప్రార్థించి పతిర్వాత శ్రీ పాపయ్యచౌదరి శ్రీ ఆజాద్ గారి జీవిత విశేషాలనుగూర్చి ముఖ్యముగా దేశ విశ్వతకు మతి పామరస్యానికి వారు చేసిన కృషినిగూర్చి వివేదపరచారు. వి. చంద్రయ్యగారు వందనసమర్పించారు.

పెద్దవడగూరు

శ్రీరామకృష్ణా బోర్డు మాధ్యమిక పాఠశాల విద్యార్థులు ఆజాద్ మృతికి సంతాపం తెలుపుతూ సమావేశం జరిపారు. మౌలానా ఆజాద్ గుణగణములను వారి సేవలను గురించి పలువురు మాట్లాడారు. తిరువాతి వారి ఆత్మశాంతికై ఉపాధ్యాయులు, విద్యార్థులు 2 నిమిషములు మౌనము వహించారు.

ఏలూరు

మౌలానా ఆజాద్ మృతికి సంతాప సూచకంగా పట్టణంలోని బజార్లన్నీ 22 న తేదీని పూర్తిగా హర్తాలు జరిపినవి. సాయంకాలం కాంగ్రెసు భవనం వద్ద శ్రీ కొత్తిమసుకృష్ణారావు అధ్యక్షతను సంతాప సభ జరిగింది. సభలో మూలేకృష్ణారావు, గో. ఏలియా, షేక్ హైదర్ హిందూ క్రైస్తవ, ఇస్లాం దైవ ప్రార్థనలు చేసిన పిమ్మట జనాబ్ షేక్ అహమ్మద్, శ్రీ మూలే వెంకటనారాయణ, మౌలానా ఆజాద్ జీవిత విశేషముల గురించి ఉపన్యసించారు. అనంతరం వారిమృతికి సంతాపం తెలుపుతూ తీర్మానించారు.

మరునాడు జిల్లా జాతీయ ముస్లిముల సమావేశం జిల్లా కాంగ్రెసు భవనంలో శ్రీ మహమ్మద్ అనీఫ్ అధ్యక్షతను జరిగింది. మౌలానా ఆజాద్ మృతికి సంతాప తీర్మానం ఆమోదించారు. సభ వారు మౌలానా ఆజాద్‌కు ఏలూరులో స్మారకచిహ్నం నెలకొల్పాలనీ, ఏలూరులోని గన్ బజారుకు ఆజాద్ నగర్ అని పేరు పెట్టాలనీ తీర్మానించారు.

నిరుడు జమాబందికి గైర్ హాజరైన గ్రామోద్యోగులు

ప్రభుత్వం హామీలేమీ ఇవ్వలేదని రెవెన్యూ మంత్రి వివరణ

హైదరాబాదు, మార్చి 4: కిందటి సంవత్సరం జమాబందికి మొదట్లో గైర్ హాజరై ఆ తరువాత హాజరైన గ్రామోద్యోగులకు ప్రభుత్వం హామీ లేమీ ఇవ్వలేదని ఇవాళ శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ కాశిరెడ్డి ప్రశ్నకు రెవెన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావు సమాధానం చెప్పారు. సభకు ఉపసభాపతి శ్రీ కొండా లక్ష్మణ్ అధ్యక్షత వహించారు.

గ్రామోద్యోగుల కోరికలను విచారించి, వాటిని నెరవేర్చడానికి వీలుగా సిఫార్సులు చెయ్యడానికి ఒక సంఘాన్ని ప్రభుత్వం నియమించిందని శ్రీ కాశిరెడ్డికి రెవెన్యూ మంత్రి చెప్పారు.

పరిపాలనా నిర్వహణ సిబ్బందికి చిక్కులు కలిగించి, రాష్ట్రంలో అరాజకాన్ని తీసుకురావాలని ఎవరు ప్రయత్నించినా ప్రభుత్వం సహించేది లేదని ఈ సందర్భంలో వచ్చిన ఇతర ప్రశ్నలకు జవాబుగా రెవెన్యూ మంత్రి హెచ్చరిక చేశారు. "ప్రభుత్వం నియమించిన సంఘం సిఫార్సులన్నింటినీ అమలుజరపడానికి కొంతకాలం పడుతుంది. అయినా, ప్రభుత్వం నియమించిన ఒక సంఘం సిఫార్సులన్నింటినీ ప్రభుత్వం అమలుజరిపి తీరాలన్న నిర్బంధమేమీ లేదు" అని శ్రీ వెంకట్రావు వివరించారు.

మరొక ప్రశ్నకు సమాధానంగా అవిచారణసంఘం ఇరవై ముప్పై సిఫార్సులు చేసిందనీ, వాటన్నింటినీ సభలో ప్రకటించడానికి వీలులేదనీ, గ్రామాధికారుల జీతాలకు సంబంధించినంత వరకూ సిఫార్సులను ప్రభుత్వం అమలుజరుపుతుందనీ మంత్రి అన్నారు.

రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలోని గ్రామాధికారుల సందర్భంలో చేసిన సిఫార్సులకు భిన్నమైన సిఫార్సులు కొన్ని భద్రాచలం ప్రాంతంలోని గ్రామాధికారుల సందర్భంలో విచారణ సంఘం చేసిందనీ, ప్రభుత్వం త్వరగా చర్యతీసుకోవాలనే ఉద్దేశంతో భద్రాచలం ప్రాంతంలోని గ్రామాధికారులు తొందరపడి ఏమైనా చేస్తే "మిగతావారికి పట్టివగతే ఆప్రాంతంలోని గ్రామాధికారులకు కూడా పడుతుందనీ", శ్రీ శే. ఎల్. నరసింహారావు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెప్పారు. రాష్ట్ర పరిపాలనా నిర్వహణకు చెరుపుచేసే వారిని ప్రభుత్వం సహించేదీలేదని విశదం చేశారు.

ఇక 27 రోజుల వ్యవధిలో రాష్ట్రంలో ఈ యేటి జమాబంది ప్రారంభం కానున్న సంగతిని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యకు మంత్రి గుర్తు చేశారు. విచారణ సంఘం సిఫార్సుచేసిన లక్షలాది ఫారములనూ, 'రిజిస్టర్లనూ' యీ 27 రోజులలో అచ్చువేయించడం సాధ్యంకాదని మంత్రి అన్నారు. కచ్చేఫసలీనుంచీ ఆ సిఫార్సులను అమలు జరిపిస్తారు.

కింద ఉద్యోగులు పమ్మెలవంటి వాటిని ప్రారంభిస్తే ప్రభుత్వం అణచివేస్తుందని మంత్రి ప్రకటన శాస్త్రీయమా అని శ్రీ బి. రామమూర్తి అడుగగా రెవిన్యూ మంత్రి ఇట్లా చెప్పారు. "అణగకొడతాం అని నేను అనలేదు. కానీ, ఎవరైనా ఆందోళన చేతదీసి అరాజక పరిస్థితులను రెచ్చగొడితే ప్రభుత్వం సహించదు. ప్రభుత్వపరిపాలనా యంత్రాంగానికి అడ్డు పడే-ఎవరైనా సరే-అటువంటి వారిని ఎదురించక తప్పదు. చర్యతీసుకోక తప్పదు."

ఆ సభ్యుడు మళ్ళీ నుంచొని ఇంకో ప్రశ్న అడిగారు. మంత్రిలేచినుంచొని సమాధానం చెప్ప బోతూండగా, ఆ ప్రశ్నకు జవాబుచెప్ప వలసరం లేదని మంత్రికి శ్రీ కొండా లక్ష్మణ్ చెప్పారు. అయినా మంత్రి తన సమాధానాన్ని పూర్తిచేశారు. ఆ తరువాత, రేపు కార్యక్రమ నిర్వహణ వివరాలను వ్రాసుకొంటున్న సంక్షేప లేఖకుల వైపు ఉపదేశ పరిశీలిస్తే ఆ ప్రశ్నలూ, జవాబులూ తమ నివేదికల నుంచి కొట్టివేయవలసినదిగా ఆదేశించారు.

వెట్టిప్రాంతాలలో శిస్తు మాఫీ

గూడూరు, ఫిబ్రవరి 28: పట్టణ ప్రజాసోషలిస్టు వార్షిక సమావేశం శ్రీ కె. రంగనాథం అధ్యక్షతన జరిగినది. శ్రీ ఆజాద్, శ్రీ సాంబమూర్తి, కాళ్ళకూరంగనాయకమ్మ, గారల మృతికి సంతాప సానుభూతులు వెలిబుచ్చుతూ తీర్మానం చేశారు.

ఆత్మకూరు తాలూకాలో కొంతభాగం, కావలి తాలూకాలోని మెట్టప్రాంతాలు కరువు ప్రాంతాలుగా ప్రకటించి శిస్తు మాఫీఇవ్వాలని మెట్టప్రాంతాలలో శిస్తు పెంపకం అమలు చేయరాదనీ, కోరుతూ తీర్మానించారు. కార్యవర్గ ఎన్నికజరిగింది.

కార్యదర్శి: శ్రీ వాకాటి రమణారెడ్డి, సహాయ కార్యదర్శి: శ్రీ కె. రంగనాథం, సభ్యులు: యం. సుబ్రహ్మణ్యం, కలికి సుబ్బరామరెడ్డి, యస్. శేషగిరిరావు, పెద్లేటి వీరభద్రరామిరెడ్డి, కట్టాటి బాలసుబ్రహ్మణ్యం, సుంకరం పెంచలయ్య, అబ్దుల్ ఖుద్దూస్, గారలు.

కాశ్మీరులో పాకిస్తాన్ గూఢచారులు

గత ఏడాది 17 మంది అరెస్టు

జమ్మూ, మార్చి 8: జమ్మూ కాశ్మీరులో పాకిస్తాన్‌కు గూఢచార్లుగా పని చేసినందుకు నిరుడు 17 మందిని అరెస్టు చేసినట్లు అంతరంగిక వ్యవహారాల మంత్రి శ్రీ హర్బాన్‌సింగు ఆజాద్ ఇవ్వాళ శాసనసభలో చెప్పారు.

ఒక ప్రశ్నకు సమాధానంగా బాంబులు, మారణ అస్త్రాలు, విషపదార్థాలు, పేలుడు వస్తువులు చిక్కాయనికూడా శ్రీ ఆజాద్ తెలియజేశారు.

గత తొమ్మిది నెలల్లో రాష్ట్రంలో సంభవించిన 82 బాంబు పేలుళ్లలో 6 గురు మరణించారనీ, 17 మంది గాయపడ్డారనీ చెప్పారు.

ఈ పేలుళ్లలో ఒక జీవాలయం, ఒక గురుద్వారా, రెండు భవనాలు, నాలుగు వంతెనలు, రెండు ట్రక్కులు పాడైనట్లు కూడా మంత్రి తెలియజేశారు.

నిరుడు పరిహద్దులో జరిగిన 45 పాకిస్తాన్ దాడుల్లో 6 గురు మరణించినట్లు ముగ్గురు గాయపడినట్లుకూడా శ్రీఆజాద్ చెప్పారు.

ప్రధానోపాధ్యాయుల ప్రమోషన్స్

విద్యామంత్రి వివరణ

హైదరాబాదు, మార్చి 8: ప్రాథమిక సంస్థలక్రింద ప్రధానోపాధ్యాయులు ప్రమోషన్‌కు పది సంవత్సరాల సర్వీసును లెక్కకట్టే టప్పుడు బి. ఇ. డి. ఉపాధ్యాయుల ఉద్యోగ నియంధనలను పడలించ వలసిన అవసరంగాని, కనీసం సెకండరీ పాఠశాలలో వారు పట్టభద్రుడుగా చేసినసేవను లెక్కలోకి తీసుకోవలసిన అవసరంగాని లేదనీ, ఏడు, లేక ఎనిమిది సంవత్సరాల బి. ఇ. డి. సర్వీసువున్న వారిని ప్రధానోపాధ్యాయుల జాబితాలో చేర్చటానికి 1956 మార్చి 22 న జారీచేసిన నెం 626 విద్యాశాఖ పుత్తిత్వను సంస్కరించ నవసరంలేదని ప్రభుత్వం భావిస్తోంది.

విద్యామంత్రి ఇవ్వాళ శాసన సభలో ఇందుకు కారణాలు చెపుతూ పట్టభద్రుడు సెకండరీ గ్రేడు ఉపాధ్యాయుడుగా చేసిన సేవను బి. ఇ. డి గ్రేడు సేవగా పరిగణించటానికి వీలు లేదని అన్నారు. ప్రాథమిక సంస్థల క్రింద ఉన్న పాఠశాలల్లో పరిపాలనా బాధ్యత దృష్ట్యా ప్రధానోపాధ్యాయుడుగా పనిచేయటానికి బి. ఇ. డి. హోదాలో పది సంవత్సరాల అనుభవం అవసరం అని చెప్పారు.

ప్రస్తుతం అమల్లోవున్న పుత్తిత్వ నమనరించి పశ్చిమ గోదావరి జిల్లా బోరుగడ్డ బి. ఇ. డి. ఉపాధ్యాయులను, కడప-1 చిత్తూరు-5, తూర్పు గోదావరి 11, గుంటూరు 8, నెల్లూరు 1, విశాఖ-5, కృష్ణా-18 గుర్తి ప్రధానోపాధ్యాయులుగా ప్రమోటు చేశారని మంత్రి తెలియజేశారు.

గోపాల్ గాడ్సే దరఖాస్తు త్రోసివేత

న్యూఢిల్లీ, మార్చి 8: శ్రీ గోపాల్ వినాయక్ గాడ్సే దాఖలు చేసుకున్న హెబియస్ కార్పస్ దరఖాస్తును సుప్రీంకోర్టు ఈవేళ తోసివేశారు. మహాత్మాగాంధీ హత్యాసందర్భంలో శ్రీ గోపాల్ వినాయక్ గాడ్సే యావజ్జీవకారాగారశిక్ష అనుభవిస్తున్నారు.

శ్రీ గోపాల్ గాడ్సే తమశిక్షతాపే వాదించుకున్నారు. కారాగార నిబంధనల ప్రకారం యావజ్జీవ కారాగార శిక్ష 15 సంవత్సరాలనీ, దీనిలో తమకు 78 నెలల 18 రోజుల శిక్షాకాలం ముదరా రావాలనీ, దీనిప్రకారం 1957 జూలై 22 న తేదితో తమ శిక్షాకాలం ముగిసినదనీ ఈపైన కారాగారంలో నిర్బంధించడం చట్టవ్యతిరేకమనీ శ్రీ గాడ్సే వాదించారు.

భారత శిక్షాస్మృతి 41 వ నిబంధన ప్రకారం శిక్షాకాలానికి ముదరా ఇచ్చే అధికారం ప్రభుత్వానికి ఉన్నదనీ, ప్రభుత్వం 15 సంవత్సరాల శిక్షాకాలం పూర్తిఅయినతరువాతే విడుదలవిషయం ఆలోచించాలనిచెప్పి యించారనీ, అందుచేత విడుదల ఒక హక్కుగా కోరడానికి వీలులేదనీ, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఈ దరఖాస్తు తోసివేశారు.

ఇత్తేహాద్-ఉల్ ముస్లిమీన్ వైఖరి

హైదరాబాదు సభలో విమర్శ

హైదరాబాదు, మార్చి 8: ముస్లిమ్-ఇత్తేహాద్-ఉల్-ముస్లిమీన్ సంస్థను పునరుద్ధరించి, మతి విద్వేష కార్యకలాపాలను అమలుజరుపుతున్నందుకు కిందటి నెల 27 న ముల్లేపల్లిలో శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్ అధ్యక్షతన సభలో ఆరుగురు ప్రముఖ ముస్లిమ్ నాయకులు తమ ఆక్షేపణలను తెయారుచేశారు. సంకుచిత వైఖరికి స్వస్తిచెప్పి జాతీయైక్యత అభ్యున్నతికి అనుగుణంగా కృషిచేయవలసినదిగా ముస్లిమ్‌లందరికీ విజ్ఞప్తి చేశారు.

స్వార్థదృష్టితో కొందరు చేస్తున్న ప్రచారాన్ని నమ్మబద్దనీ, అటువంటి ప్రచారాన్ని ప్రతిఘటించవలసినదిగానూ ముస్లిమ్‌లకు శ్రీ మహబుద్దీన్ అహమ్మద్ ఖాన్

చిన్న హోమియోవైద్యశాలలను దేశమంతటా ఏర్పాటుచేయాలి

జనాదరణకు మార్గం: ఆంధ్రప్రదేశ్ హోమియోవైద్యసభలో చటర్జీ సూచన

[స్వకీయ విలేఖరి]

రాజమండ్రి, మార్చి 2: మారుమూల గ్రామాలలోఉండే లక్షలాది ప్రజలకు వైద్య సౌకర్యాలు అందుబాటులో వుండాలంటే దేశమంతటా చిన్న చిన్న హోమియో వైద్యశాలలు, లేబరేటరీలు, నెలకొల్పాలని, వివిధ రాష్ట్రాలలోని హోమియో వైద్య సంఘాలు ఇందుకు కృషి చేయాలని శ్రీ డి. యన్. ఛటర్జీ నేడు ఆంధ్రప్రదేశ్ హోమియో వైద్య మహాసభల కార్యకర్తల సమావేశంలో సూచించారు. ఈ చిన్న ఆస్పత్రులలో 15 నుంచి 20 మంది రోగులకు మంచాలు ఏర్పాటుచేసే సదుపాయాలుండాలని చెప్పారు.

తాళ్ళూరి రుక్మిణి, రాధ ప్రార్థన చేశారు. ఆస్థానకవి శ్రీ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి ఆశీర్వచనం చేశారు. సుమారు 200 మంది ప్రతినిధులు వచ్చారు. మహాసభలు జయప్రదంగా జరగాలని కోరుతూ శ్రీయుతులు గుబ్బలాలిల్ నందా, జగజీవన్ రాం, సంజీవయ్య, మెహిదీ నవాజ్, పతంజలి శాస్త్రి ప్రభృతి ప్రముఖులు పంపిన సందేశాలను శ్రీ పిలకా కృష్ణమూర్తి చదివారు.

శ్రీ స్వామి నిర్వికల్పానందజీ ప్రారంభంచేసిన హోమియో విధానం ద్వారా వ్యాధి పూర్తిగా నయమవుతుందా లేదా అన్న చర్చపదలి, అసలు దానివలన హాని ఆనేది ఎంతమాత్రం జరగదని ముందు ప్రజలు గుర్తించాలని కోరారు. అందరు హోమియో వైద్యమును ప్రోత్సాహించవలసిందిగా సూచించారు.

శ్రీ చింతలూరి జానకిరామయ్య స్వాగతమిస్తూ శ్రీ జయసూర్య, శ్రీ ఛటర్జీ వంటి ప్రముఖులు సభలకు వచ్చి నందున చక్కని సలహాలు, లభించగలవని ఆశిస్తున్నామన్నారు. ప్రతినిధులందరూ చర్చలుజరిపి తగు సూచనలు చేయవలసిందిగా కోరారు. హోమియో విస్తృత ప్రచారానికి ఒక పథకం రూపొందగలదని భావిస్తున్నామన్నారు. హోమియోవైద్యులందరు సంఘీభావంతో మెలగుతూ తమ కోర్కెలను ప్రభుత్వానికి విన్నవించుకుని, తీర్చిడిచేయాలని సూచించారు.

అధ్యక్షత వహించిన శ్రీ డి. యన్. ఛటర్జీ ఇలా ప్రసంగించారు:

"హోమియో వైద్యవిధానానికి ఇది పరీక్షాసమయం. ప్రస్తుత పరిస్థితిని ఎలా ఎదుర్కొని విజయవంతంగా ప్రయోగమిస్తామా అన్నదే ప్రశ్న. ప్రభుత్వం ఈ వైద్యాన్ని ఎంతవరకు ఆదరిస్తున్నదీ అన్న పంగతి అలావుంచండి. అసలు మన దేశకొలువసరాలకనుగుణంగా ఎలా యీ వైద్యవిధానాన్ని ఉపయోగించాలో ప్రజలకు విశ్వాసం కుదిలేట్లు ప్రయత్నం చేస్తున్నామా అలోచించాలి. మూఢవిశ్వాసాలకు తావులేదు. ప్రతిమనిషీ నేడు స్వయంగా ఆలోచించుకుని స్వేచ్ఛానిర్ణయం చేసుకోగలుగుతున్నాడు. అల్లోపతిలో శస్త్రచికిత్స, ప్రసూతిచికిత్స మొదలయినవి చాలా అభివృద్ధి చెందినవే. అయితే హోమియో వైద్యాన్ని అభివృద్ధి చేస్తూనే, ఆధునిక వైద్యవిధానాలలోని ఉత్తమ పద్ధతులను ఉపయోగించుకోగలగాలి. ఒకవిధమైన సమన్వయం కుదరాలి. దీని అర్థం హోమియో మూలసూత్రాలు దెబ్బతినాలని ఎంతమాత్రం కాదు. కత్తివైద్య చేయాలని చెప్పడం అంతకన్నా కాదు."

"హోమియో వైద్యం అభివృద్ధి చెందించే విషయమై రెండు రకాల వాదనలున్నాయి. ఒకటి దాపేసంఘం సూచించినది. వీరు ఐదేళ్ళ డిగ్రీకోర్సును సిఫార్సు చేశారు. అయితే దీనివలన చేదలకు ఎంతవరకు హోమియోవైద్యం అందుబాటులో వుంటుంది అన్నది సందేహాస్పదమే. నిజానికి అల్లోపతీతో కలిపివేయడమే యీ పథకం ఆదరణ ఫలితం మనకుంటాను. ఇక రెండవది: స్కూల్ ఫైనల్ లో ఉత్తీర్ణులైన వారికి బాలుగేంద్ర డిప్లామాకోర్సు. పశ్చిమబెంగాల్ ఆరోగ్యమంత్రి శ్రీ ఎ. బి. రాయ్ దీనిని బాగా ప్రచారంలోకి తెచ్చారు. పూసు గ్రామీణ్యులేట్ పరిశోధనలు, డిగ్రీకోర్సులు, మొదలయినవినికూడా కొన్ని పరిశులపై ఏర్పాటుకు ఈ పథకం అవకాశమిస్తున్నది. కాని ఇది ఇంకా చాలా ప్రారంభదశలో నున్నది. కనుక రెండు పథకాలను జాగ్రత్తగా పరిశీలించుదాం. ఇందుకు అన్ని రాష్ట్రాల హోమియో వైద్యులు, సంస్థలు సహకరించాలి."

"స్వాతంత్ర్యం వచ్చిన పద్నాలుగేళ్ళలో ఎన్నో సంఘాలు, సిఫార్సులు, విజ్ఞులు, మొదలయినవి జరిగాయి. అయినా హోమియో వైద్యవిద్య నుంచి ప్రభుత్వం ఒక ఖచ్చితమైన నిర్ణయమంటూ చేయలేదు. పలువురు సంఘం నిర్ణయించినట్లుగా కూడా నిర్ణయాలు జరగడం లేదు. అసలు ఆదిగ్రామీణప్రజలకు వైద్యసౌకర్యాలు లేవన్నపంగతి ప్రభుత్వానికి తెలుసును. అక్కడ పాత్రుగా వైద్యులు పనిచేయడం కష్టమని తెలుసు. కనుక దీనికి ఒక [illegible] మంచిదవుతుంది. [illegible] ఆస్పత్రులు, [illegible] మంత్రి తెలియజేశారు.

[illegible] మంత్రి తెలియజేశారు.

ప్రణాళికలమంత్రి శ్రీ వి. బి. రాజు ఫిబ్రవరి 27 వ హైదరాబాదులో జాతీయ పొదుపుపక్షం ఉత్సవంలో ఉపన్యసిస్తున్నారు.

రాష్ట్ర పరిపాలన తీరు

ప్రతిపక్షాలతోపాటు కాంగ్రెసు సభ్యుల విమర్శ

హైదరాబాదు, మార్చి 3: శాసనసభలో బడ్జెట్ పై చర్చ జరిగే సమయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిపాలనా విధానాన్ని సభ్యులు తీవ్రంగా విమర్శించారు. పరిపాలన అసమర్థంగా జరుగుతోందనీ, అవినీతి, లంచగొండితనం, వెనుకబడిన ప్రాంతాలపై నిర్లక్ష్యం అధికమయ్యాయనీ, గ్రామీణ ప్రజలఅవసరాలను ప్రభుత్వం విస్మరిస్తోందనీ అన్నిపక్షాల సభ్యులూ విమర్శించారు.

బడ్జెట్ పై నేడు రెండవ రోజు చర్చ ప్రారంభమైంది. సభాపతి శ్రీ కాళేశ్వరరావు అధ్యక్షత వహించారు.

తమ కిచ్చిన హామీలను మరచి వ్యవహరిస్తున్నారని కొంతమంది తెలంగాణా శాసనసభ్యులన్నారు.

రాష్ట్రపరిస్థితి గత సంవత్సరం బాగు లేదనీ, వచ్చే సంవత్సరం బాగుంటుందనీ భావించే విలులేదని మాజీ హైదరాబాదు మంత్రి శ్రీ గోపాలరావు ఎక్బోటే అన్నారు. ఆంధ్ర రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అసంతృప్తిగాను, ఆందోళనకరంగాను ఉన్నాయి. ఈ పరిస్థితిని మెరుగుచేయడానికి చర్యలేమీ తీసుకోలేదు. ఆంధ్రప్రాంతంలో తెలంగాణా సొమ్మును వ్యయం చేశారే కాని అది తెలంగాణా ప్రజలకు ఏమీ మేలు చేయదు. తెలంగాణా ఆర్థికస్థితి చెడుగా ఏమీ లేదు. కాని అక్కడ అభివృద్ధి కార్యక్రమాలు అమలుజరగడం లేదు. తెలంగాణాలోకన్నా ఆంధ్రలో అభివృద్ధికార్యక్రమాలు బాగా సాగుతున్నాయన్నారు. కమతాల వివరాలకు సంబంధించిన ఆర్డినెన్సువల్ల వారి వారి కుటుంబాలకు పంపిణీచేసే అవకాశం ఇచ్చినట్లు అయిందనీ, దీనివల్ల కలిగే ఫలితం ఏమంటే - భూసంస్కరణలువచ్చే వాటికి భూమిలేనివారికి పంచడానికి ఒక్క అంగుళం భూమి కూడా ఉండదనీ అన్నారు. హైదరాబాదు, సికింద్రాబాదు పురపాలక సంఘాల దైనందిన వ్యవహారాల్లో ప్రభుత్వం అనవసర జోక్యం చేసికొంటోందనీ, అఖిలభారత స్థానికసంస్థల సమాఖ్యానికి ప్రతినిధివర్గాన్ని పంపమని హైదరాబాదుపాలక సంఘాన్ని ప్రభుత్వం ఆదేశించడం విచిత్రంగా ఉందనీఅన్నారు. ఈ ఉత్తర్వునుఉల్లంఘించేఅధికారం, హక్కు పాలకసంఘానికి ఉన్నాయి కాని ఈ నిరాకరణకు ఇప్పుడు సంజాయిషీ చెప్పమంటున్నారనీ, పైగా ప్రతినిధివర్గంపై పెట్టినఖర్చును తిరిగి చెల్లించమంటున్నారనీ అన్నారు. పురపాలక సంఘాలను ప్రజాస్వామ్యవిధానంలోస్వతంత్రంగా వ్యవహరించనీయాలనికోరుతూ, తెలంగాణా పురపాలక సంఘ ఎన్నికలను ఆలస్యంచేస్తున్నందుకు విమర్శించారు.

హిందీ ప్రచారసభి మహారాష్ట్ర మండలివంటి సంస్థలకు, విద్యాసంస్థ ఇదివరలో హైదరాబాదు ప్రభుత్వం ఇస్తున్న ధనసహాయాన్ని నిలిపివేసినందుకుకూడా ఆయన విమర్శించారు. ఇలాచేయడం ఇచ్చినసహాయాలకు విరుద్ధం కనుక, కనీసం ఐదేళ్ళ వరకైనా ఈసహాయం చేయాలన్నారు.

కొత్తఇంజనీరింగ్ కళాశాలను వరంగల్లులో పెట్టాలని ఇదివరలో హైదరాబాదు ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని మన్నించాలనీ, ఈ విషయం లో తెలంగాణా శాసనసభ్యులంతా ఏకంగా ఉన్నారనీ అన్నారు. అకస్మాత్తుగా తెలంగాణా జిల్లాలలో ఈమధ్య నెలకొల్పిన గ్రంథాలయాలకు, కళాశాలలకు ఆర్థికసాయాలు చేయాలన్నారు.

ఉపాధ్యాయుల జీతాల హెచ్చింపుకోసం రు 24 లక్షలు కేటాయించడం బాగానేఉంది. కాని ఈ జీతాల సమస్యను పరిశీలించటానికి ఒక సంఘాన్ని ఏర్పాటు చేయాలన్నారు.

హోంశాఖ వ్యాయవాదులు రాష్ట్రంలో ఏ వ్యాజ్యస్థానంలో నైనావారినే అవకాశం ఉండాలనీ, ఇదివరలో ఈ సౌకర్యం తెలంగాణాలో ఉండదనీ, ప్రధాన, క్షేత్రీయ తీర్పులకు వ్యాయవాదులను పథపంచి, వారికి కొన్ని పరిమితి జిల్లాలలోనే అవకాశం ఇవ్వాలని ఆంధ్రలో ఉన్నపద్ధతి తప్పు, అసమంజసము అన్నారాయన.

యస్. వి. కె. ప్రసాద్ (కమ్యూ): నిరుద్యోగం వంటి సమస్యల పరిష్కారంద్వారా ప్రజలకు కలిగిన మేలు ఏమిటో ఆర్థికమంత్రి వివరించలేదు.

శ్రీమతి లక్ష్మీకాంతమ్మ (కాం): తక్కువ టుణాలమీద రిమిషన్ వంటి అనేక సదుపాయాలను రైతులకు కలుగచేసి కూడా మిగులు బడ్జెట్ను ప్రతిపాదించినందుకు ఆర్థిక మంత్రి అభినందనీయులు. ఐతే భూసంస్కరణలప్రసక్తే లేకపోవడం విచారకరం.

అంతి ఆర్థిక మంత్రి తోక్యం చేసికొని, ఈ భూసామ్య సంస్కరణల వివరాలు ఇంకా ఖరారుకాలేదనీ తెలిపారు.

గ్రామీణాభివృద్ధికి, పరిపాలనా వికేంద్రీకరణకూ అధిక ప్రాధాన్యతనివ్వాలని శ్రీమతి లక్ష్మీకాంతమ్మ అన్నారు.

కాకానివెంకటరత్నం (కాం): కృష్ణా జిల్లాలో వెనుకబడిన నూజివీడు, నందిగామ తాలూకాలలో అభివృద్ధి కార్యక్రమాలు అమలుచేయాలి. ఆలస్యం లేకుండా ఈ గ్రామాలలో విద్యుచ్ఛక్తి సౌకర్యం కలుగచేయాలి.

లుడిమేరు పథకంపై ప్రభుత్వ విధానాన్ని ఈయన తీవ్రంగా విమర్శించారు. రిజర్వాయర్ గట్లు, మళ్ళింపు కాలువల నిర్మాణాన్ని ఒకేసారి తీసికోవాలనీ, ప్రతి ఏటా వచ్చే బుడమేరు వరదలను నిరోధించడానికొక్కటే కాక మూసీ నదీ కేంద్రప్రభుత్వ ఇంజనీర్లు సూచించినా, మళ్ళింపు పథకం ఒక్కటే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తోందన్నారు. కృష్ణాజిల్లాలో బస్సు మార్గాలను ఆధీనం చేసికొంటున్న విధానాన్ని కూడా ఆయన విమర్శించారు. ఈ బస్సుల జాతీయీకరణలో ప్రభుత్వానికి ఒక ఉద్దేశం వుందని తెలుస్తోందనీ, కొద్ది మార్గాలను కాక అన్నిటినీ ఒకేసారి జాతీయం చేయాలనీ అన్నారు. జిల్లాబోర్డు ఉపాధ్యాయుల జీతాలు పెంచాలన్నారు.

విశాఖజిల్లా ప్రజల అవసరాలను ప్రభుత్వం గమనించడం లేదని శ్రీ జి. సూర్యనారాయణరాజు (సోష) అన్నారు.

ప్రజాస్వామ్య విధానాలకు తగ్గట్టుగా పరిపాలనలో మార్పులు తీసికొనకపోతున్నందుకు శ్రీ కింభుగడి (కాం) అసంతృప్తి తెలిపారు. రెండు సంవత్సరాలలో ప్రశ్నపత్రమంగా శాసనసభలో మాట్లాడడానికి తమను అనుమతించినందుకు ఆయన సభాపతికి కృతజ్ఞత తెలిపారు.

తెలంగాణా ఆంధ్ర ప్రజల మధ్య సంబంధాలు దిగజారుతున్నాయనీ, వీరి మధ్య సఖ్యతను పెంపొందించడానికి తగు చర్యలు తీసుకోవాలని శ్రీ రంగనాథ ముదిలియార్ (జాతీయపక్షం) అన్నారు.

తిక్కుడు జీతాలు పొందుతున్న పోలీసువారికి అధిక సదుపాయాలు కలుగచేయాలని శ్రీ సంబూరి శ్రీనివాసరావు (కాం) అన్నారు.

హైదరాబాదు, ఆంధ్ర పరిపాలనా విధానాల ఏకీకరణను అమలు చేసేందుకు ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఒక ఉన్నత ప్రమాణ సంఘాన్ని నియమించాలని శ్రీ దాదాపీర్ హుస్సేన్ (కాం) సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు విక్రయిస్తున్న వస్తువులు ప్రజలకు భారంగా ఉన్నాయని శ్రీ రంగనాథ్

ఎలుకలదాడి నివారణ

ఆంధ్రప్రదేశ్ సమగ్ర పథకం

న్యూఢిల్లీ మార్చి 2: మెట ఎలుకల బారినుంచి పంటలను సంరక్షించడానికి గాను 1958-59 వ సంవత్సరంలో దేశవ్యాప్తంగా కృషి జరుగుతుంది. ఏటేటా నూటికి 5 నుంచి 10 వంతులవరకూ పంటలు మెట ఎలుకల దాడివల్ల దెబ్బతింటున్నాయని అంచనా వేశారు.

పంజాబు, జమ్ము-కాశ్మీరు, ఆంధ్రప్రదేశ్, రాష్ట్రాలు అప్పుడే మెట్ట ఎలుకల దాడినివారణకు పథకాలు పంపించాయి.

ఆంధ్రప్రదేశ్ ఒక సమగ్ర పథకాన్ని రూపొందించింది. అందుకు 2314కి రూపాయలు ఖర్చు అవుతుంది. ఈ పథకం క్రింద దాదాపు 10 వేల ఎకరాలలో పొలమెలుకల దాడి నివారణ కృషి సాగుతుంది.

ఇతర రాష్ట్ర ప్రభుత్వాలనుకూడా యీ పథకాలను రూపొందించవలసిందని కోరటం జరిగింది.

ఈ పథకాలకయ్యే ఖర్చును పూర్తిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే భరిస్తాయి. రైతులు ఇందుకు ఏమీ సొమ్ము ఖర్చు పెటవక్కరలేదు.

వెనకటి హైదరాబాదు మధ్యప్రదేశ్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో మెట ఎలకల దాడి నివారణకు 1954-55 వ సంవత్సరంలో సమగ్ర పథకాలను నిర్వహించారు. ఈ పథకాల ఫలితాలను పరిశీలించి కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ అతిప్రోత్సాహకరంగానే ఉన్నాయని ప్రకటించింది.

దశాంశ తూకాల పద్ధతి

అక్టోబరునుండి 4 జిల్లాల్లో అమలు

మదరాసు, మార్చి 3: మదరాసు ప్రభుత్వం 1958 అక్టోబరు 1 తేదీనుండి మదరాసు, చంగల్పట్, దక్షిణఆర్కాటు, ఉత్తర ఆర్కాటు జిల్లాలలో దశాంశ కొలతలు, తూకాలను అమలు జరపాలని నిశ్చయించింది.

రాష్ట్రంలో దశాంశ కొలతలు, తూకాలను అమలుజరిపే పని ఆజమాయిషీ ప్రభుత్వం రివిన్యూబోర్డు క్రింద ఒక ప్రత్యేకోద్యోగిని కూడా నియమించారు. అయిన ప్రభుత్వశాఖలలో దశాంశపద్ధతిని అమలు కార్యక్రమాన్ని సమన్వయం చేస్తారు.

రావు (పి. డి. యఫ్.) అన్నారు. ప్రణాళికకు అధికంగా ఖర్చు చేస్తున్నారేకాని గుబారా లేకుండాను, తగిన ప్రతిఫలం పొందేటట్లుగాను ఈవ్యయం ఉండడం లేదన్నారు.

కనీసం పదిశేలమంది హరిజనకుటుంబాలకైనా గృహవసతి సౌకర్యాలకు అడ్వాన్సు ఇచ్చే ఏర్పాటు బడ్జెట్ లో ఉంచాలని శ్రీ మాధవరావు (స్వతంత్ర) సూచించారు.

తాము ఆలపిస్తున్న రాగం ఆనంద భైరవిని మంత్రిగారు భావిస్తున్నారేమో కాని రైతులకు మాత్రం అది ముఖారిరాగంగానే ఉన్నదనీ, ప్రభుత్వ దృక్పథం రైతులకు తోడ్పడేదిగాలేదనీ శ్రీ డి. వెంకట్వరాయుడు (కాం) అన్నారు. చిత్తూరు జిల్లాలో పంటలు సమమైన కరువు పరిస్థితి ఏర్పడిందని ప్రభుత్వదృష్టికి తెచ్చినా, ఇంతవరకూ సహాయ కార్యక్రమాలు ప్రారంభించనే లేదనీ, తక్కువ బుణాల సమూలు వాయిదా చేయాలనీ కూడా తెలిపారు.

ప్రభుత్వాదాయం పెరిగిందని సంతోషించవచ్చునేమో కాని ప్రజలకు కలుగుతున్న సౌకర్యాలు మాత్రం తగినంతగా లేవని, పైగా ప్రమాణాలు కూడా పడిపోయాయనీ, విద్యారంగంలో పరిస్థితి మరీ ఘోరంగా ఉన్నదనీ శ్రీ పి. గోపాలరెడ్డి (కాం) విమర్శించారు. విద్యుత్తును కేవలం పట్టణాలకు ఇస్తే చాలదనీ, వెనుకబడిన ప్రాంతాలలో కూడా విద్యుత్తును సరఫరా చేస్తే, వ్యవసాయానికుపయోగపడుతుందనీఅన్నారు.

గాంగాధర్ (సోష) మాట్లాడుతూ ప్రభుత్వపక్షం విధానంలో గిరిజనులు నానా ఇబ్బందులు పడుతున్నారనీ, వస్త్రాలు వేస్తున్నప్పటికీ అందరికు తగిన సంక్షేమ కార్యక్రమాలు లేవనీ అన్నారు.

భూసంస్కరణలకు ప్రాతిపదిక

శ్రీ సుందరయ్య సలహా

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 28: భూసంస్కరణల వల్ల ప్రజలకు ప్రయోజనం కలగాలంటే గరిష్ట పరిమితి నిర్ణయం కుటుంబ ప్రాతిపదికపై జరగాలని కమ్యూనిస్టుపక్ష నాయకుడు శ్రీపుచ్చలపల్లి సుందరయ్య 26 వ తేదీన ఇక్కడ ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ చెప్పారు.

సభకు శ్రీ ఇందుకూరి సుబ్బరాజు అధ్యక్షతవహించారు.

శ్రీ సుందరయ్య తమ ఉపన్యాసంలో ఇలా చెప్పారు: "రెండవ పంచవర్ష ప్రణాళికలో పరిశ్రమలకు భారీ మొత్తాలను కేటాయించారు. ఆ ధనమంతా సద్వినియోగపడి దేశం అభివృద్ధిని సాధించగలిగితే మంచిదే. కానీ పారిశ్రామికాభివృద్ధికి ఇంకా ఎక్కువ ధనం కేటాయించటం అవసరమని కమ్యూనిస్టుపక్షం భావిస్తోంది. ఈవాడు మనం ప్రతిదానికీ బ్రిటన్, అమెరికాలపై ఆధారపడవలసి వస్తోంది."

"పంచవర్ష ప్రణాళికలు విజయవంతంకావాలంటే భూసంస్కరణలను వెంటనే అమలుజరపాలి. కాంగ్రెసు నాయకులు భూసంస్కరణల ప్రాముఖ్యాన్ని గుర్తించి ప్రకటనలుచేస్తున్నారుగానీ, వారి ప్రకటనలకు, చేతలకు ఎక్కడా పొత్తుకుదరటంలేదు. కమ్యూనిస్టుపక్షం 1955 ఎన్నికల కాలంలో భూసంస్కరణలు కావాలనీ, కుటుంబానికి 20 ఎకరాల మాగాణీ భూమి ఉండాలనీ చెప్పింది. అదాడు కాంగ్రెసు నాయకులు మాకు వ్యతిరేకంగా ప్రచారంచేశారు. కానీ ఈవాడు 20 ఎకరాలకే గరిష్ఠ పరిమితిని నిర్ణయించారు. ఇప్పుడైనా ఈ సంస్కరణలు పండ్లతోటలకు ట్రాక్టర్లతో వ్యవసాయంచేసే భూమికి వర్తించవు. అసలు "కుటుంబ" నిర్వచనం లేకుండా భూసంస్కరణలను అమలు చేయటం ప్రజలను మోసంచేయటమే."

"ఖమ్మంలో భూసంస్కరణలు అమలుచేయటానికి లెక్కలు తీయాలు చేయించారు. 90 వేల ఎకరాల మిగులు కనిపించింది. కానీ కొద్దిరోజులకే ఈ మిగులు 4 వేల ఎకరాలకు తగ్గిపోయింది. ఇప్పుడు అదీలేదంటున్నారు. కాబట్టి ముందుగా కుటుంబ పరిమితులు విధించాలి. ప్రతిసంవత్సరం మనదేశం కోట్ల కొలది రూపాయిలు ఖర్చుచేసి విదేశాలనుంచి తిండి గింజలు దిగుమతి చేసుకోంటోంది. ఈ పరిస్థితులలో ప్రాజెక్టులు నిర్మించినంత మాత్రాన ప్రయోజనమేమీ కలుగదు. పంటలు అధికంగా పండించటానికి రైతులకు నీరు సరఫరాచేయాలి."

"ఈవాడు రైతులపై పన్నుల భారం హెచ్చుగా ఉంది. ఆహారధాన్యాలకు ధరలు నిర్ణయించటంతో పాటు, రైతులకు నిత్యజీవితంలో కావలసినవస్తువుల ధరలు కూడా నిర్ణయించాలి. ఐదు ఎకరాలకు మించకుండా భూమి ఉన్నవారికి పన్నులు లురద్దుచేసి, అంతకుమించి ఉన్నవారిపై ఎకరానికి రు 10 విధించాలి. బాగా ఎక్కువభూమి ఉన్నవారిపై అంచలవారీగా సరీ చార్జి విధించాలి. (స్వ. వి.)

బుగ్గారం ఉపఎన్నిక

కమ్యూనిస్టు విజయం

హైదరాబాదు, మార్చి 3: బుగ్గారం నియోజకవర్గంనుంచి రాష్ట్రశాసనసభకు కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ బద్దం యల్లారెడ్డి ఎన్నికైనారు. శ్రీ బద్దం యల్లారెడ్డికి 17,180 వోట్లు వచ్చినవి. కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కె. లక్ష్మీనరసింహారావుకు 14,895 వోట్లు వచ్చినవి. ఈ నియోజకవర్గంనించి రాష్ట్రశాసనసభకు పోటీలిస్తు అభ్యర్థి శ్రీ మోహనరెడ్డి గెలుపొందిన ఎన్నిక సక్రమమైనది కాదని ఎన్నికల వివాదాల న్యాయస్థానం తీర్పు చెప్పినందున ఈ ఉపఎన్నిక అవసరమైనది. రాష్ట్రం అంతటా కిందటి సంవత్సరం ఎన్నికలు జరిగినతరువాత ఇది నాలుగవ ఉపఎన్నిక. పతికొండ, ఒంగోలు ఉపఎన్నికలలో కమ్యూనిస్టులు బలపరచిన స్వతంత్రులు గెలిచారు. విజయనగర ఉపఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థిని నిలబెట్టలేదు. పోతే బుగ్గారం ఉపఎన్నిక నాలుగవ ఉపఎన్నిక; ఇందులో కమ్యూనిస్టుఅభ్యర్థి గెలుపొందాడు.

విజయనగరంలో మశూచి

191 మంది మృతి: ముఖ్య మంత్రి వెల్లడి

హైదరాబాదు, మార్చి 3: గత సంవత్సరం విజయనగరంలో 600 మందికి మశూచి సోకిందనీ, వీరిలో 191 మంది మరణించారనీ ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి యీ వేళ శాసన సభలో సౌమిలిస్టు సభ్యుడు శ్రీ బి. శ్రీరాములుకి తెల్పారు.

విజయనగరంలో ఈ వ్యాధి వ్యాప్తిని నిరోధించటానికి ఇంతవరకూ 80 వేల మందికి టీకాలు వేశారనీ, పరిస్థితి ప్రస్తుతం అదుపులోకి వచ్చిందనీ ముఖ్యమంత్రి వివరించారు. గత సంవత్సరం డిసెంబరు నెలలో వ్యాధి బాగా వ్యాపి చెందినమాట నిజమే అయినప్పటికీ, చాలా ప్రజలు టీకావల్ల బాధపడ్డారనిగానీ, వందలాది ప్రజలు మరణించారనిగానీ అనుకోవటం గూర్చి వదంతులు కొందరు తెలుగా చేసి చెప్పకోవటమే అవుతుందని అన్నారు.

శ్రీశైలం దేవస్థానం

తిరుపతిదేవస్థానంపద్ధతిలో ఏర్పాటుచేసే కృషి

హైదరాబాదు, మార్చి 3: తిరుపతి దేవస్థానంపద్ధతులలో శ్రీశైలం దేవాలయానికి దేవస్థానాన్ని ఏర్పాటుచేసే ఆలోచన ఉన్నదని దేవాదాయ, ధర్మాదాయాలశాఖమంత్రి శ్రీ ఎ. భగవంతరావు చెప్పారు. త్వరలో శ్రీశైలంకొండపై మంచినీటి సౌకర్యం ఏర్పాటుచేయించాలనికూడా ప్రభుత్వం అనుకుంటోంది. ఈ సౌకర్యాలఏర్పాటు సంగతిని కిందటి వారంలో దేవాదాయ ధర్మాదాయాలశాఖ మంత్రి, స్థానిక పరిపాలనాశాఖమంత్రి దేవాదాయ ధర్మాదాయాలశాఖ కమీషనరూ చర్చించారు.

ప్రదర్శనంలో "పేలుడు"

శాసనసభలో వివరణ

హైదరాబాదు, మార్చి 3: జనవరిలో హైదరాబాదులో పారిశ్రామిక వస్తు ప్రదర్శనంలో సంభవించిన 'గ్యాస్ సిలిండరు' పేలుడు ప్రమాదంలో ఎనిమిది మంది మరణించారనీ, ఇంకా ఎనిమిది మందికి గాయాలు తగిలినవనీ, ఇవాళ్ళ శాసనసభలో ఆంతరంగిక వ్యవహారాలశాఖ మంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి చెప్పారు.

కేంద్రప్రభుత్వ పేలుడు పదార్థాల శాఖ ఉద్యోగి, ఆ తరువాత ఈ ప్రమాదం గురించి విచారణ జరిపారని, ప్రమాదం వివరాలను తెలియజేయవలసినదిగా శ్రీ బి. శ్రీరాములూర్తి తెచ్చిన ప్రతిపాదనకు సమాధానంగా మంత్రి చెప్పారు. సరిగా తయారు చేయని వాయువును సిలిండర్లలో నిలవ చేయరాదన్న నిషేధం ఉన్నది. ఈ ప్రమాదానికి కారణమైన వ్యక్తిపై పోలీసులు అభియోగం నమోదు చేశారు. ప్రమాదంలో చనిపోయిన వారిలో సిలిండరు యజమాని కూడా ఉన్నాడు. చనిపోయినవారి కుటుంబాలకు వస్త్రప్రదర్శనఅధికారులు సహపరిహారం ఇచ్చారని కూడా మంత్రి వివరించారు.

అజాద్ రచనల సంపుటీ కరణ

అయిదుగురు పండితుల పరిశీలన

హైదరాబాదు, మార్చి 3: మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ రచనలన్నింటినీ సేకరించి సంపుటాలుగా ప్రచురిస్తారు. రచనలన్నింటినీ సమగ్రంగా పరిశీలించేందుకు అయిదుగురు విద్యావేత్తల కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ పనికి అయిదు సంవత్సరాలు పడుతుందట. ఆజాద్ రచనలన్నింటినీ 15భాగాలు సంపుటిగా ప్రచురించాలని అనుకొంటున్నారు. మౌలానా రచనలన్నింటినీ- ఇదివరకు ప్రచురించిన వాటినీ, ప్రచురితం కాని వాటినీ, ఆయన అప్పుడప్పుడు వ్రాసిన వివరాలనూ ఈ సంపుటాలలో చేర్చుతారు.

గత నలభై సంవత్సరాలుగామౌలానా సాహిత్య కృషితో సన్నిహిత సంబంధం ఉన్న అయిదుగురు విద్యావేత్తలూ ఢిల్లీలో పని చేస్తారు. ఈ విద్యావేత్తల సంఘం కార్యదర్శిగా ఆచార్య అజ్మల్ ఖాన్ వ్యవహరిస్తారు. మౌలానాఆజాద్ కార్యదర్శిగా అజ్మల్ ఖాన్ చాలా కాలం పని చేశారు. ఈ సంఘం అధ్యక్షుడుగా పార్లమెంట్ సభ్యుడు మౌలానా సుహమ్మద్ వియాన్ ఫరూక్ వ్యవహరిస్తారు. మిగతా సభ్యులు - నూరుద్దీన్ అహమ్మద్ మౌలానా అబ్దుల్ రజాక్ మలీహాబాదీ డాక్టరు క్వాజా అహమ్మద్ ఫరూకీ గారలు.

చిత్తూరులో సారా నేరాలు

15 మంది అరెస్టు

చిత్తూరు, మార్చి 1: పోలీసు పబ్లిక్ స్పెక్టరు తిమసిబ్బంది సహాయంతో గత నెల 27 వ తేదీ రాత్రి పదిఒక్కటవ ఉన్న కొబ్బరి చెట్లతోపుపై దాడిజరిపి దొంగతనంగా సారా వ్యాపారం చేస్తున్న 15 మందిని అరెస్టుచేశారు.

పోలీసులు నేరస్థులపద్ద 30 గాలన్ల సారా స్వాధీన పరుచుకున్నారు. దర్యాప్తు సాగుతోంది. (స్వ. వి.)

కుటుంబ మిత్రుడు
టుస్సనాల్
దగ్గులు గొంతు వాపులకు

ఉత్సాహవంతులుకండి! లాలిత్యంపొందండి! శోభచేకూర్చుకోండి! రోజంతా!
చార్మిస్ టాల్కమ్ పౌడర్ వాడిన దిమ్మట మీ రిలా వుండగలరు. చార్మిస్ చల్లదనం చేకూర్చి, ఉత్సాహం, ఉల్లాసం కలిగిస్తుంది. మరులు గొలిపే ఆనంద ప్రదమైన వాసన కలిగి వున్నది.
CHARMIS Talcum
చార్మిస్
టాల్కమ్ పౌడర్
ఆనంద ప్రదమైన వాసన కలిగి వున్నది.

మీకు అత్యధిక నాణ్యమైన
వి-బెల్టులుకావాలా?
FENNER V-Belt
అల్లా అయితే వి బెల్టు వ్యాపారస్తుల నడగండి
గ్రీవ్స్ కాటన్ అండ్ క్రాంప్టన్ పార్కిన్‌సన్ ప్రైవేట్ లిమిటెడ్
19, సెకండు లైన్ బీచ్, పోస్టు బాక్సు 100 మదరాసు-1.

చిత్కులను సరింపు చేసుకోవటానికి మా వద్ద అనుభవజ్ఞులైన డ్రాయింగ్ సిబ్బంది కలదు. ఎల్లప్పుడూ మా వద్ద రెడీ స్టాకులో పెన్నర్ వి. బెల్టులు దొరకును.

Grams: "BRAHMAPODI" Post Box No. 3 Phone: 2061
అంబాళ్
ఆఫీసర్స్ నస్యము
తులము డబ్బాలలో ఇనుపట్టె దొరకును
శ్రీ అంబాళ్ & కో మదరాసు

గంటల పంచాంగం

హేమలంబ సం॥ ఫాల్గున శు॥ పూర్ణిమ 1958 సం॥ మార్చి 5 బుధవారం
బు॥ పూర్ణిమ 23-53 మఘ 11-8 వర్జ్యం 12-8 ల 13-32 కు.
బు॥ ప్రథమ మార్చి 6 గురువారం
గు॥ ప్రథమ 20-7 పూర్వ 8-10 ఉత్త రా 5-13 వర్జ్యం 14-29 ల 15-53 కు.

ఆంధ్రపత్రిక

ఒడలెరయని యొనరించిన
పరవర యప్రియము తన మనంబున కగు దా
నొనరింప వలి పేయబడిని
పరాయణము పరమధర్మపథమును కౌంగిన్
(మహాభారతము)

హేమలంబ సం॥ ఫాల్గున శు॥ పూర్ణిమ

బుధవారం

ఉన్నత విద్యాబోధన

విశ్వవిద్యాలయాల్లోనూ, కళాశాలల్లోనూ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల సంఖ్య క్రిందటి పది సంవత్సరాల్లోనూ దాదాపు మూడు రెట్లు పెరిగింది. 1946-47 సంవత్సరంలో ఈ విద్యార్థుల సంఖ్య రెండు లక్షల నలభై వేలుంటే 1956 వ సంవత్సరంలో ఈ సంఖ్య ఏడున్నరలక్షల వరకూ పెరిగింది. విద్యార్థుల సంఖ్య పెరిగినట్లు విద్యాసంస్థల సంఖ్య పెరగలేదు. పది సంవత్సరాల క్రితం దేశం అంతటా 532 విద్యా సంస్థ లుండగా 1956 వ సంవత్సరంలో 746 సంస్థలు అనగా 214 కొత్త సంస్థలు ఏర్పడినవి. విద్యాసంస్థల్లో విద్యార్థుల సమ్మర్థన ఎక్కువైనందువల్ల అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ వహించడానికి అవకాశంలేదు. తగినంత మంది అధ్యాపకులు లభించడం ఇంకా అధ్యాపకుల కొరతతో యదు॥ దాదాపు అన్ని కళాశాలల్లోనూ విద్యార్థులకు వసతులు కూడా కొరవడివున్నవి. "విద్యార్థుల సంఖ్యను పరిమితం చేయడం సాధ్యమూగాదు; వాంఛనీయమూ గాదు" అని విశ్వవిద్యాలయాల ద్రవ్యసహాయక సంస్థ అభిప్రాయపడుతున్నది. విద్యార్థులసంఖ్య స్థిరంగావుంటే తప్ప విద్యాసంస్థల్లో వసతులను వృద్ధిచేయడానికి ఒక కార్యక్రమాన్ని నిర్ణయించడంసాధ్యం గాదని ఈ సంఘం భావించింది.

విద్యార్థులలో అశాంతి ప్రజ్వరిల్లడానికి, విద్యాప్రమాణాలు తగ్గిపోవడానికి విద్యార్థుల సంఖ్య విపరీతంగా పెరిగిపోవడమే కారణమని ఈ సంఘం వారు వెల్లడించిన అభిప్రాయాలతో ఏకీభవింపనివారుండరు. విద్యాప్రమాణాలను వృద్ధిపరచడం, విద్యావ్యాప్తి విషయంలో ఇంతవరకూ సాధించిన విజయాలను స్థిరపరుచుకోవడం తక్షణం జరుగవలసినపనిఅంటూ విశ్వవిద్యాలయాల ఆర్థిక సహాయక సంఘంవారు మొదటి నివేదికలో స్పష్టం చేశారు. సమస్థలైనవారిని ఉపాధ్యాయవృత్తికి ఆకర్షింప కలిగితేగాని ప్రమాణాలు వృద్ధి కావు. అందుకు గంట్సు॥ పకుల ప్రారంభ వేతనాలు పెంచడం, వార్షిక హెచ్చింపును ఇప్పటి ప్రమాణంకంటే ఎక్కువ చేయాలని ఈ సంఘం సూచించింది. ఉపాధ్యాయుల వేతనాలు వృద్ధిచేయాలని, సమస్థలైనవారిని అధ్యాపక వృత్తికి ఎక్కువగా ఆకర్షించాలని పలు కాలాలుగా విద్యావేత్తలు సూచనలు చేస్తున్నారు. కాని ఇంతవరకూ ఏమీ జరగలేదు. గతపు డాక్టర్ రాధాకృష్ణన్ నాయకత్వంగా వచ్చిన విశ్వవిద్యాలయాల సంఘం అధ్యాపకుల వేతనాల విషయంలో కొన్ని సూచనలు చేసింది. దాదాపు అన్ని విశ్వవిద్యాలయాలు ఈ సూచనలను అంగీకరించి అమలు జరిపినవి. అయినప్పటికీ సమర్థులైనవారిని, ప్రతిభావంతులను ఈ అధ్యాపక వృత్తి ఆకర్షింపలేకపోయినది. విద్యాప్రమాణాలు క్రమంగా తగ్గుతూ వున్నవి. మొత్తం మీద పరిస్థితి చాలా ఆందోళనకరంగా వున్నది.

శ్రీ దేశముఖ్ అధ్యక్షతను పనిచేస్తున్న విశ్వవిద్యాలయాల ఆర్థికసంఘం ఈ సమస్యలన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించింది. ఉన్నతవిద్యను అభ్యసించే వయస్సుగలవారిలో వెయ్యికి ఇరవై రెండుమంది మాత్రమే విశ్వవిద్యాలయ విద్యను అభ్యసింపకలుగుతూ వున్న ప్రస్తుత పరిస్థితులలోనే విద్యాబోధన సదుపాయాలు ఎంతో అసంతృప్తికరంగా వున్నప్పుడు ఇక యుక్తవయస్కులందరూ విశ్వవిద్యాలయ విద్యను అభ్యసించే పక్షంలో విద్యాబోధన సౌకర్యాలు ఎంతగానో అభివృద్ధి చెందవలసి వుంటుంది. అమెరికాలో ప్రతి విశ్వవిద్యాలయ విద్యార్థికి సంవత్సరానికి ఐదు వేల రూపాయిలు ఖర్చుఅవుతూ వుండగా, భారతదేశంలో ఐదు వందలురూపాయిలు మాత్రమే ఖర్చు అవుతున్నది. ఈవ్యత్యాసానికి గల కారణాలను శ్రీ దేశముఖ్ సంఘంవారు వివరించారు.

విశ్వవిద్యాలయాల్లో విద్య నభ్యసించడానికి అర్హులైన విద్యార్థి లందరికీ విద్యను అభ్యసించడానికి అవకాశాలు లేవు. సాంకేతికవిద్యను అభ్యసించడానికి ఇప్పుడున్న అవకాశాలు చాలా తక్కువ. ఈ పరిస్థితులను బాగుచేసి, అర్హత గలవారందరూ వారి అభిమతం, అభిరుచి ప్రకారం విద్యను అభ్యసించడానికి అవకాశాలు కల్పించలేక పోయినంతకాలం, "శ్రేయోరాజ్యం" "సోషలిస్టు సమాజం" మొదలైన నినాదాలు కేవలం అర్థరహితం అని చెప్పవలసి వుంటుంది. విశ్వవిద్యాలయాల ఆర్థికసంఘం చట్టబద్ధమైన సంస్థగా ఏర్పడిన తరువాత వెల్లడి అయిన మొదటి వార్షిక నివేదికను పరిశీలించితే పరిస్థితులు ఎంత అసంతృప్తికరంగా వున్నదీ బోధపడుతుంది. ఈపరిస్థితులను బాగుచేయడానికి సంఘ ప్రతిపాదనలను ప్రభుత్వం ఎంతవరకు అమలు జరుపుతుందో చూడవలసివుంది.

ప్రముఖ పారిశ్రామిక సంస్థ

భారతదేశంలో పారిశ్రామిక విప్లవానికి బునాదులు వేసి, ఆ విప్లవం జయప్రదంగా కొనసాగడానికి లోపరహితమైన కార్యక్రమాన్ని రూపొందించిన ప్రతిభాశాలి జంషెడ్జీ టాటా. పారిశ్రామిక భారతదేశానికి ఇటీవలివరకూ ఏకైకచిహ్నంగా వర్ధిల్లినవి టాటా సంస్థలు. ఇప్పటికీ టాటా సంస్థలు నిర్వహిస్తున్న వివిధ పరిశ్రమలను పరిశీలించితే దేశపారిశ్రామిక చరిత్ర వ్యక్తమవుతుంది.

పారిశ్రామికంగా ప్రపంచం బహుముఖాల అభివృద్ధి చెందిన ఈ రోజుల్లోకూడా ఒక కొత్త పరిశ్రమస్థాపనకు సాధనసంపత్తిని సమకూర్చుకోవడంఎంతో కష్టంగా వుంటున్నది. జెనైవ అయిను సంవత్సరాల క్రితం ఉక్కు కర్మాగారాన్ని స్థాపించాలని జంషెడ్జీ టాటా కలలు కనిన్నాడంటే వారి వ్యవసాయం పాలు సమమానమైన దని స్పష్టమౌతున్నది. వారు సంకల్పసిద్ధులు. వారి సంకల్పబలం వల్లనే టాటాసంస్థ ఎంతో అభివృద్ధిచెంది నేటికి ఒక "ప్రజాహితధర్మనిధి"గా రూపొందింది.

పరిశ్రమలను స్థాపించడం కంటే, ఆ పరిశ్రమలను వృద్ధి చేసుకుంటూ జయప్రదంగా నిర్వహించడం ఎక్కువ కష్టాలతో, వ్యయప్రయాసలతో కూడిన పని. ఈ బాధ్యతలను శ్రీ "టాటా కుటుంబం" ప్రశంసనీయంగా నిర్వహించింది. వీరు ఇతర పారిశ్రామికులకు మార్గదర్శకులై దేశ సర్వతోముఖ అభివృద్ధికి జరుగుతూ వున్న కృషిలో ప్రముఖ భూమికను నిర్వహిస్తున్నారు. జంషెడ్పూరులో ఉక్కు కార్మాగారం ఏర్పడి అర్థ శతాబ్దం పూర్తి అయింది. ఈ ఉత్సవాలను టాటా సంస్థల నిర్వాహకులు వైభవంగా, ఉత్సాహంగా జరుపుతూ వున్నారు. ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ ఈ ఉత్సవాలను ప్రారంభించడం సమంజసంగానూ, సముచితంగానూ వుంది. ఈ ఉత్సవాలు దేశానికి అంతటికీ సంబంధించినవి. పారిశ్రామిక విప్లవ విజయోత్సవాలుగా వీటిని పరిగణింపవలసి వుంటుంది. అన్నివిధాలా ఆదర్శప్రాయంగా వున్న ఈ సంస్థలు దినదిన ప్రవర్ధమానమై జాతి సమగ్రాభివృద్ధికి, దేశ సర్వతోముఖాభివృద్ధికి ఇతోధికంగా తోడ్పడుతూ వుండగలవని ఆశిస్తున్నాము.

న్యాయ, కార్య నిర్వహణ శాఖల విభజన

వీలైనంత త్వరలో పూర్తిచేయాలని ఆదేశం

న్యూఢిల్లీ మార్చి 8 న్యాయ, కార్య నిర్వహణశాఖల భజనను యింకా పూర్తిగా అమలుజరుపని రాష్ట్రాలు, సాధ్యమైనంత త్వరలో యీ పనిని పూర్తిచేయాలని భారత ప్రభుత్వం గట్టిగా కోరినట్లు దేశీయాంగ వ్యవహారాలశాఖలో మంత్రి శ్రీ బి. యన్. దాతార్ లోక్ సభలో వ్రాత పూర్వకంగా యిచ్చిన సమాధానంలో తెలియజేశారు.

న్యాయ, కార్య నిర్వహణశాఖల విభజనకు ఒరిస్సా ప్రభుత్వం ఒక పథకాన్ని రూపొందించిందన్నారు.

పార్లమెంటులో ఆంధ్ర సభ్యుని మూర్ఛ

న్యూఢిల్లీ, మార్చి 4: పార్లమెంటు ఆంధ్రసభ్యుడు శ్రీ ఇటికల మధుసూదనరావు స్పృహతప్పి పడిపోవడంవల్ల ఈ వేళ లోక్ సభలో కార్యక్రమం కొన్ని నిమిషాలపాటు ఆగిపోయింది. శ్రీ మధుసూదనరావును వెంటనే లోక్ సభనుండి బయటకు తీసుకెళ్లారు. పార్లమెంటులో డాక్టరు శ్రీమతి సుశీల నయ్యరు వైద్యం చేసినతరువాత శ్రీ మధుసూదనరావుకు తెలివివచ్చింది. లోక్ సభ సభాపతి శ్రీ అనంతశయనం అయ్యంగారు శ్రీ మధుసూదనరావు పరిస్థితి పరిశీలించడానికి లాబీలోకి వెళ్లారు. కొద్దినిమిషాలలోనే తిరిగివచ్చి ఆయన శ్రీ మధుసూదనరావుకు మళ్ళీ తెలివివచ్చిందని ప్రకటించారు.

రెండురోజులకుపూర్వం శ్రీ మధుసూదనరావు, ఒకప్పుడు తీయించుకొన్నారనీ, అప్పటినించీ ఆయనకు కొద్దిగా జ్వరం తిరుగుతున్నదనీ, ఆయనకు కొద్దిగా రక్తపుపోటుకూడా వున్నదనీ, నీరసంగాఉన్నా పార్లమెంటుకు హాజరయినారనీ, ప్రస్తుతం ఆయన పరిస్థితి బాగా కుదటబడినదనీ శ్రీ అనంతశయనం అయ్యంగారు అన్నారు.

"ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ఏయే విషయాలు ప్రణాళికలో ప్రధానభాగాలుగా పరిగణించబడ్డాయి?" అనే ప్రశ్నే అడుగుతూ శ్రీ మధుసూదనరావు స్పృహతప్పి పడిపోయారు.

భారత ప్రభుత్వ ప్రణాళికల శాఖ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ యల్. యన్. మిశ్రా ఈ ప్రశ్నకు ఈ విధంగా సమాధానం చెప్పారు.

"బొగ్గు, పైత్యలు, కేవు అభివృద్ధి ఆంధ్రప్రదేశ్ ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ప్రధానభాగాలు. వీటిలో సింగరేణి బొగ్గుగనుల అభివృద్ధి మొదటిది. ఆంధ్రప్రదేశ్‌లో పైత్యల అభివృద్ధిలో ఈ క్రింది విషయాలున్నాయి. వాల్తేరు-విజయనగరం, వాల్తేరు-రాజమండ్రి, రాజమండ్రి-గూడూరు, ఆర్కోణం-కడప మధ్య మార్గాలలో డీజిలీకరణ పైత్యలు వస్తాయి. కాకినాడ-పిఠాపురం ప్రాంతాలు, బందరు-కొత్తపేట, తెనాలి-మచర్ల మార్గాలలో డీజిలీకరణ పైత్యలు వస్తాయి. కేవు అభివృద్ధి"

విశ్వవిద్యాలయాల ఆర్థిక సంఘ సూచన

(1 వ పేజీ తరువాయి)

విద్యార్థుల సంఖ్య పెరుగుదల

"విద్యా ప్రమాణాలను సంఘటితపరచి, ప్రమాణాలను అభివృద్ధిచేయడంలో విద్యార్థుల సంఖ్యనుకూడా పరిగణనకు తీసికోవాలి. స్వాతంత్ర్యం అనంతరం విశ్వవిద్యాలయాలలోను, కళాశాలలలోను చదివే విద్యార్థుల సంఖ్య చాలా అధికమైంది. స్వాతంత్ర్యం వచ్చిన మొదటిసంవత్సరం కళాశాలలలో చదివే విద్యార్థులు సుమారు 240 వేల మంది ఉన్నారు. 1951-52 లో వైద్య, సాంకేతికసంస్థలలోని విద్యార్థులుకాక కళాశాలల్లో చదివేవారిసంఖ్య దాదాపు నాలుగులక్షలైంది. ఇంతవరకూ లేనిదానినిబట్టి ప్రస్తుతం ఈసంఖ్య సుమారు 7½ లక్షలు ఉంది. డాక్టరు, న్యాయవాదులు, ఇంజనీర్లువంటి సాంకేతికరంగాలలో కూడా విద్యార్థులసంఖ్య పెరుగుతూనే ఉంది. ఐతే ఇక్కడ కళాశాలల్లో ఉన్నంత అధికంగా లేదు. విద్యార్థుల సంఖ్య ఇంత ఇలా పెరగడంవల్ల అనేక సమస్యలు ఎదురయ్యాయి. ఈవిద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేయలేక పోతున్నాయి; పెరుగుతున్న విద్యార్థుల సంఖ్య దామాషానుబట్టి అధ్యాపకులను అధికంగా నియమించలేకపోతున్నారు. సాంకేతిక, ప్రత్యేక ప్రొఫెషనల్ కళాశాలలు మినహా విశ్వవిద్యాలయాలు కళాశాలలు దేశంలో 1946-47 లో 532 ఉన్నాయి; ఇవి 1951-52 నాటికి 625, 1956 లో 746 అయ్యాయి. ఇందువల్ల కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య-ముఖ్యంగా పెద్ద నగరాలలో అధికమైంది, దీనితో విద్యార్థికీ, ఉపాధ్యాయునికీ ఉండవలసినసన్నిహిత సంబంధందూరమైంది. విద్యార్థుల సంఖ్య అధికం కావడంవల్ల కొన్ని ప్రాంతాలలో విద్యార్థులలో క్రమశిక్షణ లేకపోవడానికి కూడా కారణమైంది.

"ఈ విధంగా విద్యార్థుల సంఖ్య విద్యాప్రమాణంపై ప్రత్యేకప్రాబల్యం కనబడుతోంది. అయా విశ్వవిద్యాలయాలలో చెప్పుకొనే విద్యార్థుల సంఖ్యకు ఒక పరిధిత్వం అనేది లేకపోతే, విశ్వవిద్యాలయాలలోకలుగ జేయవలసినసౌకర్యాలను గురించి విస్పష్టంగా లక్ష్యాలను ఏర్పాటు చేయడం సాధ్యంకాదు. ఐతే విద్యార్థుల సంఖ్య ఇంకా పెరగకుండా అరికట్టడం సాధ్యమూ కాకపోవచ్చు; అభిలషణీయమూ కాకపోవచ్చు. దేశంలో జనాభా పెరుగుదలను బట్టి కళాశాలల్లో చేరే విద్యార్థులు ఉంటారు. అదికాక దేశంలో ఉన్నతపాఠశాలలను అధికం చేయడంకూడా ఈ పరిస్థితికి తోడ్పడుతుంది. సాంకేతిక, ప్రొఫెషనల్ కోర్సులను అభ్యసించవలసిన విద్యార్థుల అవసరం మనకు ఇప్పుడు చాలా ఉంది. ఈ రంగాలలో ఇంకా విద్యార్థుల సంఖ్య పెరగాలి కూడా. కాని ప్రస్తుతంమనకు లభిస్తాయనుకొనే పరిమిత ధనంతో ప్రమాణాలను అభివృద్ధి చేయాలంటే ఆర్ట్, సైన్స్, కామర్స్ తరగతులలో ప్రతివీటా ఏటికేటి వరకూ పెరిగేవిద్యార్థుల సంఖ్యను కొంతవరకూ పరిమితం చేయాలి."

33 విశ్వవిద్యాలయాలు

"ఈ సంఘంనుండి ఆర్థిక సహాయం పొందుతున్న విశ్వవిద్యాలయాలు దేశంలో ప్రస్తుతం 33 ఉన్నాయి. చారిత్రక లేదా ఇతర కారణాలవల్ల వీటిలో నాలుగు-ఢిల్లీ, బెనారస్, అలీఘర్, విశ్వభారతి - విశ్వవిద్యాలయాలను కేంద్ర శాసనాల ప్రకారం ఏర్పాటు చేశారు. తక్కినవన్నీ రాష్ట్రాలకు పరిమితమైన విశ్వవిద్యాలయాలే."

విశ్వవిద్యాలయాలఅభివృద్ధికి ద్వితీయ ప్రణాళికలో రు 27 కోటు కేటాయించారు. దీనిలో చాలాభాగాన్ని భవనాలు, విద్యార్థి వసతిగృహాలు, అధ్యాపకులకు గృహనిర్మాణాలకు ప్రత్యేకించారు. పదిసంవత్సరాలవరకూ విశ్వవిద్యాలయాల అవసరాలనన్నిటిని పరిశీలించి, భవనాలు మొదలైన నిర్మాణ కార్యక్రమాలకు ప్రాముఖ్యం ఇవ్వవలని ఈ సంఘం సూచించింది. ఈ సంఘం అన్ని అభివృద్ధి పథకాలలోను విద్యార్థుల సంక్షేమానికి ప్రముఖస్థానం ఇచ్చింది.

విద్యార్థులలో క్రమశిక్షణ రాహిత్యానికి కారణాలు

కళాశాల విద్యార్థులలో క్రమశిక్షణ లేకపోవడానికి గల కారణాలను వివరిస్తూ ఈ నివేదికలో ఇలా పేర్కొన్నారు. "రాజకీయపార్టీలు ఎన్నికల ప్రచారంలో విద్యార్థులను ఉపయోగించుకోవడం. కొన్ని ప్రదేశాలలోని ఆందోళనకరమైన జీవన పరిస్థితులు, ఆర్థిక అంతరాలు, పరిస్థితుల ఆధారంగా పని అధ్యాపకులు, ఉపాధ్యాయులకు లిక్కువకలిగేలా, పరీక్షల పలితాలు చెప్పడానికి తడబాటు, పలు భిన్నరకాల ఉద్యోగాలు దొరకడం వల్ల విద్యార్థులలో క్రమశిక్షణ లేకపోవడానికి ప్రధాన కారణాలు. ఈ సమస్యను సంఘం శీఘ్రంగా పరిశీలించి, ఈ సమస్యకు పరిష్కారాలు అనేక వాస్తవ తీర్మానాలు. [illegible] అధ్యాపకులు [illegible] విద్యార్థులకు [illegible] ఆదర్శప్రాయంగా [illegible] ఉండాలి. [illegible] విద్యార్థులకు [illegible] ఇవ్వడం [illegible] విద్యార్థులకు [illegible] ఇవ్వడం [illegible] విద్యార్థులకు [illegible] ఇవ్వడం

పోలీసుస్టేషనులో యువకుని మరణం

బహిరంగ విచారణలో మరికొందరి సాక్ష్యం

ముదిరాసు, మార్చి 4: కోడంబాకం పోలీసుస్టేషనులో ఫిబ్రవరి 20 తేదీ రాత్రి ఆర్యుగాం అనేవాని మరణం గూర్చి జరుగుతున్న బహిరంగ విచారణలో మూడవరోజున మృతుని ప్రశ్నించిన డిటెక్టివు సబ్ ఇన్‌స్పెక్టరు సాక్ష్యాన్ని ధృవపరనూ మునుగు పోలీసులు సాక్ష్యం ఇచ్చారు. గోవిందసామి అనే జట్కాతోలేవాడు ఫిబ్రవరి 18 తేదీ రాత్రి ఆర్యుగాన్ని లా అండ్ ఆర్డర్ సబ్ ఇన్‌స్పెక్టరు పటరాజన్, చామకోట్టి వల్లు సాక్ష్యమిచ్చాడు.

కోర్టు యావత్తూ జనంతో కిటకిటలాడిపోయింది. మోతి ఎక్కువైనందున పోలీసులు కల్పించుకొని దర్వాజాలకు అడ్డంగా గుమిగూడిన జనాన్ని ఖాళీచేయించవలసి వచ్చింది.

తిమ నోటు పుస్తకాలను కోరుకు వప్పగించి రసీదు పొందవలసిందిగా సాక్ష్యమిచ్చిన పోలీసులను కోర్టు వుత్తర్వు చేసింది.

పహరాపోలీసు సాక్ష్యం

సాక్ష్యం ఇస్తూ పి. సి. 3646 ఎస్. రాజంగం (25) తాను 1957 సెప్టెంబరునుండి జె-3 స్టేషనులో పనిచేస్తున్నట్లు, దనిపోయిన ఆర్యుగాన్ని ఎరుగున్నట్లు చెప్పాడు.

ఫిబ్రవరి 18 నుండి 20 వరకు, 21 నుండి మార్చి 8 వరకు స్వదస్తూరితో తన్న రెండు నోటు పుస్తకాలను దాఖలుచేసి మొదటి పుస్తకంలో ఇంకా కాగితాలున్నా లా అండ్ ఆర్డర్ సబ్ ఇన్‌స్పెక్టరు ప్రేరణతో రెండవపుస్తకం వాడుతున్నాను అని చెప్పాడు.

ఫిబ్రవరి 20 తేదీన రాత్రి 10-45 లకు స్టేషన్‌కు వచ్చాను. రాత్రి పంచారానికి వెళ్ళవలసివున్నా పహరా డ్యూటీచేసిన పి. సి. 3287 రామందున స్టేషన్ పనిచూస్తున్న పి. సి. 180 వన్ను పహరాడ్యూటీకి నియమించాడు. అది డైరీలో వ్రాయబడి అయింది.

అతని నోటు పుస్తకంలో మొదట పైము పెన్సిల్‌తో 23.45 ని వ్రాసి వుంది. తిరువాతి పీరాలో 22.45 గ దిద్దారు.

"తప్పు వ్రాసినందున దిద్దాను. నేను వచ్చేటప్పటికి స్టేషనులో పి. సి. 180 తప్ప ఎవ్వరూ లేరు. బయటిదడికి 10-15 అడుగుల్లో స్టేషన్‌లోపలే నేనువున్నాను. పొమానులగది నేను నిలుచున్న చోటకు 25 అడుగు లుంటుంది. లోపలవున్న మనుష్యులు కనపడతారు. అక్కడి డి. ఎస్. ఐ. ని మరొకరి చూచాను. ఆతను ఎవరో తెలియదు. వారు కూర్చొనేది వాకు వినబడలేదు. డి. ఎస్. ఐ. ఇంకొకనుని ఎప్పుడువచ్చారో తెలియదు. అప్పుడు పొమానుగదిలో విద్యుద్దీపం వెలుగుతూనే వుంది. 'అక్కడ ఎవరున్నారు రండి యా' అని ఎస్. ఐ. కేక వినబడింది. వెనుకటి ఇద్దరు పరుగెత్తుకొచ్చారు. వారిని నేను పూర్వం అక్కడి చూడలేదు. త్రోవకి వారెవరో వాకు తెలియదు. ఆయన కార్యాలయంనుండి కదలలేదు. తాను కూర్చొనుతున్న వ్యక్తి ముఖంమీద డి. ఎస్. ఐ. నీళ్లుచల్లటం చూచాను. బయట చెంబులో నీళ్లువున్నాయి. ఎవరో ఆచెంబును డి. ఎస్. ఐ. కి అందిచ్చారు. నేను పొమానుగదివద్దనికి పరిగ్గా ఎదురుగా లేను. ఆవ్యక్తికి డి. ఎస్. ఐ. తాళం చేతులు యివ్వటం కూడా చూచాను. డి. ఎస్. ఐ. తాళం చేతులు ఎవరుఇచ్చారో తెలియదు. ఎస్. ఐ. ఒకనూలుమీద కూర్చున్నారు. అవ్యక్తి నోట్లో నురుగు కనిపించింది. ఇదంతా నేను పహరాడ్యూటీ ప్రారంభించిన పదినిమిషాల్లో జరిగింది. మనిషిపడటం చూచాను, కబ్బంకూడా విన్నాను. అక్కడికి ఇద్దరు వచ్చారన్నా నేవారు పడిపోయిన తరువాతి వచ్చారు. ఉదయం 8 గంటలవరకు డ్యూటీలో వున్నాను. తరువాత ఏమిజరిగిందీ తెలియదు.

ప్ర: అక్కడ కళ్ళు మూసుకొని నుంచున్నావా?

స: తరువాత ఎస్. ఐ. ఏదో కాగితాలు వ్రాశారు. ఫోను పిలుపులు చేశారు.

చల్లమ్మాళ్ నుగాని వేదాచలం నుగాని చూడలేదు. లా అండ్ ఆర్డర్ సబ్ ఇన్‌స్పెక్టరు అక్కడ కనబడలేదు. అంతా అయిపోయిన తరువాత కర్రెల దుకాణందారు 11-30 లకు స్టేషనుకు వచ్చాడు. నేను పి. సి. 180 తో మాట్లాడుతున్నాను. అతను అక్కడ వున్నాడని, ఎంతసేపు వున్నాడని వాకు తెలియదు. ఒంటిగంటవేళ డి. డి. ఐ. ఎస్. ఆర్. వచ్చారు. ఆ తరువాతి అసిస్టెంటు కమిషనరు (సేరాలు) వచ్చారు. 8 గంటలలోగా మరికొంతమంది పోలీసు ఉద్యోగులు వచ్చారు. వారెవరో వాకు తెలియదు. ఫిబ్రవరి 21 న ఉదయం 6 గంటలకు మాజిస్ట్రేటు నన్ను విచారించారు. సెల్వరాజ్‌నుగాని, జయరామన్‌నుగాని పృచ్ఛించే నిమిత్తం స్టేషనుకు తీసుకొని వచ్చారో లేదో తెలియదు.

తరువాత పి. సి. 180 మధురమున్ను (49) సాక్ష్యం ఇచ్చాడు.

"20 తేదీని రాత్రి 10-45 స్టేషనుకు వచ్చాను. ఆ రోజున అంతకు పూర్వం స్టేషనుకు రాలేదు. నేను వచ్చేటప్పటికి పి. సి. 180, 914, కోడంబాకం 3004, 3287, 3287 లను చూచాను. పబ్లిక్ (సేరాలు) పొమానుల గదిలో కుర్చీపిటలాంటి దానిమీద కూర్చొని వుండటంకూడా చూచాను. ఆయన ఏమీ వ్రాయటం లేదు. చేతులో పెన్సిల్, కాగితంకూడా కనబడలేదు. ఇంతకుపూర్వం ఆర్యుగం గాని మధురై గాని వాకు ఎరుక లేదు. పొమానులగదిలో ఇద్దరూ వుండటం చూచాను. వాళ్ళపేర్లు వాకు ఉదయం ఒంటిగంటకు ఉద్యోగుల మాటల్లో తెలిశాయి.

స్టేషన్‌కు వచ్చినతరువాత టీటు టిక్కెట్లు వ్రాసున్నాను. వరండాలో కూర్చున్నాను. కొద్దినిమిషాల్లో ఘోలీసులు రండి రండి అని ఎస్. ఐ. అరవటం వినిపించింది. పహరా పోలీసు పి. సి. జగన్నాథం పొమానుగదివద్ద పుఉరకటంచూచాను, సబ్ ఇన్‌స్పెక్టరు మధురైను విచారణచేస్తున్నట్లు చూడలేదు. ఎస్. ఐ. మృతుని ముఖంమీద నీళ్ళుచల్లుతూ నోట్లో నీళ్లుపోయటం చూచాను. అతనికి ఎస్. ఐ. తాళం చేతులుకూడా అందిచ్చాడు. కొద్దినిమిషాలకు ఆర్యుగం వచ్చిపోయాడు. అప్పుడు మధురైకూడా వున్నాడు. నేను పొమానుగదికి వెళ్లినతరువాత గోవిందరాజు వచ్చాడు. అంతకు పూర్వం అగిన్ని చూడలేదు. ఎస్. ఐ. ప్రాథమిక నివేదికను తయారు చేసి 12-30 లేక 12-45 లకు ఫోనుచేశాడు. గోవిందరాజు కొంతసేపు అక్కడే నుంచున్నాడు.

10-45 లకు గోవిందరాజు నన్ను లా అండ్ ఆర్డరు ఎస్. ఐ. ఎక్కడ వున్నాడని అడిగాడు. బయటికి వెళ్లాడనీ తరువాతి వస్తాడనీ చెప్పాను. ఎస్. ఐ. కోసం గోవిందరాజు వేచి వున్నాడు. ఉదయం 1 గంటకు లా అండ్ ఆర్డరు ఎస్. ఐ. ని చూచాను. ఆయనకు ఆరోజు విడుపు దినమని వాకు తెలియదు.

డి. డి. ఐ. ఎస్. ఆర్. తీసుకొని వెళ్ళినందున ఫిబ్రవరి 20 తరువాతి మొదటి నోటు పుస్తకాన్ని ఉపయోగించలేదనీ, మాజిస్ట్రేటుకు పొమానుల గదులో మధురై వున్నట్లు చెప్పలేదనీ, ఎస్. ఐ. విచారణ చేస్తున్నప్పుడు నేరస్థుడు తెల్లచొక్కా దొపతి లో వున్నాడనీ ప్రశ్నలకు సమాధానంగా మధురమున్ను చెప్పాడు.

న్యాయవాది ప్రశ్నలకు సమాధానంగా 10-45 నుండి 11 వరకు సబ్ ఇన్‌స్పెక్టరు నేరస్థుడని ప్రశ్నించటం చూచానని, మృతునికి వైద్యం జరగలేదనీ జె-3 స్టేషన్‌కు లాకప్ జె-1 లో వుండనీ సాక్షి చెప్పాడు.

ప్ర: ఫిబ్రవరి 20 న స్టేషనులో ఇంకెవరైనా కస్టడీలో వున్నారా?

స: నేను ఎవరినీ చూడలేదు.

హెడ్‌కాన్‌స్టబుల్ సాక్ష్యం

హెచ్. సి. 919 నారాయణ్ కురుప్ (49) సాక్ష్యం లో ఇల్లా చెప్పాడు: 20 తేదీన సా 6-45 కు స్టేషన్‌కు వచ్చాను. రోల్ కాల్‌కు వెళ్ళి 9 గంటలకు స్టేషనుకు తిరిగివచ్చి వరండాలోని బల్లమీద కూర్చున్నాను. 11 గంటలకు పి. సి. 180 ఫార్మీ తప్పగించి వెళ్ళిపోయాను. దడివరకు వెళ్లి పరికి 'త్వరగా రండి త్వరగా రండి' అని ఎస్. ఐ. అరుపు వినబడింది. వెంటనే పొమానుగదికి పరుగెత్తాను. మృతుడున్ని ప్రేళ్ళు వణుకుతూ పడుకోవటం చూచాను. డి. ఎస్. ఐ. తాళం చేతులు గుత్తి, నీరు అడిగాడు. ఎవరు వానిని తెచ్చారో తెలియదు. ఇంకా అక్కడ నేను వుండకుండా వెళ్ళిపోయాను. ఇల్లు కాకలిపేటలో వున్నందున ఇంటికి వెళ్లాలనే తొందరలో వున్నాను. మర్నాడు ఉదయం 6-45కు స్టేషనుకు వచ్చాను. ఫిబ్రవరి 20 న ఉదయం 11 నుండి 8 వరకు పా. 7 నుండి తా. 11 వరకు వున్నాను. ఆరోజున లా అండ్ ఆర్డరు సబ్ ఇన్‌స్పెక్టరును చూడలేదు. ఆయన ఇల్లు స్టేషనుకు 1½ ఫర్లాంగుల్లో వుంది. డి. ఎస్. ఐ. ఆర్యుగాన్ని రాత్రి 9-45 కు స్టేషనుకు తీసుకొనిరావటం చూచాను. అంతకుముందు స్టేషన్‌లో డి. ఎస్. ఐ. ని గమనించలేదు. డి. ఎస్. ఐ. చేరసుడు కలిసి పొమానుల కోట్లోకి వెళ్లారు. 11 గంటలకు విద్యుద్దీపాలు వెలుగుతున్నాయి. డి. ఎస్. ఐ. ఎల్లా స్టేషనుకు వచ్చిందీ చూడలేదు. డి. ఎస్. ఐ. చేతులో సైకిలు వుందీ లేనిదీ గమనించలేదు. సైకిల్ రిక్షాలోంచి ఆర్యుగం దిగటం చూచాను. పి. సి. 1331 కూడా కనిపించాడు. తరువాత కొద్దిసేపటికి పి. సి. వెళ్ళిపోయాడు.

పొమానుల గదిలో డి. ఎస్. ఐ. ఆర్యుగం మరో మనుగు వున్నారు. వారు కర్రెల దుకాణందారు నాడార్, గోవిందరాజు, మరొకరు వున్నారు. మూడవ వాని పేరు తెలియదు. ఆతనిని అంతకు పూర్వం చూడలేదు. ఆరోజు తరువాత చూడలేదు. చూపిస్తే గుర్తించగలను. వాళ్లు స్టేషనులోకి ఎల్లావచ్చారో తెలియదు. ఆర్యుగాన్ని అంతకు ముందు స్టేషనులో చూడలేదు. మర్నాడు ఉదయము మృతునిపేరు తెలిపింది. మరొకరెండునిమిషాలు వుండి స్టేషను వదిలిపోయాను.

ప్ర: దానిని డైరీలో వ్రాశావా?

స: నా నోటుపుస్తకంలో ఏమీ వ్రాయలేదు.

ప్ర: ఎందువలన.

స: నేను వెళ్ళినతరువాత జరిగింది. స్టేషనులో నోటుపుస్తకం పదిలిపరిశాను. డి. ఎస్. ఐ. కేసును దర్యాప్తు చేస్తున్నందున నేను వ్రాయలేదు.

ప్ర: ఇతరులెవరైనా లాకప్ లో వున్నారా?

స: రికార్డులు చూసిగాని చెప్పలేను.

రికార్డు చూసి 10-15 లకు పటరాజన్ అనేవానిని తీసుకొనివచ్చారు. రాత్రి 9 గంటలకు వానిని నా మీద మీద వదిలేశాను.

వ్యా॥ ప్రశ్న: ఫిబ్రవరి 18 న ట్రాఫిక్ నేరానికి గోవిందస్వామిఅ నేవానిని సెల్వరాజ్, జయరామన్‌లను అరెస్టు చేయలేదా?

స: తిరునవక్కరసు అనే వానిని కొడుకు గోవిందసామిని ఫిబ్రవరి 18 న 11-30 లకు తీసుకొని వచ్చారు. మర్నాడు మాజిస్ట్రేటు ముందు హాజరుపర్చాం. సెల్వరాజ్ ను 19 న తేదీన అరెస్టుచేసి రిమాండు నిమిత్తం కమీషనరీ దగరకు పంపాం. ఫిబ్రవరి 12 న జయరామన్‌ను అరెస్టుచేసి 21-40 లకు స్టేషన్‌కు తీసుకొనివచ్చి బందోబస్తు క్రింద ఆస్పత్రికి పంపాం.

ఫిబ్రవరి 18 న నేను ఇద్దరినీ సైకిలు త్రొక్కుతున్నందున పణ్ణుగం శివానందం, సామి, ఆర్యుగంలను అరెస్టు చేశాను. వారిని స్టేషన్‌కు తెచ్చి జామీనుమీద విడుదలచేశాం.

జట్కాడ్రైవరు సాక్ష్యం

గోవిందస్వామి (22) నెం. 3 పాలయక్కరపిధి కోడంబాకం ఇల్లా చెప్పాడు: "ఫిబ్రవరి 17 న సా. 6-30 గంటలప్పుడు జట్కాస్టాండుకు వెనుక ఆర్కాట్ రోడ్‌లో వుండగా పోలీసు కానిస్టబుల్ వేణు నన్ను అరెస్టుచేసి 7.45 కు స్టేషన్‌కు తీసుకొని వెళ్ళాడు. ఆ రాత్రి కానిస్టబుల్, స్టేషన్ రైటరు కలిసి నన్ను కొట్టారు. అంతకు పూర్వమే స్టేషనులో వున్న జయరామన్ ప్రక్కన కూర్చోనున్నారు. ఆదేసమయానికి మధురైన ఒక ఒజ్జన్‌ను స్టేషనుకు తీసుకొనివచ్చారు. ఆర్యుగం నుండి తీసుకున్న దొంగతెరను మధురైతనకు అమ్మాడని ఒజ్జన్ ఎస్. ఐ. నటరాజన్‌కు చెప్పాడు. దొంగతెరను చూపించాడు. ఒజ్జన్‌ను పంపివేశారు. మధురై నేలమీద కూర్చొనివున్నాడు. నటరాజన్ మధురైన కాళ్లు పైకిఎత్తమని లాఠీతో కొట్టాడు నిజంచెప్పుతానని మధురై అరచాడు. ఆర్యుగం ఇంట్లో చిక్కుకొడని చెప్పాడు. ఒక ముసిలామెను కుర్రవాడినికూడా స్టేషన్‌కు తీసుకొనివచ్చారు. డి.ఎస్.ఐ. ముసిలిదాని చెంపమీద కొట్టాడు. పిల్లవాడినికూడా కొట్టాడు. వాళ్ళపేర్లు వాకు తెలియవు. కోర్టులో చూచాను వాళ్ళను గుర్తుపటగలను.

ఆరాత్రి వాకు తిండిపెట్టారు కాని నేను తినలేదు. ఆరాత్రి స్టేషనులోనే వున్నాను. 18 తేది ఉదయం కూడా స్టేషనులో నే వున్నాను. ఫిబ్రవరి 17 న రాత్రి 10 గంటలకు వలుగు రైదుగురు ఆర్యుగాన్ని తీసుకొనివచ్చారు. వాళ్ళ పేర్లు వాకు తెలియదు వాళ్లుకొడుంబాక్కంకు చెందినవాళ్ళే. ఆర్యుగం ఫిబ్రవరి 18 న వాతో నూ మరికొంతమందితో కలిసే వున్నాడు. పగలు ఒక కుర్రవాడు ఆర్యుగానికి ఒక ఇడ్లీటిఫిన్ కుండా ఇచ్చాడు. అతనుతిన్నాడు.

హామాల చట్టం క్రింద కేసుపెట్టి 19 తేదీన సైదాపేట కోర్టులో హాజరుపర్చారు. రు 2 లు జుర్మానా వేశారు. వాకు జామీను వున్న దోరైకన్నుగ్రమణికి రు 5 ల జుర్మానా వేశారు.

కోర్టు వానికిల్లా జుర్మానా పడింది (జవాబులేదు)

నేను ఫిబ్రవరి 17 నుండి 19 వరకు స్టేషనులో వున్నాను. రెండు రాత్రులు ఒక పగలు వున్నాను 17 తేదీన రాత్రి 8 గంటలకు పి. సి. ఆర్యుగాన్ని ప్రక్కగదిలోకి తీసుకొని వెళ్ళి కాళ్లకు కాడుకట్టి తల్లి క్రిందులుగా వ్రేలాడదీసి ముఖం దవంతో మీద కొట్టారు. నేను కూర్చున్నచోట నుండి అంతా కనిపిస్తోంది. ఎస్. ఐ. నటరాజన్, మరో పోలీసు కానిస్టబుల్ కర్రతో కొడుతున్నారు. కానిస్టబుల్ పేరు తెలియదుకాని చూపిస్తే గుర్తుపట్టగలను. ఇంతవరకు పొమ్యుమిచ్చిన వారెవరూ కాదు. ఆర్యుగం పెద్దగా అరచాడు. రోడ్లోపోయేవారుకూడా ఆ అరుపు విన వచ్చును. జనం కూడాకొనివాళ్లని తరిమేశారు.

ఫిబ్రవరి 19 ఉదయం మధురైని నన్ను గదిలోంచి ఆర్యుగాన్ని తీసుకొనిరమ్మని చెప్పారు. ఆర్యుగం కూర్చున్న పొమానుగదిలోకి వెళ్లాం. ఆర్యుగం పడవలేకుండా వున్నాడు. నేను, మధురై ఆసరాఇచ్చి ఆర్యుగాన్ని స్టేషన్ గదికి ఉ. 5-30 లకు తీసుకొని వచ్చాం. 6-30 లకు నన్ను సైదాపేట తీసుకొని వెళ్ళారు. నేను కస్టడీలో వుండగా ఫిబ్రవరి 18 న మాత్రం రాత్రి 8 గంటలకు ఆర్యుగాన్ని కొట్టటం చూచాను.

నేను,మధురై ఆర్యుగాన్ని తీసుకొని వచ్చేటప్పుడు ఆర్యుగం దోవతి కట్టి వున్నాడు. చొక్కా బుజాన వుంది. అతనివళ్లు అంతా నెత్తురుచిమ్మేగాయాలున్నాయి. తొడలమీద లాఠీ దెబ్బల గుర్తులున్నాయి. ఆర్యుగం కూట్లాడలేకుండా వున్నాడు. మధురై మూడు గాసులనీళ్ళు ఇచ్చాడు. సైదాపేట కోర్టునుండి నేను 19 తేదీ ఉదయం 8 గంటలకు విడుదలై పరారీ ఇంటికి వెళ్లాను. ఈ విషయం చెప్పటానికి ఆర్యుగం ఇంటికి వెళ్ళలేదు.

ప్ర: ఎందుకు ఈవిషయం అతని తల్లిదండ్రులకు చెప్పలేదు.

స. వాళ్లిదగరకు నేను ఎందుకు వెళ్ళాలి. వాళ్ళు వాదిగ్గరికివస్తే చెప్తాను. వాళ్ళురచ్చి అడగలేదు.

ఫిబ్రవరి 27 న తరచు నేను వెళ్ళే కాంగ్రెస్ వాదాను రోదైస్వామికి చెప్పాను. ఆయన కోడుకు నన్ను ఐ. పి. మూర్తిదగ్గరకు పంపాడు. నేను ఆర్యీ ఏమీ పంపలేదు.

ప్ర: 27 తేదీవరకు ఎవ్వరికీ ఎందుకు చెప్పలేదు.

స: నేను ఇల్లు కదలలేదు. నేను కదల వవసరం లేదు. పనిచేయ నవసరం లేకుండా అన్న అన్నం పెడుతున్నారు. వాళ్ళు పనిలేదు. మా అన్న ముద్రణాలయంలో పనిచేసేవాడు. కాని గతి సెలగా అతనికి పనిలేదు. రు 5 లు అదైపికి నేరానికి గోవిందస్వామిఅ నేవానిని సెల్వరాజ్, జయరామన్‌లను అరెస్టు చేయలేదా?

స: తిరునవక్కరసు అనే వానికొడుకు గోవిందసామిని ఫిబ్రవరి 18 న 11-30 లకు తీసుకొని వచ్చారు. మర్నాడు మాజిస్ట్రేటు ముందు హాజరుపర్చాం. సెల్వరాజ్ ను 19 న తేదీన అరెస్టుచేసి రిమాండు నిమిత్తం కమీషనరీ దగరకు పంపాం. ఫిబ్రవరి 12 న జయరామన్‌ను అరెస్టుచేసి 21-40 లకు స్టేషన్‌కు తీసుకొనివచ్చి బందోబస్తు క్రింద ఆస్పత్రికి పంపాం.

ఫిబ్రవరి 18 న నేను ఇద్దరినీ సైకిలు త్రొక్కుతున్నందున పణ్ణుగం శివానందం, సామి, ఆర్యుగంలను అరెస్టు చేశాను. వారిని స్టేషన్‌కు తెచ్చి జామీనుమీద విడుదలచేశాం.

జట్కాడ్రైవరు సాక్ష్యం

గోవిందస్వామి (22) నెం. 3 పాలయక్కరపిధి కోడంబాకం ఇల్లా చెప్పాడు: "ఫిబ్రవరి 17 న సా. 6-30 గంటలప్పుడు జట్కాస్టాండుకు వెనుక ఆర్కాట్ రోడ్‌లో వుండగా పోలీసు కానిస్టబుల్ వేణు నన్ను అరెస్టుచేసి 7.45 కు స్టేషన్‌కు తీసుకొని వెళ్ళాడు. ఆ రాత్రి కానిస్టబుల్, స్టేషన్ రైటరు కలిసి నన్ను కొట్టారు. అంతకు పూర్వమే స్టేషనులో వున్న జయరామన్ ప్రక్కన కూర్చోనున్నారు. ఆదేసమయానికి మధురైన ఒక ఒజ్జన్‌ను స్టేషనుకు తీసుకొనివచ్చారు. ఆర్యుగం నుండి తీసుకున్న దొంగతెరను మధురైతనకు అమ్మాడని ఒజ్జన్ ఎస్. ఐ. నటరాజన్‌కు చెప్పాడు. దొంగతెరను చూపించాడు. ఒజ్జన్‌ను పంపివేశారు. మధురై నేలమీద కూర్చొనివున్నాడు. నటరాజన్ మధురైన కాళ్లు పైకిఎత్తమని లాఠీతో కొట్టాడు నిజంచెపుతానని మధురై అరచాడు. ఆర్యుగం ఇంట్లో చిక్కుకొడని చెప్పాడు. ఒక ముసిలామెను కుర్రవాడినికూడా స్టేషన్‌కు తీసుకొనివచ్చారు. డి.ఎస్.ఐ. ముసిలిదాని చెంపమీద కొట్టాడు. పిల్లవాడినికూడా కొట్టాడు. వాళ్ళపేర్లు వాకు తెలియవు. కోర్టులో చూచాను వాళ్ళను గుర్తుపటగలను.

ఆరాత్రి వాకు తిండిపెట్టారు కాని నేను తినలేదు. ఆరాత్రి స్టేషనులోనే వున్నాను. 18 తేది ఉదయం కూడా స్టేషనులో నే వున్నాను. ఫిబ్రవరి 17 న రాత్రి 10 గంటలకు వలుగు రైదుగురు ఆర్యుగాన్ని తీసుకొనివచ్చారు. వాళ్ళ పేర్లు వాకు తెలియదు వాళ్లుకొడుంబాక్కంకు చెందినవాళ్ళే. ఆర్యుగం ఫిబ్రవరి 18 న వాతో నూ మరికొంతమందితో కలిసే వున్నాడు. పగలు ఒక కుర్రవాడు ఆర్యుగానికి ఒక ఇడ్లీటిఫిన్ కుండా ఇచ్చాడు. అతనుతిన్నాడు.

హామాల చట్టం క్రింద కేసుపెట్టి 19 తేదీన సైదాపేట కోర్టులో హాజరుపర్చారు. రు 2 లు జుర్మానా వేశారు. వాకు జామీను వున్న దోరైకన్నుగ్రమణికి రు 5 ల జుర్మానా వేశారు.

కోర్టు వానికిల్లా జుర్మానా పడింది (జవాబులేదు)

నేను ఫిబ్రవరి 17 నుండి 19 వరకు స్టేషనులో వున్నాను. రెండు రాత్రులు ఒక పగలు వున్నాను 17 తేదీన రాత్రి 8 గంటలకు పి. సి. ఆర్యుగాన్ని ప్రక్కగదిలోకి తీసుకొని వెళ్ళి కాళ్లకు కాడుకట్టి తల్లి క్రిందులుగా వ్రేలాడదీసి ముఖం దవంతో మీద కొట్టారు. నేను కూర్చున్నచోట నుండి అంతా కనిపిస్తోంది. ఎస్. ఐ. నటరాజన్, మరో పోలీసు కానిస్టబుల్ కర్రతో కొడుతున్నారు. కానిస్టబుల్ పేరు తెలియదుకాని చూపిస్తే గుర్తుపట్టగలను. ఇంతవరకు పొమ్యుమిచ్చిన వారెవరూ కాదు. ఆర్యుగం పెద్దగా అరచాడు. రోడ్లోపోయేవారుకూడా ఆ అరుపు విన వచ్చును. జనం కూడాకొనివాళ్లని తరిమేశారు.

ఫిబ్రవరి 19 ఉదయం మధురైని నన్ను గదిలోంచి ఆర్యుగాన్ని తీసుకొనిరమ్మని చెప్పారు. ఆర్యుగం కూర్చున్న పొమానుగదిలోకి వెళ్లాం. ఆర్యుగం పడవలేకుండా వున్నాడు. నేను, మధురై ఆసరాఇచ్చి ఆర్యుగాన్ని స్టేషన్ గదికి ఉ. 5-30 లకు తీసుకొని వచ్చాం. 6-30 లకు నన్ను సైదాపేట తీసుకొని వెళ్ళారు. నేను కస్టడీలో వుండగా ఫిబ్రవరి 18 న మాత్రం రాత్రి 8 గంటలకు ఆర్యుగాన్ని కొట్టటం చూచాను.

నేను,మధురై ఆర్యుగాన్ని తీసుకొని వచ్చేటప్పుడు ఆర్యుగం దోవతి కట్టి వున్నాడు. చొక్కా బుజాన వుంది. అతనివళ్లు అంతా నెత్తురుచిమ్మేగాయాలున్నాయి. తొడలమీద లాఠీ దెబ్బల గుర్తులున్నాయి. ఆర్యుగం కూట్లాడలేకుండా వున్నాడు. మధురై మూడు గాసులనీళ్ళు ఇచ్చాడు. సైదాపేట కోర్టునుండి నేను 19 తేదీ ఉదయం 8 గంటలకు విడుదలై పరారీ ఇంటికి వెళ్లాను. ఈ విషయం చెప్పటానికి ఆర్యుగం ఇంటికి వెళ్ళలేదు.

ప్ర: ఎందుకు ఈవిషయం అతని తల్లిదండ్రులకు చెప్పలేదు.

స. వాళ్లిదగరకు నేను ఎందుకు వెళ్ళాలి. వాళ్ళు వాదిగ్గరికివస్తే చెప్తాను. వాళ్ళురచ్చి అడగలేదు.

ఫిబ్రవరి 27 న తరచు నేను వెళ్ళే కాంగ్రెస్ వాదాను రోదైస్వామికి చెప్పాను. ఆయన కోడుకు నన్ను ఐ. పి. మూర్తిదగ్గరకు పంపాడు. నేను ఆర్యీ ఏమీ పంపలేదు.

ప్ర: 27 తేదీవరకు ఎవ్వరికీ ఎందుకు చెప్పలేదు.

స: నేను ఇల్లు కదలలేదు. నేను కదల వవసరం లేదు. పనిచేయ నవసరం లేకుండా అన్న అన్నం పెడుతున్నారు. వాళ్ళు పనిలేదు. మా అన్న ముద్రణాలయంలో పనిచేసేవాడు. కాని గతి సెలగా అతనికి పనిలేదు. రు 5 లు అదైపికి నేరానికి గోవిందస్వామిఅ నేవానిని సెల్వరాజ్, జయరామన్‌లను అరెస్టు చేయలేదా?

స: తిరునవక్కరసు అనే వానికొడుకు గోవిందసామిని ఫిబ్రవరి 18 న 11-30 లకు తీసుకొని వచ్చారు. మర్నాడు మాజిస్ట్రేటు ముందు హాజరుపర్చాం. సెల్వరాజ్ ను 19 న తేదీన అరెస్టుచేసి రిమాండు నిమిత్తం కమీషనరీ దగరకు పంపాం. ఫిబ్రవరి 12 న జయరామన్‌ను అరెస్టుచేసి 21-40 లకు స్టేషన్‌కు తీసుకొనివచ్చి బందోబస్తు క్రింద ఆస్పత్రికి పంపాం.

ఫిబ్రవరి 18 న నేను ఇద్దరినీ సైకిలు త్రొక్కుతున్నందున పణ్ణుగం శివానందం, సామి, ఆర్యుగంలను అరెస్టు చేశాను. వారిని స్టేషన్‌కు తెచ్చి జామీనుమీద విడుదలచేశాం.

బడ్జెట్‌పై సాధారణ చర్చ

వివిధప్రాంతాల ప్రతినిధుల విమర్శ

హైదరాబాద్, మార్చి 4: బడ్జెట్ పై సాధారణచర్చ రాష్ట్రశాసనసభలో ఇవాళకూడా సాగింది. సభా నాయకునికి ఉపనాయకుడు శ్రీ కొండా లక్ష్మణ్ అధ్యక్షతవహించారు. నిన్నటిలాగా నే ఇవాళకూడా సభ్యులు ప్రభుత్వ పరిపాలనా విధానాలను తీవ్రంగా విమర్శించారు.

హుజూరాబాద్‌నగర్ నియోజకవర్గం నుంచి ఎన్నికైన శ్రీ దొడా నరసయ్య (పి. డి. యఫ్) ఇవాళ చర్చను ప్రారంభించారు." ఇది ప్రజల సొత్తు మీద నుంచి పోయే బడ్జెట్. ఆర్థిక మంత్రి ప్రసంగం అంబరవీధులలో నే వుంది. అది ముఖారీ రాగంలో నుంచి భాగీశ్వరీరాగంలోకి వస్తోందని ప్రజలు అనుకుంటున్నారు. వ్యవసాయాభివృద్ధికి తెలంగాణాలోనూ ఏమీ చేశారు కోరు. సహకార సంఘాభివృద్ధికి క్రితం సంవత్సరం కేటాయించిన రు 14 లక్షలు ఖర్చుచేయకపోవడం విచారకరం" అని శ్రీ నరసయ్య అన్నారు. తాలూకా వ్యవసాయ సహకార సంఘాల్లోవున్న ప్రజావిరోధులను తొలగించి ఈ సంఘాలకిచ్చిన ధనం సద్వినియోగం అయ్యేటట్లు చూడాలని హెచ్చరిస్తూ శ్రీ నర్సయ్య ఇంకా ఇలా అన్నారు: "వేములవాడ ప్రాజెక్టుకు పదిలక్షలు కేటాయించిన ఇంతవరకూ లక్ష రూపాయలకన్నా ఖర్చు చేయలేదు. ఈ పరిస్థితుల్లో దీన్ని కృత్రిమబడ్జెట్ అని పిలవాలి. ఈ సంవత్సరం హుజూరు నగరం ప్రాంతంలో మిడుతలవండ్లు వచ్చి పంటలను పాడిచేశాయి. వ్యవసాయాధికారులు ఈ మిడుతలదండును నిరోధించ లేకపోయినారు. అలాంటి చోట కొత్తపన్నులు వేయడం హృదయవిదారకం. తెలంగాణాలో, ముఖ్యంగా నల్గొండ జిల్లాలో ఏటా వస్తున్న అంటువ్యాధులను తగించడానికీ, విద్యావ్యాప్తికి తగుచర్యలు తీసుకోలేదు."

శ్రీ పుసులూరి కోదండరామయ్య: దళితులపాత్రలఅనుసరించిఆర్థికవిధాం మారకపోతే ప్రమాదకరం. ఇప్పటి బడ్జెట్ బూజాపటి పోయిన పాత పద్ధతుల పైనే వుంటోంది. దివాలా తీస్తుందనుకున్న ఈ ప్రభుత్వి ఆదాయానికి సహాయం చేసిన కేంద్ర ప్రభుత్వాన్ని, ఆదాయాన్ని వృద్ధి చేయటానికి కృషి చేసిన ఆర్థిక మంత్రిని, కొత్త పన్నులను ఇస్తున్న ప్రజలను అభినందిస్తున్నాను. గోదావరి జలాలు ఆ ప్రాంతానికి వినియోగించేట్లు, వరదల బాధ తప్పేటట్లు చూసి, మిగులు జలాలను దక్షిణాదికి తరలింపవచ్చును. గంగ మొదలు కావేరి వరకూ వుండే నదులన్నింటినీ కలిపే ఒక కాలువను త్రివ్వాలనే శ్రీ త్రిని వాసయ్యంగార్ పథకాన్ని అమలు చేయవచ్చు.

మాజీమంత్రి శ్రీ గాదు లద్దున్న ప్రభుత్వం వెనుకబడిన జాతులు ముందుకు రావడానికి ఏమీ చేయలేదని విమర్శించారు. బడ్జెట్‌ను స్థూలంగా చూస్తే కలిగే సంతోషం వివరాలను పరిశీలించే కొద్దీ తగ్గిపోతుందన్నారు." విశాలాంధ్ర ఏర్పడ్డాక వెనుకబడిన జాతులకు కేటాయించినమొత్తం క్రిందటి ఏడాదికంటె రు 11 లక్షలుమాత్రమే ఎక్కువ. కొండజాతులకు క్రిందటిసంవత్సరకంటే రు 77 వేలు విముక్తజాతులకు రు 2 లక్షలు తగ్గించారు. వెనుకబడిన జాతుల పట్ల ప్రభుత్వపు ఖరీసవతితల్లి ప్రేమకన్నా అధ్వాన్నంగా వుంది. ఇప్పటికీ సవతితల్లి విషంపెట్టిఅన్నా చంపుతుంది. ఈ ప్రభుత్వం ఈజాతులను చావనివ్వదు; బతికనివ్వదు. వెనుకబడిన జాతుల అభివృద్ధికి వెనుకచేసినతీర్మానాలను అమలు చేయాలి. ఆర్థికమంత్రి సుదీర్ఘప్రసంగంలోఈజాతులకు కనీసం ఒకశిష్టప్రియం అయినాపలకలేదు. స్వార్థానికి ప్రాంతీయభావాలను రెచ్చగొట్టడం తప్పే. ఒక ప్రాంతానికి అన్యాయం జరిగితే అ

గోవాలో రాజకీయ ఖైదీల చిత్రహింస

రాజ్యసభలో లక్ష్మీ మీనన్ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 3: పోర్చుగీసు అధికారులు గోవాలో రాజకీయ ఖైదీలను చిత్రహింసచేసిన ఘోరమైన ఉదంతం ఈరోజున రాజ్యసభలో ప్రశ్నల సమయంలో వివరించారు. పోర్చుగీసు అధికారుల ఆనానుపూర్వకలు వివరిస్తూ గోవా జైలునుంచి తప్పించుకొని బొంబాయికి వచ్చిన శ్రీ ఎస్. ఎస్. కొర్టే ఆయన సహచరులు ఒక ప్రకటన చేశారని శ్రీ నవాబ్ సింగ్ చౌహాన్ ప్రశ్నకు సమాధానంగా విదేశాంగ వ్యవహారాలశాఖ ఉపమంత్రి శ్రీమతి లక్ష్మీ మీనన్ చెప్పారు.

ఆ ప్రకటనలోని ప్రధానమైన సంఘటనలు ఇవి: 1955 ఆగస్టు 145 పోర్చుగీసు పోలీసులు కృష్ణరోడ్రిగ్ ను చెట్టుకు కట్టివేసి తుపాకులు కాల్చి చంపారు. ఖైదులోఉండగా మూపారికి చికిత్సాసౌకర్యాలు ఏమీకల్పించలేదు. ఆయన తమ్ముడు బాలరాజ మూపారీని 1956లో పోలీసులు చిత్రవధచేశారు. మూపారీ పరిస్థితిగూడా ప్రమాదంగా ఉన్నప్పటికీ ఆయనను ఆస్పత్రికి పంపలేదు. తత్ఫలితంగా ఆయన 1957 ఏప్రిల్ లో జైలులోనే మృతిచెందాడు.

ఆగ్వాడ్ జయిల్ లో రెండు చీకటి కణగులు ఉన్నవి. ఒక గది వెడల్పు 2½ అడుగులు. పొడవు 5½ అడుగులు. రెండవ గది 9 అడుగులు పొడవు, 6 అడుగులు వెడల్పు. వాకు దొరికిన లేఖలు రాజకీయ ఖైదీలను ఆ గదుల్లో నిర్బంధించేవారు.

వైద్యసౌకర్యాలు అసలు లేనే లేవు. జైలులో వైద్యుడు 80 ఏళ్ళ వృద్ధుడు. దార్శనం లేనివారు. చెముడు. అన్ని వ్యాధులకు ఆయన మూడు రకాల మాత్రలు మాత్రమే ఇచ్చేవారు. పోర్చుగీసు ప్రభుత్వం ఆయనకు ఆ మూడు మందులుమాత్రమే సరఫరాచేస్తున్నది.

ఈ వార్తలలో నిజానిజాలు తెలుసుకోవడం సాధ్యం కాలేదని, ఏమైనా పోర్చుగీసు కారాగారాల్లో పరిస్థితులు సంతృప్తికరంగాలేవని సభకు తెలుసునని శ్రీమతి మీనన్ అన్నారు.

ప్రస్తుతం గోవాజైళ్ళలో దాదాపు 200 మంది ఖైదీలుఉన్నారనీ అంచనా వేసినట్లు కూడా ఆమె చెప్పారు.

కంపెనీల చట్టం సవరణ బిల్లు

రాజ్యసభలోమంత్రిసూచన

న్యూఢిల్లీ, మార్చి 8: కంపెనీల చట్టం సవరణపంథంవారి సూచనల దృష్ట్యా కంపెనీలచట్టం సవరణ చేయడానికి ఈ ఏడాది వర్షాకాలీ సమావేశంలో పార్లమెంటులో ఒక బిల్లు ప్రవేశపెట్టడం జరుగుతుందని వాణిజ్య పారిశ్రామికశాఖలో మంత్రి శ్రీ పతీశ్ చంద్ర తూర్పుజర్మనీ రాజ్యసభలో చెప్పారు.

సవరణ పంథంవారి సూచనలను ప్రభుత్వం పరిశీలిస్తున్నది. వాటిలో కొన్నిటిని ఆమోదిస్తే కంపెనీలు చట్టానికి అనుగుణంగా వ్యవహరించడం సులభం అవుతుంది. మరికొన్నిటి వల్ల నిర్బంధాలు అధికమౌతాయని కూడా శ్రీ పతీశ్ చంద్ర చెప్పారు.

చట్టంక్రింద ప్రాసిక్యూషన్లు పెరగలేదని, చట్టం చాల జటిలంగా ఉన్నకారణంచేత అధికారులు హెచ్చరిస్తుండంతో పరిపాటుతున్నారని ఆయన అన్నారు.

మూడేళ్ళకు ఏజన్సీలు విక్రయ సంస్థలుగా మారడాన్ని, వాటాలను విక్రయించి చేజిక్కించుకొనడాన్ని నిరోధించడానికి నిర్బంధాలు ఏమైనా విధిస్తారా అని ప్రశ్నించగా "సవరణ బిల్లులో ఈరకం నిర్బంధాలు చాలానే ప్రవేశపెట్టాలని" తలుస్తున్నట్లు శ్రీ పతీశ్ చంద్ర చెప్పారు.

ఏప్రిల్‌లోగా అమెరికా రెండవ ఉపగ్రహం

లండన్, మార్చి 2: ఏప్రిల్ నెల ఆఖరులోగా అమెరికా రెండవ ఉపగ్రహంఆకాశంలోకి పంపించడంజరుగుతుందని అమెరికాలో ప్రఖ్యాతిగాంచిన శాస్త్రవేత్త డాక్టర్ వార్నర్ వాన్ బ్రాన్ బ్రిటిష్ టెలివిజన్ కార్యక్రమంలో ప్రసంగిస్తూ అన్నారు. వచ్చే అయిదేళ్ళలోగా దూరాంతరిక్షంలోనికి మనుషుని పంపించడం కూడా తప్పక సాధ్యపడగలదని ఆయన అన్నారు.

గత యుద్ధంలో జర్మనీ పంపించిన వి. 2 రాకెట్ ఆయుధాల తయారీలో డాక్టర్ బ్రాన్ ప్రముఖపాత్ర వహించారు.

ఉపగ్రహం అంతరిక్షంలోకి పంపించడంలో అమెరికా రష్యాకంటే వెనకబడి పోవడానికి కారణమేమని అడిగిన ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి వార్నర్ వాన్ బ్రాన్ ఇష్టపడలేదు.

అగ్రరాజ్యానికి పరిశోధన కార్యక్రమంలో ఉపగ్రహాలు అంతరిక్షంలోని పంపించడానికి నెలకొల్పిన రాకెట్లు ఉపయోగించుకోవలసిన నిర్బంధించారు. భూమికి పరిశోధన కార్యక్రమం కలిగించే ప్రయోజనాలకు సంబంధించి [illegible] ఆయన అన్నారు. "[illegible] చేయాలని నిర్బంధించారు."

నగలకోసం బాలికను చంపిన విషాద సంఘటన

శవాన్ని పోలీసులు బయటికి తీయించి ఒక స్త్రీని అరెస్టు చేశారు

హైదరాబాదు, మార్చి 3: హైదరాబాదు నగరం మధ్యలోని చిరగళ్ళీప్రాంతంలోని ఒక గుడిసెలో కాపురం ఉంటున్న పదహారు సంవత్సరాల వయస్సు బాలిక శవాన్ని ఇవాళ బయటికి తీయించడంద్వారా పదిరోజుల కిందట జరిగిన హత్య ఆచూకీని పోలీసులు బయటికి లాగారు.

కేవలం ఆబాలికవద్దనున్న నగలను అపహరించడానికి ఈ ఆఘాయిత్యం చేశారట. ఈ సందర్భంలో పోలీసులు ఒక స్త్రీని అరెస్టుచేశారు. ఈ ఆఘాయిత్యంలో సహాయపడిన మరొక స్త్రీ తప్పించుకు తిరుగుతున్నది. ఆమెకోసం కూడా పోలీసులు అన్వేషిస్తున్నారు.

మాణిక్యమ్మ అనే బాలిక ఫిబ్రవరి 22 న, ఇరుగుపొరుగులోని మరొక స్త్రీతో, ఏదో కొనుక్కు నేందుకు బజారుకు వెళ్ళింది. అప్పటి నుంచి ఆ బాలిక కనిపించటంలేదు. ఆమె తల్లిదండ్రులు నగరమంతా ఆమెకోసం గాలించారు. ఇరుగు పొరుగు వాళ్ళను అడిగారు. తమ చుట్టపక్కాలకు కబురు పంపించారు. యాదగిరి గట్టి క్షేత్రంలో మీపిల్ల దొరుకుతుందని ఎవరో తోస్తం చెప్పితే అక్కడికికూడా వెళ్ళివచ్చారు; కాని ప్రయోజనం లేకపోయింది. బాలిక దొరకలేదు. చివరికి పోలీసులకు ఫిర్యాదు చేశారు నిన్న. దానిమీదట ఆ ఇరుగు పొరుగులోని ఒక స్త్రీని అనుమానంపై పోలీసులు నిర్బంధంలోతీసుకున్నారు. ఒకరోజల్లా ఆమెను అడుగగా చివరికి ఇంకొక స్త్రీ సహాయంతో మాణిక్యమ్మను చంపి, ఆమె గుడిసెలోనే పాతిపెట్టామని ఆ స్త్రీ చెప్పింది. మాణిక్యమ్మ వగలలో కొన్ని కూడా పోలీసులకు దొరికినవి. ఆ రెండవ స్త్రీ కోసం పోలీసులు అన్వేషిస్తున్నారు.

(యు. పి. ఐ.)

గ్రీక్ మంత్రివర్గం రాజీనామా

కొత్త ఎన్నికలు జరపాలని రాజుకు సలహా

ఏథెన్స్, మార్చి 2: గ్రీక్ ప్రధాని శ్రీ కాన్‌స్టన్ టిన్ కొరమాన్‌లిస్ నేడు తమ మంత్రివర్గరాజీనామాను గ్రీక్ రాజు పాల్ కు సమర్పించారు. పార్లమెంటును రద్దుచేసి, క్రొత్త ఎన్నికలు జరపవలసిందనికూడా ఆయన రాజుకు సలహా ఇచ్చారు. ఇంతవరకూ పార్లమెంటులో ప్రభుత్వాన్ని సమర్థించిన 15 మంది తమ మద్దతును ఉపసంహరించుకొన్నందున మంత్రివర్గం రాజీనామా ఇచ్చింది.

గ్రీక్ ఎన్నికల కాలం మార్చుకు పార్లమెంటులో ప్రధానిప్రతిపాదించిన బిలును ఆయనకు చెందిన సెంటర్ రాడికల్ యూనియన్ పార్టీ సభ్యులు పార్లమెంటులో ప్రతిఘటించారు. ఇందువల్ల మంత్రివర్గ రాజీనామాను సమర్పించి, పార్లమెంటును రద్దు చేయవలసిందని ప్రధాని సలహా ఇచ్చారు.

ఢిల్లీ ఎన్నికదావాలో నెహ్రూ సాక్ష్యం

న్యూఢిల్లీ మార్చి 8: ప్రధాన మంత్రి నెహ్రూను ఇవ్వాళ ఢిల్లీ ఎన్నికల న్యాయస్థానం శ్రీ రామేశ్వర దయాళ్ లోక్ సభకు శ్రీమతి సుచేతా కృపలానీ ఎన్నికను సవాలుచేస్తూ వచ్చిన దావా సందర్భాన సాక్షిగా విచారించారు.

ఎన్నిక సమయంలో అక్రమం జరిగినట్లు ఆరోపిస్తూ అనియోజక వర్గంలోని ఓటరు శ్రీ అమీర్ చంద్ ఎన్నిక దావా వేశాడు. న్యాయమూర్తి బిడేకి వ్యవహారాల కార్యాలయం వద్ద నెహ్రూ హాజరైనాడు. ప్రమాణం చేశారు.

కాంగ్రెసు వాదిగా కాంగ్రెసు అభ్యర్థి విజయానికి కృషి చేసినవిషయాన్ని, కాంగ్రెసులో క్రమశిక్షణను ఎరిక్షించవలసిన బాధ్యత తమపై వున్నదని సాక్ష్యంలో నెహ్రూ చెప్పారు.

అస్సాం ముఖ్యమంత్రి శాసనసభకు ఎన్నిక

గౌహతి, మార్చి 8: అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బిమల ప్రసాద్ చాలీహా ఇవ్వాళ బదరీపూర్ నియోజకవర్గం నుండి అస్సాం శాసనసభా సభ్యుడుగా ఎన్నికైనారు.

హిందీకి ఎక్కువ పరియత్నాలు

పండిత పరిషత్తు విజ్ఞప్తి

ఓంగోలు మార్చి 1: పండిత పరిషత్తు పట్టణశాఖ సమావేశం శ్రీ టి. కృష్ణమాచార్యులు అధ్యక్షతన జరిగింది. హిందీ పండితులను ఇతరపండితులతో సమంగా చూడాలని, హిందీ బోధనకు ఎక్కువ పరియత్నాలు కలుగుజేయాలనీ కోరుతూ తీర్మానించారు. నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు.

అధ్యక్షులు: శ్రీ ఆలూరి వెంకటప్పారావు, కార్యదర్శి శ్రీ నాదిలాల రామమూర్తి, సంయుక్త కార్యదర్శులు: శ్రీ కాపూరి కృష్ణకాంతిశర్మ, సభ్యులు: శ్రీయుతులు టి. వాసుదేవరావు, లంకా వెంకటసుబ్బయ్య, టి. కె. తీగలు, యస్. కె. కోట, నాదిలాల వెంకటేశ్వరరావు, శ్రీమతి సుందరాబాయి పర్వతి దేవి.

తాళ్లూరు అభివృద్ధి కేంద్రం కృషి

పాఠశాలలకు భవనాలు: ఆరోగ్య కేంద్రాలస్థాపన

తాళ్లూరు, ఫిబ్రవరి 28: పాలకనూరులో గ్రామసాయకుల 8 వ శిక్షణ శిబిరానికి కందుకూరు ఆర్. డి. ఒ. శ్రీ యం. వి. సుబ్బయ్యనాయుడు నేడు ప్రారంభం చేశారు. శ్రీ ఎ. వీరబ్రహ్మం అధ్యక్షతన వహించారు. శ్రీ టి. వి. కామేశ్వరరావు (తాళ్లూరు అభివృద్ధి కేంద్రం నిర్వహణాధికారి) వ్యవసాయ మిగతా శిక్షణ ప్రయోజనాలు, లక్ష్యాలు, వివరించారు.

గంగవరంలో ప్రాథమిక పాఠశాల భవనానికి శ్రీ సుబ్బయ్యనాయుడుశంకుస్థాపన చేశారు. ఈ భవనానికి జాతీయ విపణి కేంద్రం రు 3 వేలు, జిల్లాబోర్డు రు 8 వేలు, గోపిశెట్టి వల్లయ్య అండ్ సన్సు (విజయవాడ) వారు రు 3 వేలు ఇచ్చారు.

తాళ్లూరులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శ్రీ సుబ్బయ్యనాయుడు ప్రారంభం చేశారు. ఈ భవనానికి విరాళంగా 2 ఎకరాల భూమి, రు 5 వేలు కొఱ్ఱుం శ్రీమతి కోటాయమ్మ ఇచ్చారు. శ్రీ టి. వి. కామేశ్వరరావు, జనాబ్ మహమ్మద్, నూర్ అహమ్మద్ ప్రజాశక్తి విజయానికి ప్రజల కార్యతీలు వివరిస్తూ ప్రసంగించారు. పాడుపు పత్రాలను విరివిగా కొనుగోలు చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

జాతీయ పొదుపు పత్రాల్లో పెట్టుబడి

బీహారు మంత్రుల నిర్ణయం

పాట్నా, మార్చి 8: బీహారు మంత్రులు, ఉపమంత్రులు అందరూ తమ జీతాల్లో కొంత భాగాన్ని జాతీయ పొదుపు పత్రాలలో పెట్టుబడి పెట్టాలని నిశ్చయించుకున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ కృష్ణసిన్హా ఇవాళ ఇక్కడ వెల్లడించారు. ప్రజలుకూడా అల్లా చేయాలని ముఖ్యమంత్రి ఆశించారు.

లారీక్రిందపడి ఒకనిమరణం

హనుమాన్ జంక్షన్, మార్చి 1: నిన్న వరంతాలూకా నేరి వరప్పాలెం వాస్తవ్యుడు యం. నూకాలు గతి పెల 26 హాయంత్రం ఏలూరు - బెజవాడ రోడ్డు పై ఒక లారీక్రింద ప్రమాదవశాత్తుపడి మరణించాడు. డ్రయివరుగను నిర్బంధంలో ఉంచారు. దర్యాప్తు సాగుతోంది.

ఉపాధ్యాయుల అవసరాలపట్ల ప్రభుత్వ నిరాదరణ

హైదరాబాదు ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఘం విజ్ఞప్తి

హైదరాబాదు, మార్చి 8: ఉపాధ్యాయుల సమస్యలపట్ల ప్రభుత్వ నిరాదరణ వైఖరికి హైదరాబాదు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల సంఘ సర్వ సభ్య సమావేశం ఆక్షేపణ తెలియజేసింది. ఉపాధ్యాయుల కోరికలను ఏప్రిల్ అయిదవతేదీలోగా నెరవేర్చవలసినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

సమావేశానికి శ్రీ పి. వి. రాఘవాచారి అధ్యక్షతవహించారు. ఈ సంఘం అడుగుతున్న న్యాయమైన కోరికలపట్ల ప్రభుత్వం నిరాదరణ వైఖరి వహించడాన్నంగుకు ఆయన విచారం ప్రకటించారు. కేంద్ర కార్యాచరణ సంఘం ఇంతవరకూ తీసుకున్న చర్యలను నిన్నటి అవసర సమావేశంలో సర్వ సభ్య సమావేశం ఆమోదించింది. సంఘం కొత్త నియమావళికూడా ఆమోదించారు.

ఉద్యోగ నిబంధనలకు రక్షణ ఏర్పడక పోవడంవల్ల, ఇతర సమస్య లేమీ పరిష్కారం కాకపోవడంవల్లా, ప్రశాంతంగా ఉపాధ్యాయుల కోరికలను ఈ సంఘం ఎన్నిసార్లు తెలియజేసినా ప్రభుత్వం నిరాదరణ వైఖరిని అవలంబిస్తున్నందువల్ల, తెలంగాణా ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలల్లోని 20 వేల మంది ఉపాధ్యాయుల ఆశలూ నిరాశలయినవని తీర్మానంలో వివరించారు. తమ కోరికలను స్వయంగా తెలియజేసేందుకు వెళ్ళేందుకు ఈ సంఘం రాయబారవరాన్ని కలుసుకోడానికైనా విద్యాశాఖమంత్రి అనుమతించనందుకు విచారం ప్రకటించారు. కనీసం ఏప్రిల్ రెండవ తేదీలోగానే తమ న్యాయమైన కోరికలను నెరవేర్చవలసినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. ప్రభుత్వం అవలంబిస్తున్న నిరాదరణ వైఖరి ఫలితంగా పరిస్థితి ఇంకా అధ్వాన్నమైనదే అని బాధ్యతతో ఈ సంఘానిదికాదని హెచ్చరించారు.

కేంద్ర కార్యాచరణ సంఘం ఇచ్చే ఆదేశాలను అమలు జరపడానికి శాఖా కార్యాచరణ సంఘాలను ఏర్పాటు చేయవలసినదిగా హైదరాబాదు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల సంఘం జిల్లా, తాలూకా శాఖలను కోరారు.

ఈ సంఘం నేతృత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల సంఘంగా మారుస్తారు.

ఉపాధ్యాయులను ఆకర్షించడం గా మారవచ్చని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఎప్పుడుపడితే అప్పుడు బదిలీ రంగస్థలాలలో ఉపాధ్యాయులను నియమించవద్దని తోటిమంత్రులను కోరవలసినదిగా ముఖ్యమంత్రికి విజ్ఞప్తిచేశారు.

విద్యాపాటవం తగ్గడానికి కారణాల పరిశీలన

విద్యాపాటవం తగ్గిపోవడానికి కారణాలను విచారించి వచ్చే వార్షిక సమావేశానికి నివేదికను సమర్పించేందుకు ఒక సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేయవలసినదిగా కేంద్రసంఘ కార్యవర్గాన్ని కోరారు.

ఉపాధ్యాయులు మెట్రిక్యులేషన్ పరీక్షలకు హాజరయ్యే సందర్భంలో నిబంధనలలో చేయవలసిన కొన్నిమార్పులను ప్రభుత్వానికి సూచించారు.

ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, కార్యాలయ నిర్వహణ భత్యంగా ఇచ్చే రు 5 రు 10 కు పెంచే సంగతిని ఆలోచించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరారు.

ఉద్యోగ ప్రాంతీయభాషల్లో ఒకటిగా సురినామ్ పెంటనే ఉత్తరువులు జారీ చేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలపైకూడా తీర్మానాలు చేశారు.

ఖర్చులు పెరిగినవి కనుక ప్రస్తుత వేతనాలను పరిశీలించి, ఖర్చులకు అనుగుణమైన వేతనాలను నిర్ణయించేందుకు ఒక సంఘాన్ని నియమించవలసినదిగా విజ్ఞప్తిచేశారు.

జిల్లాలలోనూ, తాలూకాలలోనూ పనిచేస్తున్న ఉపాధ్యాయులకు కూడా తాత్కాలిక అదనపు కరువుభత్యం రు 6 ఇప్పించవలసినదిగా కోరారు.

మూలాకా ఆజాక్ నిర్యాణానికి సంతాపం ప్రకటించారు.

గ్రామస్థుల కొట్లాట

ఇద్దరి మృతి: 3 గ్గురికి గాయాలు

ఆగ్రా, మార్చి 3: నిన్న ఇక్కడికి పదిమైళ్ళ దూరంలో కొందరు వ్యక్తులవారి మధ్య జరిగిన కొట్లాటలో ఇద్దరు మరణించారనీ, మరి మూడుగురు తీవ్రగాయాలు తగిలి ఆస్పత్రిలో తెలుస్తున్నది. గాయాలు తగిలిన వారిని ఆగ్రా ఆస్పత్రిలో చేర్చారు.

భూమిశిస్తులో కొంత అభివృద్ధి సంఘాలకు కేటాయింపు

కార్యకర్తల సదస్సు సిఫార్సులు

హైదరాబాదు, మార్చి 3: ఆయాప్రాంతాలలో వసూలుచేసే భూమిశిస్తులో చెప్పుకోతగ్గంత భాగం ఆయా ప్రాంతాలలోని అభివృద్ధి సంఘాలకు కేటాయించవలసినదిగానూ, పన్నులు విధించే అధికారాలు కొన్ని ఆ సంఘాలకు ఇవ్వవలసినదిగానూ, సమాజవికాస, జాతీయవికాస కార్యక్రమాల కార్యకర్తల సదస్సు సిఫార్సు చేసింది.

బలవంతరాయ్ సంఘం సూచించినట్లు అభివృద్ధి కార్యక్రమాలను అమలు జరిపే శాఖలలో ప్రజాస్వామిక వికేంద్రీకరణ పద్ధతిని అమలులోకి తెచ్చే సమస్యను కిందటివారంలో జరిగిన ఈ సదస్సు పరిశీలించినది. ఈ అంశాల్ని ప్రత్యేకంగా కొంతి మంది అధికారుల కార్యకర్తల జట్టు చర్చించింది. ఇప్పుడు ఏర్పాటు చేయదలచిన ప్రాంతీయ అభివృద్ధి మండలి అధికారులకు లోబడి, ఆ ప్రాంతంలోని అభివృద్ధిశాఖ ఉద్యోగులందరూ పనిచేసే యేర్పాటు అవసరమని అభివృద్ధిశాఖ ఉద్యోగులందరూ ప్రాంతీయ అభివృద్ధి శాఖాధికారి ఆదేశాల ప్రకారం, ఆయన అజమాయిషీలోనూ, తద్వారా జిల్లా పాంతికి ఉద్యోగుల ఆదేశాలప్రకారమూ పనిచేసే యేర్పాటు అవసరమని సిఫార్సు చేశారు.

ప్రాంతీయ అభివృద్ధి మండలులలో పంచాయతీలు లేని ప్రాంతాలకూ, ఇతర వెనుకపడిన ప్రాంతాలకూ కూడా ప్రాతినిధ్యం ఇవ్వాలన్నారు. జిల్లా మండలుల సందర్భంలో రెండురకాల అభిప్రాయాలు వచ్చినవి. ఆంధ్ర ప్రాంతంలో అభివృద్ధి కేంద్రాలు లేని ప్రాంతాలు ఇకముందు కూడా ప్రత్యేకాధికారుల నిర్వహణలోనూ, తెలంగాణాలో అటువంటి ప్రాంతాలు జిల్లాబోర్డుల అజమాయిషీలోనూ ఉండే యేర్పాటు అవసరమని కొందరు అధికారులు అన్నారు. అభివృద్ధి కేంద్రాలున్న ప్రాంతాలూ, అటువంటివి లేని ప్రాంతాలూ కూడా జిల్లా అభివృద్ధి మండలి అజమాయిషీలో ఉండే యేర్పాటు కూడుతుందని మరి కొందరు అధికారులు అన్నారు. అభివృద్ధి కేంద్రాలున్న ప్రాంతాలూ, అటువంటివి లేని ప్రాంతాలకు కూడా జిల్లా మండలిలో ప్రాతినిధ్యం అవసరమన్నారు.

నిర్ణయాలుచేసి, వాటిని అమలు జరిపే అధికారాలన్నీ క్రొత్తగా యేర్పడబోయే జిల్లా మండలులకు ఉండవన్న అభిప్రాయం స్థానికపరిపాలన శాఖ మంత్రి వ్యక్తంచేశారు. పంచాయతీలు లేని ప్రాంతాలలో సేవా అభివృద్ధి మండలుల ప్రతినిధులను ప్రభుత్వం నియమించడం సమంజసం కాదని మంత్రి అన్నారు. భూమిశిస్తులో నూటికి 12 వంతులు పంచాయతీలకు ఇవ్వకపోవచ్చునని,-అట్లా ఇచ్చేడబ్బుకు పరిపాయే మొత్తాన్ని రాష్ట్రప్రభుత్వానికి కేంద్రప్రభుత్వం ఇవ్వవచ్చునని పన్నులు విధించే ఇతర అధికారాలను జిల్లా మండలులకు ఇవ్వవచ్చునని మంత్రి సూచించారు.

క్రొత్త జిల్లా మండలులు ఏర్పడిన తరువాతి అభివృద్ధి కేంద్ర ఉద్యోగి, గ్రామీణ కార్యకర్త ఆ మండలి వైఖరికి అనుగుణంగా వ్యవహరించవలసి రావచ్చునని ప్రణాళికలశాఖ మంత్రి వివరించారు. ప్రభుత్వ శాఖలన్నీ కలసి సమగ్రమైన అభివృద్ధి కార్యక్రమాల పథకాన్ని తయారుచేసే ఒక్కొక్క అభివృద్ధి కేంద్రం బడ్జెట్ కనీసం రు 5 లక్షల దాకానైనా పెరగవచ్చునన్నారు.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ పరీక్షాఫలితాలు

బి. ఏ (ఆనర్సు), బి. ఎస్‌సి (ఆనర్సు) ఒకటవపార్టు

తిరుపతి, మార్చి 8: శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం గత జనవరిలో నిర్వహించిన బి. ఏ. ఆనర్సు, బి. యస్. సి. ఆనర్సు, పరీక్షలలో దిగువ పేర్కొన్న క్రమసంఖ్యలుగల అభ్యర్థులు క్లాసు పొందినవారు.

బి. ఎ. (ఆనర్సు) పార్టు I (II) అడిషనల్ ఇంగ్లీషు: 1 టు 3;5 7 టు 10;12 టు 18.

బి. ఎస్‌సి. (ఆనర్సు) పార్టు I (II) అడిషనల్ ఇంగ్లీషు: 2 టు 4;6 టు 12.

అధికముగా పండించి రెండు కార్యముల సాధించండి

అధికంగా పండించిన మన కొరకే ఆహార ధాన్యాల దిగుమతి చేసి కొందుకు ఖర్చు అయ్యే ధనమును సాగుపు చేయండి.

యంత్రాలపై అధికార్థుతి చేసి, పారిశ్రామికాభివృద్ధి కాంక్షించండి. అదే ప్రస్తుత సమయం (ప్రత్యేకించి యిక్కడ ఉన్న మీకు ఉత్పత్తి పరిశ్రమకు తగిన సలహాలను యివ్వ నిర్వహించగా మేము వున్నాము.

THE INDIAN BANK LTD. 1907 GOLDEN JUBILEE 1957

ది ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్,

హెడ్ ఆఫీసు: వార్తు లీవ్ రోడ్, మద్రాసు-1. సెక్రటరీ డి. సి. పార్థసారథి.

ప్రపంచ మంతటా అన్ని ప్రాంతాలలోను కరస్పాండెంట్లు గలరు.

జమ్మి వారి లివర్ క్యూర్

పసిపాపల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులకు మా ఖాతాదారుల సౌకర్యము నిమిత్తము, మా డాక్టరుగారు యీక్రింది ప్రదేశములలో ప్రతినెల నిర్ణీతమైన తేదీలలోను, గంటలలోను, తగిన సలహాలిచ్చుటకై హాజరులో నుండగలరు.

సలహాలిచ్చు వేళలు ఉ॥ 9 నుండి 11 వరకు సా॥ 8 నుండి 5 వరకు

స్థలము	తేదీ	అడ్రసు
నెల్లూరు	6, ఉ॥	ఆజంతా కాఫీ, ట్రంకురోడ్.
నిడదవోలు	8, ఉ॥	మెసర్సు డి. జే. పరీఖ్ & కంపెని, కమిస్ట్స్, జమ్మూ మసీదు.
హైదరాబాదు	9, ఉ॥	మెసర్సు డి. జె. పరీఖ్ & కంపెని కమిస్ట్స్, రెసిడెన్సీరోడ్.
తెనాలి	12, ఉ॥	కన్నికాపర మేష్రీ సత్రం.
గుంటూరు	14, ఉ॥	మెసర్సు మెడికల్ స్టోరు, కొత్తపేట.
మచిలీపట్నం	16, ఉ॥	మెసర్సు అనంద ఫార్మసీ, కమిస్ట్స్, మెయిన్ రోడ్డు.
రాజమండ్రి	19, ఉ॥	మెసర్సు ఈశ్వరదాస్ & కంపెని, జాంకు కం॥ ఏ లెంట్లు 3/101 ఇన్సిన్ పేట.
భీమవరం	20, ఉ॥	మెసర్సు ప్రసాద్ పన్సుఖానం, కమిస్ట్స్,
జంషెడ్‌పూర్	(ప్రతినెల ఆఖరు ఆదివారం ఉ॥ సా॥	ఆంధ్ర డ్రగ్ మెడికల్ & లిటరరీ సొసైటీ. సాక్చి.
ఖరగ్‌పూరు	4, ఉ॥ సా॥	మెసర్సు యునైటెడ్ మెడికల్ స్టోర్సు, కమిస్ట్స్ & డ్రగిస్ట్స్: ఎస్. టి. ఇ. 1F5, రైల్వే మార్కెటు.
రాయపూర్	25, ఉ॥ సా॥	మెసర్సు C. P. మెడికల్ స్టోర్సు, కమిస్ట్ & డ్రగిస్ట్స్, పాదర్ బజార్.

జమ్మి వెంకటరమణయ్య & సన్సు, (Tel No. 118)

బ్రాంచీలు * గుండా కృష్ణమూర్తి బిల్డింగ్: 17/829, కాశీశ్వరరావు పంతులురోడ్, గాంధీనగర్ P. O., విజయవాడ-2.

* ఓగుగంటివారి వీధి, విజయనగరం సిటీ, * 132/1, హరిసర్ రోడ్, కలకత్తా

-: మూలవ్యాధులకు :-

కందగడ్డ లేహ్యమును భుజించుడు

మూలవ్యాధులకు యిది యొక ఆశ్చర్యకరమైన మందు. దేశమంతటా ప్రఖ్యాతిగాంచుచున్నది. పత్యము లేదు తినుటకు రుచికరము. మూలము ఆపరేషన్ చేయించుకొనియు గుణముగాని అనేక వేలమంది దీనిని దాడి 12 రోజులలో గుణమునొందుచున్నారు.

మూలకాక, మూలమునందు చీము, రక్తము వచ్చుట మంటలుపుట్టుట, దురదయుండుట, సూదులతో గ్రుచ్చినట్లుండుటలో మూలము, వెలుపలి మూలము, వాయురోగములు, కడుపునొప్పి, మలబద్ధకము, అజీర్ణము, పులితేపులు మొదలగు వ్యాధులకు 12 రోజులమందుతో పూర్తి గుణము నొందగలరు.

అన్ని వివరములు తెలుగులోనే తెలుపబడును.

12 రోజుల మందు రూ. 5/-

అన్ని ముఖ్యమైన మందు అంగళ్లలో మీమీ ఊరులలో దొరుకును.

పూర్తి వివరములకు: రాజవైద్యులు,

No. 114, మూలై హైరోడ్, మద్రాసు-7. } S. T. మాణిక్యంపిళ్లై, R I M P పళని ఆర్డ్‌వర్ వైద్యశాల.

నూతన టేంపర్-ప్రూఫితో సీలు చేయబడినది

లీవరు సరిగ పనిచేయనియెడల వైద్యులు-అమితోత్సాహము నిచ్చు

బై-కోలేట్సును

వాడమనెదరు

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd., by S. Radha Krishna. at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty St., Madras-1. Editor S. Sambha Prasad.